ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ
fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 12 పేజీలు: 10+4 వెల: 6.50


నేడు బీహార్ అసెంబ్లీలో నితీశ్ బలపరీక్ష 5లో

16న కార్మిక, కర్షక సంఘాల గ్రామీణ బంద్






# ఎన్నికల శిక్షణ నెలాఖరులోగా పూర్తి

## ఇవిఎంల భద్రతపై అధికారులకు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా సూచనలు



**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ త్వరలో ప్రకటించనున్న నేపథ్యంలో అన్ని రకాల బృందాల శిక్షణా కార్యక్రమాలను ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధతకు ఓటర్ల జాబితా నవీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే అమల్లోకి వచ్చే ఎన్నికల నియమావళి ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్లు స్టాటిక్ సెర్వైలెన్స్ టీములు, వీడియో వ్యూయింగ్ టీములు, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మేనేజ్మెంట్ టీములు మరియు ఇతర బృందాల కార్యకలాపాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయా బృందాలు నిర్వహించాల్సిన విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతో వుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని అన్ని రకాల బృందాల శిక్షణా కార్యక్రమాలను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్‌లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను మార్చి మాసంలో నిర్వహించుకోవచ్చన్నారు. పలువురు అధికారులను ఆర్ఓలుగా, ఏఆర్ఓలుగా ఇఆర్ఓలుగా ఏఇఆర్ఓలుగా అన్ని జిల్లాల్లో నియమించడం జరిగిందని >>2

# సాగులో కొత్త సంస్కరణలు

## అక్వాహబ్‌లకు రూ.646.90 కోట్ల వ్యయం

## ఎంఎంసియుల కోసం రూ.942.77 కోట్లు

## పిడిఎస్ కోసం 60 గోదాములు, 1483 సేకరణ కేంద్రాలు

## అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రీకరణ: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి11,,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ దృష్టిని ఆకర్షించేదిశలో రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఏపీ సీఎం జగన్ స్పష్టంచేసారు. ఇందులో భాగంగా రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయరంగంలో పలు ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోందని వివరించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లోను ప్రభుత్వం పలు నూతన సాంకేతిక విధానాలతో పాటుగా కీలక సంస్కరణలు చేపడుతుంది. వ్యవసాయ, సమాచార, సీఎంవో శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఆయా ప్రాజెక్టులపై విస్తృత ప్రచారం చేయాలని అధికార యంత్రాంగాన్నిసీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులు, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ మార్కెటింగ్, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య (ఎపిడిడిసిఎఫ్), మత్స్యశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పశు సంవర్ధక విభాగాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలో పూర్తి స్థాయిలో అమలులోకి రావాలని అవశ్యతను సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల మధ్య అనుసంధానం సమర్ధవంతంగా ఉండాలి. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి అన్ని ప్రాజెక్టులు ఏర్పాటు కావాలి. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ప్రతి 15రోజుల కొకసారి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అధికారుల స్థాయిలో ప్రతి ఆదివారం సమీక్ష చేయాలి. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌పై దృష్టి ప్రకాశంజిల్లా కొత్తపట్నంలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతోపాటు, కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ తయారు చేయాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశించారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన నిర్దేశించారు అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులకు సంబంధించి ఆయా రంగాలు, విభాగాల్లో వివిధ ప్రాజెక్టుల, పనుల పురోగతిని సమావేశంలో అధికారులు వివరించారు. ఆ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ.15,743 కోట్లు. మల్టీపర్పస్ ఫెసిలిటీ కేంద్రాలు (ఎంపిఎఫ్‌సి) రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే విధంగా రైతు భరోసా కేంద్రా (ఆర్బీకే) వద్ద ఎంపిఎఫ్‌సిలు - డ్రై సోర్జేఈ - డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గోదాములు, ఎస్సైయింగ్ ఎక్విప్‌మెంట్, జనతాబజార్లు మొదలు ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌ఫ్రా, పశు సంవర్ధక మౌలిక సదుపాయాల వరకు దాదాపు 16 రకాల ప్రాజెక్టులు. ఆ మేరకు 4,277 డ్రై స్టోరేజిలు, డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లు, పిడిఎస్ కోసం 60 గోదాములు, 1,483 సేకరణ కేంద్రాలు, కోల్డ్ రూమ్స్, టర్మరిక్ బాయిలర్లు, టర్మరిక్ పాలిషర్లు. ఇంకా 7,950 ప్రైమరీ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంట్, 10,678 ఎస్సైయింగ్ ఎక్విప్‌మెంట్, అలాగే 10,678 సేకరణ కేంద్రాల ఎక్విప్‌మెంట్‌ల ఏర్పాటు. రాష్ట్ర వ్యాప్తంగా 9,899 బల్క్ మిల్లింగ్ కూలింగ్ యూనిట్లు (బిఎంసిఉ), 8,051 ఆటోమేటిక్ పాలసేకరణ కేంద్రాల (ఎఎంసియు) నిర్మాణం. బిఎంసియుల నిర్మాణానికి రూ.1,885.76కోట్లు, ఎఎంసియుల నిర్మాణానికి రూ.942.77కోట్ల వ్యయం అంచనాలు. రాష్ట్రంలో ఇప్పటికే 9,051చోట్ల బిఎంసియుల కోసం భూమి గుర్తించగా, 6,252 యూనిట్ల నిర్మాణం ఇప్పటికే మొదలైంది. ఈ యేడాది సెప్టెంబరు 30నాటికి మొత్తం బిఎంసియుల >>2

# ప్రభుత్వ బడుల్లో 100% జిఇఆర్

## విద్యార్థులు ప్రపంచ పౌరులుగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి

### పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచపౌరులుగా మన విద్యార్థులను తీర్చిదిద్దుతున్న రాష్ట్ర ప్రభుత్వం మనదని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. భవిష్యత్ నైపుణ్య నిపుణులుగా 4వ సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో జీఈఆర్ పెరిగేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, అధికారులు కృషి అద్భుతం అన్నారు .పాఠశాలల్లో డిజిటల్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ పౌరులుగా రాష్ట్ర విద్యార్థులను సంసిద్ధం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలను రూపొందించిందని పేర్కొన్నారు రాష్ట్రంలో చేపడుతున్న ప్రతిష్టాత్మక విద్యాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు, పాఠశాల విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకునేలా సుమారు 2000 మంది ఇంజినీరింగ్ కళాశాలల 4వ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్న్ షిప్ ప్రవేశపెట్టి ఫ్యూచర్ స్కిల్ ఎక్స్‌పర్ట అంశంలో శిక్షణ అందిస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు 80 మంది చొప్పున 6500 ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు స్కిల్స్ నేర్పించేందుకు అనుగుణంగా ఒక్కొక్కరు మూడు పాఠశాలల్లో సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయా ఇంజినీరింగ్ విద్యార్థులతో జిల్లాల్లో సంయుక్తంగా వర్చువల్ సదస్సు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ రంగంలోకి అడుగుపెట్టిన విద్యార్థుల్లో పటిష్టమైన విశ్వాసాన్ని పెంపొందించేందుకు వారి విధి నిర్వహణలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుకునేలా ప్రోత్సహించాలని ఫ్యూచర్ స్కిల్ నిపుణులను కోరారు. గతంలో ప్రాథమిక విద్య సెకండరీ విద్యలో 76.69 శాతంగా ఉన్న జీఈఆర్ 100 శాతానికి హయ్యర్ సెకండరీ విద్యలో 46.68 శాతంగా ఉన్న జీఈఆర్ 74.87 శాతానికి పెరగడంలో ఉపాధ్యాయులు, అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మిషన్ జీఈఆర్ 100 చివరి దశలోకి ప్రవేశించడంతో ఇప్పటిదాకా 85,88,029 మంది విద్యార్థులు పాఠశాలల్లో చేరారని పేర్కొన్నారు. బడి మానేసే ప్రమాదమున్న 1,47,779 మంది విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చేరినట్లు గణాంకాలు నమోదయ్యాయన్నారు. ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ బడుల్లో చేరిన విద్యార్థులతంగా వార్షిక పరీక్షలకు హాజరు అయితేనే తాము అనుకున్న లక్ష్యం సాధించినట్లు అని లేదంటే తమ మిషన్ అసంపూర్తిగా ఉన్నట్లు భావించాలని కలెక్టర్లు డీఈవోలు డీవీఈవోలకు తెలిపారు .ఫైనల్ ఎగ్జామ్ షెడ్యూల్ క్లాస్ 11వ మరియు 12వ రెగ్యులర్ స్ట్రీమ్ : మార్చి 1 నుండి మార్చి 20 వరకు, క్లాస్ 11వ మరియు 12వ ఓపెన్ స్కూల్ స్ట్రీమ్ : మార్చి 18 నుండి ఏప్రిల్ 4 వరకు, క్లాస్ 10వ రెగ్యులర్ స్ట్రీమ్ : మార్చి 18 నుండి మార్చి 30 వరకు క్లాస్ 10వ ఓపెన్ స్కూల్ స్ట్రీమ్ : మార్చి 18 నుండి ఏప్రిల్ 4 వరకు క్లాసుతు 1 నుండి 9 వరకు : ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు, పాలిటెక్నిక్ : మే 24 ఐఐటీ జూన్ 24, ఐటిఐ : ఆగస్టు 24 ఉంటాయని ఫైనల్ ఎగ్జామ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆయా >>2

# 'నగదు విడుదల' వివరాలు ఇవీ..

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** ఏపీలో మహిళలకు జగన్ సర్కార్ శుభవార్త చెప్పింది. ఈ నెల 16న చిత్తూరు జిల్లా కుప్పంలో వైఎస్సార్ చేయూత పథకం కింద అకౌంట్లలో డబ్బుల్ని జమ చేయనున్నారు. ఆ రోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని బటన్ నొక్కి డబ్బుల్ని విడుదల చేస్తారు. అనంతరం జరిగే సభలో మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం కింద ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 45 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.18,750 అందిస్తోంది. అలాగే ఈసారి ప్రభుత్వం పథకాలు, అకౌంట్లలో డబ్బులు జమ చేసే షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 16న కుప్పం నుండి వైయస్సార్ చేయూత విడుదల చేస్తారు. ఫిబ్రవరి 21న అన్నమయ్య జిల్లాలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు విడుదల చేస్తారు. ఫిబ్రవరి 24 కర్నూలు నుంచి వైఎస్సార్ ఈబీసీ నేస్తం మూడో విడత నిధులు విడుదల చేస్తారు. ఫిబ్రవరి 27న గుంటూరులో విద్యా దీవెన 4వ విడత నిధులు విడుదల చేస్తారు. మార్చి 5న సత్యసాయి జిల్లా నుంచి వసతి దీవెన రెండో విడత విడుదల చేస్తారు. వాలంటీర్లకు వందనం >>2



ఆదివారం ఇచ్ఛాపురంలో జరిగిన 'శంఖారావం'లో పాల్గొన్న లోకేష్ తదితర నేతలు

# 'రెడ్ బుక్' అంటేనే వారికి భయం..భయం

## ఉత్తరాంధ్ర టిడిపికి కంచుకోట

### విశాఖలో ఎమ్మార్వోను కిరాతకంగా చంపిన వైఎస్సార్సీ నేతలు

### నిరుద్యోగ యువతను మోసం చేసిన సిఎం జగన్

### ఇచ్ఛాపురం 'శంఖారావం'లో లోకేష్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా) ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** రెడ్‌బుక్ చూస్తుంటే వైసీపీ సైకోలంతా భయపడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆక్షేపించారు. ఉత్తరాంధ్ర తనకు అమ్మలాంటిదని, అమ్మ ప్రేమకు కండిషన్స్ ఎలా ఉండవో ఉండవు. ఉత్తరాంధ్ర ప్రజల ప్రేమకు కూడా నిబంధనలు ఉండవని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లాలోని ఇచ్ఛాపురం నుంచి శంఖారావం కార్యక్రమాన్ని లోకేష్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా >>2

# నలుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు

## తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికలో దొంగ ఓట్లు వేయించిన కేసు

**తిరుపతి,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** 2021లో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికల్లో ఎఫిక్ కార్డులతో దొంగ ఓట్లు వేయించారని, అక్రమాలు జరిగాయంటూ ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోలేదనే నెపంతో కొందరు తిరుపతి జిల్లా పోలీసు అధికారులపై ఎన్నికల కమిషన్ వేటువేసింది. తిరుపతినగరంలో ఎఫిక్‌కార్డులు డౌన్‌లోడ్‌చేసి, దొంగ ఓటరుకార్డులతో బయటి ప్రాంతాలకు చెందిన జనాన్ని ఓటర్లుగా తరలించి దొంగ ఓట్లు వేయించారు. అప్పట్లో ఈ ఎన్నికల్లో అక్రమాలపై టిడిపి, బిజెపి, కాంగ్రెస్,జనసేన పార్టీల నేతలు పోలీసు అధికారులకు, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల్లో 2021లో తిరుపతి ఈస్టుపోలీసుస్టేషన్ సిఐగా పనిచేసిన ప్రస్తుతం తిరుపతి జిల్లా ఎస్‌బి సిఐగా ఉన్న శివ ప్రసాద్‌రెడ్డి, అప్పటి నగరవెస్టు సిఐ ప్రస్తుతం సత్య



సాయిజిల్లాలో సిఐగా ఉన్న శివప్రసాద్, గతంలో ఈస్టు ఎస్ఐ జయస్వాములు ప్రస్తుతం కర్నూలు ఎస్‌బి సిఐగా ఉన్న ఇతనిపై, గతంలో ఈస్టు హెడ్‌కానిస్టేబుల్‌గా ఉన్న ద్వారకనాథరెడ్డిలను సస్పెండ్ చేస్తూ అనంతపురం డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి ఆదేశాలిచ్చారు. >>2

# ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కాంగ్రెస్, వైఎస్సార్సీ రాజకీయం

## విభజన హామీపై కెవిపి ఇన్నాళ్లు ఎందుకు నోరు మెదపలేదు?

## పొత్తులపై అధిష్టానానిదే నిర్ణయం

### బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు ఎట్టి పరిస్థితిలో చీలవని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వెల్లడించారు. ఆదివారం స్థానిక రహదారులు, భవనాల శాఖ అథితి గృహంలో ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి వైసిపి ముడుపులు ఇస్తోందని కాంగ్రెస్ పార్టీ వారు ఆరోపించడం అవాస్తవమని దేశ ప్రధాని నరేంద్ర మోది, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపి నడ్డా పేరు చెబితెనే ప్రతిపక్ష పార్టీలకు వణుకు పుడుతోందని ఇలాంటి పరిస్థితిలో ముడుపులు ఇచ్చే ధైర్యం ఎవరికి ఉందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము బిజెపికి ముడుపులు ఇస్తున్నామని చెప్పమనండి చూద్దాం అంటూ ఆయన ప్రశ్నించారు. బిజెపి ఇతర పార్టీలతో పొత్తుల విషయం కేంద్ర నాయకత్వమే చూసుకుంటుందని అధికారికంగా పార్టీ నాయకత్వం ప్రకటిస్తుందని ఓ ప్రశ్నకు సమాధానంగా సత్యకుమార్ ప్రకటించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బిజెపి ముఖ్యలను కలవడం ద్వారా పొత్తులు ఒకే అయినట్లేనా అని విలేకరులు అడగ్గా అది కూడా పార్టీ నాయకత్వమే ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ ప్రధాని మోదిని కలవడంపై విలేకరులు అడగ్గా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలోనే కలిశారని కేంద్ర మంత్రి అమిత్‌షా, జేపి నడ్డాను కలవలేదు కదా అని అయన విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేవిపి రామచంద్రారావు ఇన్నాళ్లు తెలంగాణ రాజకీయం చేసి ఇప్పుడు ఆంధ్రాలో రాజకీయం చేస్తున్నాడని, విభజన హామీలపైన ఏనాడైనా పార్లమెంటులో కేవిపి ప్రశ్నించాడా అని సత్యకుమార్ నిలదీశాడు. ఆంధ్రప్రదేశ్ >>2

# విహార యాత్రలో విషాదం ముగ్గురు మృతి

**రంపచోడవరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామ సమీపంలో ఉన్న సీతపల్లి వాగులో విహారయాత్రకు వచ్చిన ఐదుగురిలో ముగ్గురు స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ఆదివారం నాడు చోటుచేసుకుంది. గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వచ్చి సీతపల్లి వాగులో స్నానానికి దిగారు. లోతైన ప్రదేశం కావడంతో ముగ్గురు మునిగిపోయి మృతి చెందారు. మృతులు కాకర వీర వెంకట అర్జున్ (16), జి.లావేటి రామన్ (16), అండి బోయిన రామన్ (16), సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం, ఏరియా ఆసుపత్రికి తరలించారు.



కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆదివారం మైసూర్‌లోని చాముండేశ్వరి ఆలయాన్ని సందర్శించిన దృశ్యం

# కాంగ్రెస్, వైఎస్సార్సీ రాజకీయం

>> రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నో తప్పులు చేసిందని ముక్కుకు నేలకు రాసి కాంగ్రెస్ నేతలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు క్షమించాలని కోరాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఎంతో అన్యాయం చేసి ఇప్పుడు ఎన్నికల ముందు విభజన హామీలు నెరవేర్చలేదని బిజెపిపై నిందలు వేయడం ఎంత వరకూ సబబు. పదేళ్ల పాటు జేడీ శీలం లాంటి ఈ కాంగ్రెస్ ముఖ్యనేతలు దరూ ఎక్కడ ఉన్నారు అని ఆయన ప్రశ్నించారు. విభజన హామీలను 80 శాతం అమలు చేసిన ఘనత బిజెపి కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మేమే ఈ పనులు చేస్తామని చెప్పడం ద్వారా కొన్ని ప్రతిపాదనలు రాష్ట్రం నుంచి కేంద్రానికి పంపకపోవడం వల్ల కొన్ని విభజన హామీలు చేయలేకపోయి ఉండవచ్చునని సత్యకుమార్ వెల్లడించారు. 60 ఏళ్ల పాటు ఏపి పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్టును ఎందుకు పూర్తిచేయలేక పోయారని ఆయన ప్రశ్నించారు. బిజెపి పైన ఎన్ని ఆరోపణలు చేసి నా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 2014, 19 ఎన్నికల్లో రాణించలేక పోయారని 2019 ఎన్నికల్లో అమేథిలోనే ఓడిపోయారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నేత కేవీపి రామచంద్రారావు స్నేహ ధర్మం పాటించి వైఎస్ షర్మిలకు తోడుగా నిలిచారని ఇందులో ఎలాంటి తప్పులేదని, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఉన్న బిజెపి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని ఈ సమయంలో బిజెపిపై ఆరోపణలు చేయడం రామచంద్రారావుకు తగదన్నారు. ఎన్నికలు మరో ఆరు నెలల సందర్భంగా తెలంగాణాలోని నాయకులు అక్కడ పార్టీ పెట్టిన వారు ఇక్కడకు వచ్చి రాజకీయం చేయడం ఎంటని ఆయన ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సందింటి శ్రీనివాసులు, జిల్లా నేతలు అల్లాడి రామచంద్రయ్య, లలితకుమార్, అశోక్‌రెడ్డి, సోమయ్య, దేవిరెడ్డి లక్ష్మిదేవి, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి హైదరాబాద్ మాజీ మేయర్ 'బొంతు'

### తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ, ఎంపీ టిక్కెట్ కోసం యత్నాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి11:** మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆయన మల్కాజిగిరి లేదా సికింద్రాబాద్ నుంచి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని సిఎం రేవంత్‌ను అడిగినట్లు సమాచారం. ఆయన సిఎం రేవంత్‌ను కలిసిన సందర్భంగా కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు,మాజీ మంత్రి కెటిఆర్‌కు ఎంతో సన్నిహితంగా బొంతు రామ్మోహన్ మెలిగేవారు. బొంతు రామ్మోహన్ కొంతకాలంగా బిఆర్ఎస్ పెద్దలకు దూరంగా ఉంటున్నారు. బిఆర్ఎస్ ఎంపీ టిక్కెట్ లభించే అవకాశం లేకపోవడంతోనే ఆయన పార్టీ మారుతున్నారని ప్రచారం. ఇదిలా ఉండగా, బిఆర్ఎస్ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా రెండు,మూడు రోజుల క్రితమే కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపా మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిపోయారు. త్వరలో మరో 20 మంది బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరనున్నారని సమాచారం. ఇటీవల మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని సతీసమేతంగా కలిశారు. ఆయన ఎంపీ టిక్కెట్ కోరుతున్నట్లు సమాచారం.

# నలుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు

>> అప్పట్లో అలిపిరి సిఐగా ఉన్న దేవేంద్రకుమార్‌ను విఆర్‌కు ఆదేశించింది. 2021 ఉప ఎన్నికల ప్రభావం మూడుసంవత్సరాల తరువాత కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు స్పందించడంతో చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ఈ ఉప ఎన్నికల అక్రమాల్లో గతంలో తిరుపతి నగర పాలక కమిషనర్‌గా పనిచేసిన పిఎస్ గిరీషా, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డితోబాటు మరో ము గ్గురు రెవెన్యూ అధికారులు సస్పెండ్‌కుగురైన విషయం విదితమే. ఈ బోగస్ ఓటరుకార్డులు తయారు చేయడం, దొంగఓట్లు వేయించుకునేలా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చిన సూత్రధారులు వైసిపి ప్రజాప్రతినిధులపై కూడా కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు చర్యలకు ఉపక్రమించే సూచనలు ఉన్నాయనేది గుప్పుమంటోంది. తిరుపతిలో బోగస్ ఓట్ల నమోదులో, ఎపిక్ కార్డులు తయారీ ఘటనలో ఇంకా మరెంతమందిఅధికారులు ఇంటికి వెళతారనేది మాత్రం అధికారవర్గాల్లో విస్తుగొలుపుతోంది.

# సాగులో కొత్త సంస్కరణలు

>> నిర్మాణం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.మత్స్యకారులు, ఆక్వా రైతుల సంక్షేమం, ఆభివృద్ధి కోసం 10 ప్రాసెసింగ్ యూనిట్లు, 23 ప్రాసెసింగ్ యూనిట్లత పాటు, 100 ఆక్వా హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. 100 ఆక్వా హబ్‌లలో ఇప్పటికే 25 హబ్‌లు మంజూరు కాగా, ఈ నెలలోనే వాటి పనులు మొదలు పెట్టనున్నారు. మొత్తం 133 ప్రాసెసింగ్, ప్రిప్రాసెసింగ్ యూనిట్లు, ఆక్వా హబ్‌లకు దాదాపు రూ646.90 కోట్లు వ్యయం అవుతుందని అంచనా తొలి దశలో 4 ఫిషింగ్ హార్బర్లు. ఉప్పాడ (తూ.గో), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు)లో వచ్చే ఏడాది (2022) డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం. రెండో దశలో శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం. విశాఖ జిల్లా పూడిమడక, పశ్చిమ గోదావరి జిల్లా బియ్యపు తిప్ప, ప్రకాశం జిల్లా ఒడరేకవలో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఎన్నికల శిక్షణ నెలాఖరులోగా పూర్తి

>> అయితే ఇంకా ఎవరైనా వారి విధులో ఇప్పటి వరకూ చేరకుంటే అటు వంటి వారి వివరాలను తమ వెంటనే తెలియజేస్తే ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శ కాలకు అనుగుణంగా ఓటర్లకు సౌకర్యాలు కల్పించే కేంద్రాలు, హోమ్ ఓటింగ్ బృందాలకు తగినంత మంది సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులకు హోమ్ ఓటింగ్‌కు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది దాటాను సంబంధిత పోర్టల్ వెంటనే ఫీడ్ చేయాలన్నారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ను పటిష్టంగా అమలు పర్చేందుకై సంబంధిత రెగ్యులేటరీ అథారిటీలతో సమన్వయంతో వ్యవహరిస్తూ ఉండాలని, ప్రతి అథారిటీ నుండి తప్పని సరిగా ఒక నోడల్ అధికారి వుండేలా చూసుకోవాలన్నారు. ఐఎంఎస్‌లను తరలించే వాహనాలతో పాటు ప్లయింగ్ స్క్వాడ్స్ స్టాటిక్ సర్వైలెన్స్ టీములు వీడియో వ్యూయింగ్ టీములు మరియు ఇతర బృందాల వాహనాలకు తప్పని సరిగా జి పి ఎస్ సౌకర్యం ఉండాలని సూచించారు. కమ్యూనికేషన్ ప్లాన్ అమల్లో భాగంగా జిల్లా కేంద్రం నుండి బ్లాక్ స్థాయి వరకు ఉండే అందరి అధికారులతో పటిష్టమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లు అన్నింటికి తప్పని సరిగా మైక్రో అబ్జర్వర్లను నియమించాలని, వెబ్ కాస్టింగ్‌తో పాటు మీడియా గ్రీ కవరేజ్ ఆయా పోలింగ్ కేంద్రాల పరిసరాలను కూడా చిత్రీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అవసరమైన వీడియో గ్రాఫర్లను జిల్లా స్థాయిలోనే సమకూర్చుకోవాలన్నారు. పలు రకాల యాప్ల వినియోగాన్ని విస్తృస్థాయిలో పెంచేందుకు టెక్నాలజీ వినియోగ ప్రణాళికను పటిష్టంగా అమలు పర్చాలన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపు సీఈవోలు పి కోటేశ్వరరావు ఎమ్ఎన్ హరేంధిర ప్రసాద్, జాయింట్ సీఈవో ఎ వెంకటేశ్వరరావు డిప్యూటీ సీఈవో కె విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు, అధికారులకు విద్యుత్ రాయితీలు కట్: అసోం సీఎం

**గువాహతి, ఫిబ్రవరి 11:** రాష్ట్రప్రభుత్వంలోని మంత్రులు, ప్రభుత్వ అధికారులకు విద్యుత్ రాయితీలు ఇచ్చేప్రసక్తిలేదని అస్సోం సీఎం హిమంతబిశ్వశర్మ ప్రకటించారు. ఇకపై మంత్రులు, ప్రభుత్వ అధికారుల క్వార్టర్లకు ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటుచేసానమని చెప్పారు. తద్వారా వారి జీతాలనుంచి సంబంధిత విద్యుత్‌ఛార్జీలు వసూలుచేస్తామని వెల్లడించారు. ఆయన సోషల్ మీడియా అకౌంట్‌పై పోస్టుచేసారు. అసాప్సంలో ఇకపై ఏ మంత్రి అధికారి లేదా ప్రభుత్వ ఉద్యోగికి విద్యుత్ రాయితీ ఇవ్వబోమని ప్రకటించారు. మంత్రుల క్వార్టర్లు, కాలనీలు, నివాసాలతోపాటు ప్రభుత్వ క్వార్టర్లలోప్రీపెయిడ్‌మీటర్లు బిగించాలని విద్యుత్‌శాఖను ఆదేశించినట్లు సీఎం హిమంత బిశ్వశర్మ తెలిపారు. ఈనేపథ్యంలో వారందరి నెలవారీ జీతాలనుంచి విద్యుత్ బిల్లు ఛార్జీలను నామమాత్రంగా మినహాయిస్తామని వెల్లడించారు. విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



ఆదివారం మధ్యప్రదేశ్‌లోని జబువాలో 'జన్‌జాతీయ సమ్మేళన్'కు హాజరైన ప్రధాని మోడీ, తదితరులు

# 'నగదు విడుదల' వివరాలు ఇవీ..

>> కార్యక్రమం షెడ్యూల్‌పై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ నెలలో 3వ లేదా 4వ వారంలో ఉండే అవకాశం ఉంది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల మహిళలకు ఆర్థిక ప్రయోజనం లభిస్తుంది. 45 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు నాలుగేళ్ళ వ్యవధిలో రూ.75 వేలు ప్రభుత్వం అందిస్తుంది. ఏడాదికి రూ.18,750ను లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాల్లో బదిలీ చేస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గానికి చెందిన 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులు మొత్తం కుటుంబ ఆదాయం రూ.10000 గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ. పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ,12000 కుటుంబం మొత్తం భూమి 3 ఎకరాల తడి భూమి లేదా 10 ఎకరాల పొడి భూమి లేదా 10 ఎకరాల తడి, పోడి భూమి కలిపి మించకూడదు. కుటుంబ సభ్యులెవరూ ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ పెన్షనర్ కాకూడదు. కుటుంబానికి 4 వీలర్ (టాక్సీ, ఆటో, ట్రాక్టర్లు మినహాయింపు) ఉండకూడదు. కుటుంబ సభ్యులెవరూ ఆదా యపు పన్ను చెల్లించకూడదు. పట్టణ ప్రాంతంలో నిర్మాణపు స్థలము 1000 చదరపు అడుగులు కంటే తక్కువ ఉండాలి. అప్లికేషన్ కోసం అవసరమైన అడ్రస్ ప్రూఫ్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, వయస్సు రుజువు బ్యాంక్ ఖాతా పాస్‌బుక్, ఫోటో మొబైల్ నెంబర్ కావాల్సి ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్స్ డోర్ టు డోర్ సర్వే ద్వారా లబ్దిదారులను గుర్తిస్తారు. ఈ ప్రక్రియ ప్రభుత్వం నోటిపై చేసిన డేట్‌నుంచి మొదలవుతుంది. సాధారణంగా మే జూన్ జూలై నెలల్లో ఈ ప్రక్రియ కొనసాగు తుంది. వాలంటరీ తమ మొబైల్ అప్లికేషన్ ద్వారా లబ్దిదారుల వివరాలను సేకరించి సచివాలయం వెల్ఫేర్ కి సమర్పిస్తారు. తర్వాత వాటిని నవశకం పోర్టల్‌లో అఫ్ లోడ్ చేస్తారు. లబ్దిదారుల వివరాలు సిక్స్ స్టెప్ వాలిడేషన్‌లో పాస్ అయితే వారిని అర్హులుగా గుర్తించి డబ్బులు జమచేస్తారు.

# ప్రభుత్వ బడుల్లో 100% జిఇఆర్

>> తుది మూల్యాంకన పరీక్షలకు విద్యార్థులందరూ హాజరయ్యేలా చూసుకోవాలని కలెక్టర్లు, డీఈవోలు, డీవీఈవోలకు సూచించారు. ప్రతి విద్యార్థిని దగ్గరగా పర్యవేక్షించి, పరిశీలించాలన్నారు. దీనికి పాఠశాల నుండి గ్రామ వార్డ్ కార్యదర్శుల వరకు అందరి నుండి వివరమైన ప్రణాళిక అవసరమని ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించడంలో ప్రోత్సహించడం, నిర్వహించడంలో నిపుణులుగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు. గత ఏడాది గుంటూరు జిల్లా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు 10వ తరగతి బోర్డు పరీక్షలకు ఉపాధ్యాయులు 10 రోజులు ఉపయోగించే అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించి ప్రవీణ్ ప్రకాష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు సంబంధించి వేర్వేరు కేంద్రాల్లో మూల్యాంకనం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీపడేలా నెగ్గేలా తీర్చిదిద్దేందుకు ఇటీవలే ప్రభుత్వం ఎస్ఈఆర్ టీలో అంతర్జాతీయ విద్యాబోర్డు ఐబీ(ఇంటర్నేషనల్ బకలారియేట్) ని భాగస్వామ్యం చేసిందని ఉపాధ్యాయును ఉద్దేశించిన ప్రసంగంలో పేర్కొన్నారు. క్రమ పద్దతిలో ఐబీ బోధనవైపు ప్రభుత్వం అడుగులేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, పాజిటీవ్ థింకింగ్ ప్రతిభను వెలికితీయడమే ప్రధాన లక్ష్యంగా ఐబీ విధానం కొనసాగునుందన్నారు. ఐబీ విద్యాబోధనలో చదువుకున్న మన విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ప్రయేజనం చేకూరేలా ఎస్ఈఆర్టీ ఐబీల జాయింట్ సర్టిఫికేషన్ అందించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుండే ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేయడం, సీబీఎస్ఈ నుండి ఐబీ దాకా అడుగులు వేయడం తదితర అంశాలపై ప్రవీణ్ ప్రకాష్ చేసిన ప్రసంగం మనసుకు హత్తుకుందని ఉపాధ్యాయులు తెలిపారు.

# 'రెడ్ బుక్' అంటేనే వారికి భయం..భయం

>> డుతూ సీఎం జగన్‌పై వైసీపీ ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు, ఆరోపణలు చేశారు. ఉత్తరాంధ్ర అంటేనే, శ్రీకాకుళం అంటేనే తెలుగుదేశం పార్టీకి కంచుకోట, పౌరుషాలకు, పోరాటాలకు పురిటిగడ్డ అని అభివర్ణించారు. జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చారని విమర్శించారు. ఇచ్ఛాపురం నుంచి శంఖారావం చేపట్టడం తనకు గర్వంగా ఉందని అంటూ జగన్ ప్రతి దానికిసిద్ధం, సిద్ధం అంటున్నాడని దేనికి జగన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. బీసీ బిడ్డ అమర్‌నాథ్ గౌడ్ లాంటి వాళ్లను హతమార్చిన డాక్టర్ సుధాకర్ లాంటి దళిత బిడ్డలను, మైనార్టీలను చంపిన జగన్‌ను ఇంటికి పంపడానికి మీరు సిద్ధమా? అని లోకేష్ ఈ సందర్భంగా ప్రజలనను ఉద్దేశించి ప్రశ్నించారు. భూకబ్జాలకు సహకరించడం లేదని విశాఖలో ఎమ్మార్వో రామయ్యను వైసీపీ నాయకులు అతి కిరాతకంగా చంపేశారని ఆరోపించారు. బాపట్లలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పూజిత ఆత్మహత్య చేసుకున్నారని, ఆర్బీకేల్లో ఎరువులు దొంగతనం చేయడాన్ని ప్రశ్నించిన ఆమెను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారని విమర్శించారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ జగన్‌రెడ్డి కొత్త నాటకం మొదలు పెట్టారని అపహాస్యం చేశారు. 23వేల డిఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి జగన్ నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు. తన యువగళం మొదలు కావడంతో ఏం చేయాలో తెలియక కుప్పిగంతులు వేస్తున్నారని ఆక్షేపించారు. వచ్చే టీడీపీ పాలనలో ప్రతి ఏడాది డిఎస్సీ ప్రకటించి కాళీలు భర్తీ చేస్తామని లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సొంత ఛానల్, ఫేపర్, సిమెంట్ ఫ్యాక్టరీ ఉన్నవాడు పేదవాడు ఎలా అవుతాడని, లక్ష రూపాయల చెప్పులు, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగే జగన్‌రెడ్డికి పేదవారి సమస్యలు అర్థమవుతాయా అని, సొంత చెల్లికే భద్రత లేకపోతే మనకు ఎలా రక్షణ ఉంటుందని కూడా ప్రశ్నించారు. జగన్‌రెడ్డిని చూస్తే కటింగ్,ఫిటింగ్ మాస్టర్ గుర్తొస్తాడని ఎద్దేవా చేశారు. బ్లూ బటన్‌తో పది రూపాయలు ఇచ్చి రెడ్ బటన్‌తో వంద నొక్కేస్తున్నారని, కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు పెంచడంతోపాటు చెత్త పన్నుతో ప్రజలను హింసిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఉమశమనం కల్పించడానికి చంద్రబాబు, పవన్ కలిపి సూపర్‌సిక్స్ ప్రకటించారని లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతిగా మూడు వేలు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్కూల్‌కు వెళ్లే ప్రతి ఒక్కరికి 15వేలు ఇస్తామని, ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, 18 ఏళ్లు నుంచి 59 ఏళ్ల మహిలకు నెలకు 1500 చొప్పున ఏడాదికి 18 వేలు ఐదేళ్లలో 90వేలు ఇస్తామని లోకేష్ హామీల వర్షం కురిపించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కూడా ఆయనన్నారు. జగన్‌ని ఉత్తరాంధ్రకి పట్టిన శనిగా అభివర్ణిస్తూ మూడు రాజధానులు అంటున్న జగన్ విశాఖలో ఒక్క ఇటుకైనా వేశాడా అని ప్రశ్నించారు. విశాఖలో ప్రజాధనం లూటీ చేసి ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు తప్పితే ఏం చేయలేదని ఆరోపించారు. విశాఖ రైల్వేజోన్‌కు కనీసం భూమి కూడా ఇవ్వలేదని విమర్శించారు. విశాఖ ఉక్కు భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి రైతులను వంచించారని ఆరోపించారు. వంశధార, నాగావళి అనుంధానికి కృషి చేశామని, ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు ఎన్టీఆర్ సుజల ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అలాగే ఉద్దానంలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేశామని, హుదుద్, తిత్లీ తుపాన్ల సమయంలో చంద్రబాబు వేగంగా స్పందించారని చెప్పారు. ఇచ్ఛాపురం అంటే తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. కోకోనట్ పార్క్ ఏర్పాటు చేస్తామని మోసం చేశారని ఆరోపిస్తూ మహేంద్ర తనయ, బహ/దనది ఆధునీకరణ పనులు చేపట్టలేదని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, జీడిపిక్క రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు పరిశ్రమలను కూడా ఏర్పాటు చేసి ఆదు కుంటామని హామీ ఇచ్చారు. ఒక్క రెండు నెలలు ఓపికపడితే జగన్‌ఆపేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ పునఃప్రారంభిస్తామని పేర్కొన్నారు. టీడీపీకి కార్యకర్తలే బలం. ఎంతోమంది నాయకులను, మంత్రులు, ఉపముఖ్యమంత్రులను చేసిన పార్టీ మనది. జగన్‌రెడ్డి పాలనలో తనపై 22 కేసులు పెట్టారని, హత్యాయత్నం కేసు కూడా పెట్టారని అయినా తాను తగ్గేదే లేదు అంటున్నారన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి ఇబ్బంది పెట్టిన వారిపేర్లు రెడ్ బుక్‌లో రాశామని, అధికారంలోకి వచ్చాక న్యాయ విచారణకు ఆదేశించి నిబంధనలు అతిక్రమించిన వారిని జైలుకు పంపిస్తామని లోకేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. అధికారంలోకి వచ్చాక వైసీపీ సైకోలకు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. శంఖారావం ద్వారా మళ్లీ మనం ప్రతిగడప తొక్కాలి, బాబు సూపర్‌సిక్స్ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో పాటు అనేక మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:11/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 744544
2nd Prize Rs.7000/- 72638
3rd Prize Rs.3500/-
14805 32724 33419 35953 43540
62734 88984 89114 90418 97962
4th Prize Rs.200/-
0255 1647 3388 3868 4613 5737 5940
6599 6643 8110
5th Prize Rs.100/-
0690 1888 2782 2918 3198 3322 3905
5100 5585 6171
6th Prize Rs.50/-
0102 1822 2942 4515 6132 7348 9434
0185 1896 3149 4646 6173 7422 9582
0272 1984 3165 4688 6446 7455 9678
0537 2265 3229 5027 6479 7892 9771
0564 2286 3418 5270 6524 8133 9785
0770 2505 3424 5294 6641 8160 9803
0931 2543 3488 5426 6789 8262 9816
0992 2649 3546 5666 6811 8293 9834
1073 2675 3612 5692 6870 8340 9874
1096 2764 3749 5762 6948 8629 9969
1383 2771 3796 5768 7007 8743
1420 2813 3832 5945 7033 8937
1443 2861 3878 5978 7037 9088
1458 2929 3949 5989 7187 9272
1493 2931 4477 6059 7302 9384

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 485293
2nd Prize Rs.7000/- 29835
3rd Prize Rs.3500/-
03782 08357 13490 55273 57380
76263 85046 93349 93621 97155
4th Prize Rs.200/-
1064 3426 4453 4475 5291 6312 6764
7073 8005 9589
5th Prize Rs.100/-
0752 2213 3831 7549 7550 7567 8690
9087 9480 9848
6th Prize Rs.50/-
0009 0850 1769 3600 5490 7077 9326
0147 0901 1775 3672 5507 7333 9331
0295 0960 1787 3740 5615 7748 9468
0300 1026 2037 3786 5665 7830 9595
0333 1036 2039 4302 5797 7960 9648
0348 1118 2198 4373 5801 8040 9700
0381 1180 2237 4374 6003 8123 9706
0422 1257 2401 4532 6056 8180 9850
0461 1263 2418 4559 6283 8535 9889
0564 1522 2522 4608 6515 8728 9983
0568 1645 2681 4610 6531 8847
0701 1697 2868 4665 6544 8851
0717 1711 2962 4726 6667 8864
0811 1741 3013 4740 6956 8886
0835 1760 3563 5354 6987 9035

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:11/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 557359
2nd Prize Rs.7000/- 23313
3rd Prize Rs.3500/-
01237 01831 16427 20586 30994
79532 82518 93623 94857 96827
4th Prize Rs.200/-
0568 4631 4710 5244 5589 7002 7139
8572 9398 9407
5th Prize Rs.100/-
0183 1186 2595 2772 4229 5342 5826
6483 6528 9213
6th Prize Rs.50/-
0005 1650 2926 4069 5759 7446 8924
0050 1780 2946 4106 5779 7503 8943
0199 1830 3050 4276 5782 7524 8960
0250 2022 3362 4444 5882 7625 8982
0427 2044 3470 4517 6258 7658 9007
0722 2062 3510 4581 6261 7919 9051
0893 2121 3525 4696 6317 7978 9093
0975 2136 3639 4835 6384 8355 9140
1114 2416 3686 4847 6548 8385 9267
1185 2495 3692 4917 6577 8413 9644
1235 2546 3743 5133 6821 8464
1349 2644 3767 5286 6834 8655
1446 2821 3836 5332 6981 8656
1564 2901 3972 5493 7042 8745
1608 2924 3996 5654 7317 8815

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 961485
2nd Prize Rs.7000/- 48917
3rd Prize Rs.3500/-
18209 24565 37078 38488 48146
59478 75474 75704 80082 93561
4th Prize Rs.200/-
1073 1852 3018 3765 4187 4196 6004
6427 8752 9403
5th Prize Rs.100/-
0045 0526 0642 1341 3799 3806 5426
7286 9507 9632
6th Prize Rs.50/-
0019 1306 2983 3945 5638 7033 8775
0055 1548 2991 3979 5668 7055 8843
0083 1727 3069 3992 5851 7279 9134
0222 1742 3126 4087 5897 7287 9157
0242 1761 3163 4149 6040 7333 9226
0317 1848 3178 4156 6145 7688 9540
0418 2040 3312 4499 6214 7696 9551
0450 2051 3504 4597 6334 7720 9566
0659 2055 3568 4682 6362 7909 9947
0951 2343 3634 4758 6399 7915 9957
0968 2433 3822 4812 6456 7975
1010 2734 3849 5203 6552 8150
1096 2788 3872 5226 6569 8325
1276 2858 3897 5271 6837 8533
1287 2873 3907 5576 7019 8738

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:11/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 329266
2nd Prize Rs.7000/- 95361
3rd Prize Rs.3500/-
08463 15613 20053 31547 51150
52842 52945 73818 78848 88551
4th Prize Rs.200/-
0784 1232 2151 2569 3864 5062 5364
6188 7543 9440
5th Prize Rs.100/-
1076 2952 3806 4625 5469 6559 6801
6994 7759 9951
6th Prize Rs.50/-
0054 1390 3588 4629 5932 7498 9407
0058 1573 3611 4698 5962 7707 9460
0482 1619 3642 4700 6071 7746 9474
0545 1647 3713 4714 6158 7841 9536
0562 1656 3745 4964 6167 7867 9577
0563 1662 3784 5025 6217 7880 9733
0614 1702 3790 5106 6306 8126 9767
0656 1728 3814 5146 6311 8269 9854
0772 1979 3838 5152 6520 8717 9876
0972 2030 3889 5310 6530 8748 9906
1016 2319 4188 5437 6690 8961
1156 2330 4263 5569 6793 9051
1223 2413 4303 5624 6876 9192
1244 2948 4519 5675 7088 9299
1383 3037 4536 5687 7483 9365

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 638338
2nd Prize Rs.7000/- 49283
3rd Prize Rs.3500/-
02989 07883 08465 09349 41883
47391 50127 75494 80825 82378
4th Prize Rs.200/-
0100 1339 3646 4437 5320 5414 6420
7110 7894 8902
5th Prize Rs.100/-
0705 1287 1364 1398 1652 2182 3117
5439 8081 8247
6th Prize Rs.50/-
0034 2405 3293 4762 6195 7693 9193
0277 2444 3589 4853 6395 7721 9309
0558 2576 3754 4881 6492 7872 9317
0711 2583 4022 4941 6501 7933 9388
0975 2751 4029 4954 6556 8079 9399
0982 2791 4032 4966 6663 8216 9432
1056 2802 4033 5081 6801 8316 9569
1245 2813 4076 5164 6832 8406 9758
1393 2830 4220 5275 7220 8411 9795
1408 2922 4376 5437 7344 8600 9803
2002 3031 4401 5479 7479 8705
2083 3108 4410 5566 7499 8918
2085 3124 4471 5975 7544 8949
2105 3167 4558 6113 7600 9143
2156 3197 4700 6140 7628 9163

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:11/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 117100
2nd Prize Rs.7000/- 86672
3rd Prize Rs.3500/-
13499 21483 44736 56459 59991
60653 63287 63489 74549 90172
4th Prize Rs.200/-
0520 0604 2318 2442 3474 4498 4602
5476 6397 9145
5th Prize Rs.100/-
1004 1391 1540 4525 5324 6166 6524
6735 7463 9874
6th Prize Rs.50/-
0002 0975 1993 3221 4974 6621 8514
0059 1045 2002 3250 5072 6691 8689
0205 1065 2046 3272 5103 6755 8714
0239 1132 2101 3276 5436 7109 8893
0270 1205 2120 3605 5491 7244 8914
0341 1216 2288 3677 5637 7278 9036
0349 1361 2290 3731 5886 7426 9240
0363 1456 2394 3795 5940 7431 9408
0507 1512 2435 4030 5959 7579 9411
0519 1665 2595 4199 6352 7958 9931
0746 1676 2645 4535 6354 7977
0916 1699 2667 4560 6434 8273
0936 1791 2721 4762 6471 8337
0944 1861 2731 4883 6570 8448
0953 1966 3130 4931 6618 8452

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 262781
2nd Prize Rs.7000/- 00275
3rd Prize Rs.3500/-
22248 30598 48598 61181 70969
73143 85057 89508 90779 96333
4th Prize Rs.200/-
0347 2003 2633 3218 7164 7676 7733
9147 9557 9881
5th Prize Rs.100/-
0934 1005 2612 2839 2995 5645 7638
8733 8939 9420
6th Prize Rs.50/-
0094 0965 2496 4094 5365 6844 8754
0096 0978 2573 4096 5399 6882 8928
0156 1085 2750 4140 5517 6889 9108
0176 1147 2783 4142 5582 6920 9146
0208 1251 2785 4208 5620 7099 9307
0245 1288 3247 4463 5668 7310 9461
0258 1297 3319 4510 5778 7368 9629
0280 1306 3361 4542 5803 7509 9661
0315 1491 3683 4660 6018 7666 9911
0324 1584 3752 4781 6037 7911 9963
0421 1616 3753 4785 6079 7959
0460 1642 3754 4928 6226 8154
0526 1867 3949 4980 6306 8203
0547 2024 4060 5149 6351 8234
0745 2263 4091 5338 6670 8474

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:11/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 825666
2nd Prize Rs.7000/- 79338
3rd Prize Rs.3500/-
12163 24513 35972 36598 44018
62673 74967 81828 89965 94802
4th Prize Rs.200/-
0559 1209 2176 6679 7213 7262 7313
7571 7591 9695
5th Prize Rs.100/-
0488 0711 0739 3526 3939 4053 5178
7620 8639 8912
6th Prize Rs.50/-
0086 1638 3248 4965 6838 8056 9192
0430 1660 3498 5188 6966 8124 9205
0538 1682 3631 5233 6981 8135 9206
0570 1765 3778 5270 7151 8326 9366
0664 1788 3800 5417 7216 8381 9502
0726 1829 4034 5440 7363 8435 9563
0732 1876 4044 5568 7521 8482 9618
0779 2090 4280 5980 7638 8559 9685
0948 2191 4339 6026 7701 8820 9715
0988 2415 4422 6286 7705 8859 9816
1006 2565 4451 6407 7807 8880
1068 2701 4493 6469 7839 8927
1236 2894 4593 6479 7929 8950
1473 3105 4676 6585 7960 8976
1492 3186 4935 6709 7988 9065

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 548976
2nd Prize Rs.7000/- 75457
3rd Prize Rs.3500/-
14776 21646 28833 37758 38886
45984 52370 65287 87894 97918
4th Prize Rs.200/-
0023 1985 2554 3193 3694 3706 4344
5052 5612 9946
5th Prize Rs.100/-
0474 1975 3905 3939 5538 6265 7711
8437 8473 9147
6th Prize Rs.50/-
0072 1630 2721 4025 6046 6880 9063
0299 1671 2806 4145 6065 7184 9390
0300 1873 2877 4208 6113 7418 9472
0426 1990 2884 4243 6140 7590 9517
0633 2030 3221 4306 6179 7880 9595
0756 2036 3230 4342 6206 7953 9640
0785 2190 3302 4425 6208 8217 9801
0794 2260 3535 4490 6326 8274 9901
0843 2306 3675 4645 6392 8278 9936
0867 2334 3682 4661 6403 8339 9966
0874 2440 3745 4682 6410 8523
0898 2498 3873 4730 6447 8649
1392 2552 3888 4917 6602 8859
1496 2698 3936 4958 6719 8939
1577 2711 3975 5465 6819 9023

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:11/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 685232
2nd Prize Rs.7000/- 96384
3rd Prize Rs.3500/-
17331 17799 28224 39510 41791
52386 52841 63750 74477 85841
4th Prize Rs.200/-
1241 2377 2644 3089 3172 5162 6059
8118 9356 9903
5th Prize Rs.100/-
1089 1506 2017 3796 4014 4628 5938
6195 6977 9297
6th Prize Rs.50/-
0308 2051 3817 4610 6050 8052 9407
0332 2055 3833 4675 6323 8233 9413
0500 2144 3895 4766 6383 8300 9454
0579 2147 3937 4888 6471 8419 9508
0685 2178 3967 4919 6731 8655 9563
0848 2502 4051 4924 6801 8676 9629
1045 2617 4105 5165 6958 8762 9692
1340 2907 4119 5340 7278 8961 9737
1378 3047 4257 5507 7359 9106 9835
1390 3074 4272 5571 7442 9275 9858
1446 3329 4323 5802 7515 9292
1680 3378 4409 5846 7678 9325
1683 3399 4484 5940 7833 9328
1789 3511 4552 5979 7987 9388
1953 3632 4560 6036 8023 9394

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 262785
2nd Prize Rs.7000/- 95219
3rd Prize Rs.3500/-
16424 27996 38907 49890 51617
62262 73204 84386 84959 95956
4th Prize Rs.200/-
0634 0647 0753 2494 2992 3317 4552
5195 5518 9209
5th Prize Rs.100/-
3308 3490 3642 4320 4401 4820 6593
6631 7179 7393
6th Prize Rs.50/-
0037 1312 2399 3921 5517 7436 9028
0077 1349 2428 4104 6028 7473 9032
0093 1440 2602 4264 6036 7505 9034
0124 1463 2681 4302 6098 7845 9126
0136 1508 3017 4421 6189 7909 9299
0361 1511 3044 4489 6311 7981 9573
0457 1585 3161 4495 6389 8346 9819
0585 1602 3394 4571 6412 8361 9920
0610 1675 3400 4737 6496 8427 9931
0979 1688 3483 4762 6521 8549 9967
0987 1919 3692 4987 6813 8805
1146 2070 3719 5118 6912 8883
1184 2121 3802 5158 7211 8910
1227 2198 3812 5235 7278 8951
1254 2310 3871 5379 7424 9016

## వారం - వర్జ్యం

తేది : 12-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
తదియ సా.5.45, పూర్వాభాద్ర మ.2.56
వ.రా.11.35-1.02, దు.మ.12.53-1.39
2) మ.3.11-3.57 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.10-9.40
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వారాఫలం

**మేషం:** సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల జాగ్రత్తలు వహించండి. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం:** ఎదుటి వారిని నమ్మి మోసపోయే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్త వహించండి.

**మిథునం:** అప్రయత్నంగా అందివచ్చిన అవకాశం నూతన ఉత్సాహం కలిగిస్తుంది.

**కర్కాటకం:** మీడియావల్ల లాభపడే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**సింహం:** కారణం లేని నిష్కారణమైన అసంతృప్తి నెలకొని ఉంటుంది. నూతన పరిచయాలు.

**కన్య:** ప్రభుత్వం నుండి రావలసిన మీరు చేసిన పనుల తాలూకు బిల్స్ మీచేతికి అందివస్తాయి.

**తుల:** ఆర్థికపరమైనటు వంటి ఒత్తిడి తాత్కాలికంగా ఏర్పడుతుంది. ఉద్యోగులకు పదోన్నతుల సూచన.

**వృశ్చికం:** వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ఆరోగ్య నియమాలు పాటించండి.

**ధనుస్సు:** మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించబడుతుంది. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి.

**మకరం:** గృహోపసరాల ఖర్చులు మితిమీరుతాయి. వాయిదా పద్ధతులలో కొన్ని కొనుగోళ్ళు చేస్తారు.

**కుంభం:** వ్యక్తిగత బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. నూతన వ్యాపారాలు విస్తరిస్తాయి.

**మీనం:** ఉన్నతాధికారుల వలన కొంత ఇబ్బంది కలుగుతుంది. ఆలోచనలలో స్పష్టత లోపిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబా

### రాయలసీమ పౌరుషం ఉట్టిపడేలా

# రాప్తాడులో 'సిద్ధం' సభ



## - పది లక్షల మంది పార్టీ శ్రేణులు హాజరవుతారని అంచనా
## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో పొత్తులు పెట్టుకునే పార్టీలకు చెంపలు చెల్లుమనిపించేలా ఈ నెల 18వ తేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాప్తాడులో సిద్ధం సభను నిర్వహిస్తున్నాం. రాయలసీమ పౌరుషం ఉట్టిపడేలా రాప్తాడు సభను జరిపితీరుతామని రాయలసీమ జిల్లాల నుంచి 10 లక్షల మంది పార్టీ శ్రేణులు హాజరువుతారని వైసిపి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. స్థానిక రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో ఆదివారం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ....అనంతపురం జిల్లా కేంద్రానికి సమీపంలో రాప్తాడు ఆటోనగర్ వద్ద 200 ఎకరాల్లో పార్కింగ్ ప్లేస్‌తో సహా సిద్ధం సభను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రాప్తాడు సభ ద్వారా ఎన్నికల్లో యుద్ధానికి సిద్ధం అన్నట్లు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సమర శంఖారావం పూరిస్తాడని ఆయన తెలిపారు. హత్యాకాండలకు నిలయమైన ప్రాంతంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల్లో మంచిపేరు తెచ్చుకుందని అలాంటి సభలో సిద్ధం సభను ఏర్పాటు చేయడం విశేషం అన్నారు. సిద్ధం సభను విజయవంతం చేసేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో భారీ సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. రాయలసీమలోని 49 శాసనసభ నియోజకవర్గాలు, ఏడు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి వైసిపి క్రియాశీల నాయకులు, కార్యకర్తలు ఈ సభకు హాజరవుతున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించి మళ్లీ ఎన్నికల్లో ముందుకు వెల్లేందుకు మొదటి సారిగా బీమిలి, దెందళూరులో సిద్ధం సభలను నిర్వహించి ప్రతిపక్షాల గుండెల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రైల్లు పరిగెత్తించారన్నారు. 18న రాప్తాడులో నిర్వహించే సిద్ధం సభ ద్వారా పొత్తుపెట్టుకునే పార్టీలకు బెంబేలు పెట్టించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి పాలన చారిత్రాత్మకం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సంస్కరణల వల్ల సామాజిక న్యాయం జరిగి ప్రజల్లో ఎంతో మార్పు వచ్చిందన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థల ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. భారతదేశ రాజ్యాంగ నిర్మాత మహనుభావుడు అంబేద్కర్ కళను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిజం చేసి చూపించాడన్నారు. అందులో భాగంగా వైసిపి ప్రభుత్వం చేసిన మేళ్లను మళ్లీ ప్రజలకు తెలియచెప్పి జనాల్లోకి వెళ్లేందుకు సిద్ధం సభను రాప్తాడులో నిర్వహిస్తున్నామని సభను విజయవంతం చేసేందుకు ఆయా ప్రాంతాల్లోని వైసిపి కార్యకర్తలు, నాయకులు ఎవరికి వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు చంద్ర, శ్రీనివాసులు, రాప్తాడు మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లతో చర్చలు సఫలం

## - ఆశా వర్కర్స్ యూనియన్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో స్పందించిందని ఏపీ ఆశా వర్కర్‌స యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి తెలిపారు. కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె నివాస్ డైరెక్టర్ జె డి గణపతిరావుతో జరిపిన చర్చలు సఫలమైనట్లు చెప్పారు. ఆ వివరాలను యూనియన్ రాష్ట్ర నాయకులు ఎ కమల కె పోశమ్మ సీ హెచ్ పద్మ, కె అన్నామణి డి జ్యోతి లక్ష్మీరేణుకతో కలిసి శనివారం విజయవాడ బాలోత్సవ్ విలేకరులకు వెల్లడించారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వేతనంలో కూడిన ప్రసూతి సెలవులు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. సంబంధం లేని పనులు చేయించడానికి వీల్లేకుండా సర్క్యులర్ జారీ చేయనుంది. పనిచేయని సెల్‌ఫోన్ల స్థానంలో కొత్తవి, రికార్డులు ప్రభుత్వమే ఇస్తుంది. రూ ఆరు లక్షల ప్రమాద బీమా, వయోపరిమితి 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు అంగీకరించింది. విధి నిర్వహణలో మరణించిన కార్యకర్తల కుటుంబాల్లో అర్హులను ఆశా వర్కర్‌గా తీసు కోవడానికి. అవకాశం కల్పించనుంది.

# తిరుమల సమాచారం

## నాలాయిర దివ్యప్రబంధగోష్ఠి గానంతో పురుశైవారితోటోత్సవం

**తిరుమల, ఫిబ్రవరి 11ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలో తరించిన అనంతాళ్వారు 970వ అవతారోత్సవాలు తిరుమలలో ఘనంగా జరిగాయి. అనంతాళ్వారు పురు శైవారితోటోత్సవంలో 300 మందికిపైగా ఆళ్వారులు నాలాయిర దివ్యప్రబంధ గోష్ఠిగానం నిర్వహించారు. పెద్దజీయర్‌స్వామి,



చిన్నజీయర్‌స్వామి, ఆళ్వారులు, వైష్ణవపండితులు కలసి అనంతాళ్వారు జీవిత చరిత్రను, జీవిత వైశిష్ట్యం వివరించారు. అనంతరం అనంతాళ్వారు వంశీకులకు మర్యాద చేశారు. తిరుమలలో వివిధ రకాల సుగంధభరిత పుష్పాల మొక్కలతో పుష్పాల తోటను ఏర్పరచి, తన జీవితాన్ని భగవంతుని పాదాల వద్ద పుష్పంగా సమర్పించుకున్న భక్తాగ్రేసరుడు అనంతాళ్వారు అని పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు అధికారి పురుషోత్తం. అనంతాళ్వార్ వంశీకులు రంగాచార్యులు, గోవిందాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 16న రథసప్తమి వేడుకలకు తిరుమల ముస్తాబు



**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధి ఘడియల్లో ఈనెల 16వతేదీ శుక్రవారం ఒకేరోజు ఏడుకొండల దేవుడు ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. సూర్యజయంతినే రథసప్తమి అని కూడా పిలుస్తారు. తిరుమలలో ఈ వేడుకలను మినీబ్రహ్మోత్సవమ్‌గా నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి సప్తవాహనాలపై ప్రత్యక్షమిస్తారు. రథసప్తమిన తొలివాహనంగా ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలై చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనసేవతో వాహనసేవలు ముగుస్తాయి. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. రథసప్తమి వేడుకలకు భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు జోరుగా సాగుతున్నాయి. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు.

**- రథసప్తమిన వాహనసేవలు ఇలా!:** సూర్యజయంతి (రథసప్తమిన)రోజున రానున్న శుక్రవారం తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి. ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి. ఆరోజు తెల్లవారుజామున స్వామివారికి జరిగే సుప్రభాతం, తోమాల ఏకాంతంగా నిర్వహిస్తారు.

## శ్రీగంధవనంపై ఏనుగులు దాడి

### - ఇనుపకంచెలు, గంధం చెట్లు ధ్వంసం

**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి** వేసవిప్రారంభానికి ముందే శేషాచలంఅడవిలో తిరుమల పాపవినాశం ప్రాంతంలో ఏనుగులగుంపు శ్రీగంధవనంపై దాడిచేశాయి. ఒక్కసారిగా పదివరకు ఏనుగుల గుంపు అడవిలోంచి దారితప్పి నీటికోసం వెతుక్కుంటూ పార్వేటమండపం సమీపంలోని శ్రీగంధవనంలోకి ప్రవేశించాయి. వనంకు రక్షణగా ఏర్పాటుచేసిన కంచెను, కొన్ని గంధం చెట్లను ఏనుగులు ధ్వంసం చేశాయి. ఆదివారం ఉదయం 5గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. అప్పటికే శ్రీగంధం వనంకు కాపలాగా ఉన్న భద్రత సిబ్బంది, అటవీసిబ్బంది వెంటనే సమాచారాన్ని పై అధికారులకు అందజేశారు. పెద్దసంఖ్యలో సిబ్బంది చేరుకుని ఏనుగుల గుంపును అడవిలోకి వెళ్ళగొట్టారు. అక్కడ ఉన్న నీటికొలనులో నీటిని తాగాయి. వనంలో ఏనుగుల పాదముద్రలు, అవి వేసిన పేడ ఆధారాలతో పదివరకు ఏనుగుల గుంపు ఇటుగా దారితప్పి వచ్చినట్లు కనుగొన్నారు. తిరుమల శేషాచలం అడవిలో ఏనుగులు సంచారం ఉంది. ప్రతి ఏడాది వేసవిలో నీటికోసం ఏనుగులు దారితప్పి సమీపంలోని శ్రీగంధవనంలోకి, పార్వేటమండపం ప్రాంతంలోకి వచ్చేస్తుంటాయి. శ్రీవారిపాదాల మార్గంలోనూ, ధర్మగిరి వేదపాఠశాల ప్రాంతంలోనూ ఏనుగులు సంచారం ఉంది. గత ఏడాది ఏనుగులు ఏకంగా మొదటిఘాట్‌లో రోడ్డుదాటుతూ భక్తులను భయాందోళనకు గురిచేశాయి. తాజాగా మళ్ళీ వేసవికాలం ఆరంభానికి ముందే తిరుమల అడవిలో ఏనుగుల గుంపు శ్రీగంధవనంలోకి రావడం, కంచెను ధ్వంసం చేయడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇకపై ఈ ప్రాంతంలో మరింత రక్షణ చర్యలు ,భద్రత తీసుకుంటామని టిటిడి అటవీఅధికారులుతెలిపారు.

## అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం సాక్షాత్తు కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం జరిగిన 7వ విడత అయోధ్యఅఖండపారాయణం155 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పఠించారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన ఈ అఖండపారాయణంలో 22వ సర్గనుండి 25వసర్గ వరకు 155 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. వేదపండితులు అఖండపారాయణం చేయగా పలువురు భక్తులు భక్తితో వారిని అనుసరించి శ్లోక పారాయణంతో తిరుమల మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడింది. తిరుమలగిరులు ఆదివారం ఉదయం రామనామంతో ప్రతిధ్వనించాయి. ధర్మగిరివేదవిజ్ఞానపీఠం పండితుడు శేషాచార్యులు,అనంత,మారుతి శ్లోక పారాయణం చేశారు.

# పలు పార్లమెంట్, నియోజక వర్గాలకు రీజనల్ కోఆర్డినేటర్ల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే సాధారణ ఎన్నికలకుగాను పలు పార్లమెంట్ నియోజకవర్గాలకు రీజినల్ కో ఆర్డినేటర్లను వైఎస్సార్‌సీపీ నియమించింది. ఈమేరకు పార్టీ శనివారం ప్రకటన విడుదల చేసింది. గుంటూరు, నరసరావుపేట, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గాల రీజనల్ కో ఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డి, ఒంగోలు పార్లమెంట్, ఉమ్మడి నెల్లూరు రీజనల్ కో ఆర్డినేటర్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. కర్నూల్, నంద్యాల, పార్లమెంట్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా పి.రామసుబ్బారెడ్డి, కడప, రాజంపేట పార్లమెంట్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా కె.సురేష్‌బాబు, ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్‌గా గుడివాడ అమర్‌నాథ్, విజయవాడ నగర పార్టీ అధ్యక్షుడుగా మల్లాది విష్ణును నియమిస్తూ పార్టీ ఆదేశాలు జారీ చేసింది.

# శ్రీకాళహస్తిలో రికార్డు స్థాయిలో అభిషేకాలు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. 25 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. రికార్డు స్థాయిలో అభిషేకాలు జరిగాయి. అలాగే రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. పంచభూత లింగాల్లో వాయు లింగే శ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తు తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో ఆదివారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా ఉంటుంది,ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందనే నమ్మకంతో శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాట తొక్కిసలాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఎఇఒ ధనపాల్ సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్‌అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు. దాంతో భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకున్నారు. ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగు మాడా వీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే అధికారులు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**రికార్డు స్థాయిలో దర్శనాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం రికార్డు స్థాయిలో దర్శనాలు జరిగాయి. రూ.200 దర్శనం టిక్కెట్లు 1472, ప్రత్యేకదర్శన టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు 3595 మంది ఉన్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5వేలు అభిషేకాలు 83, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 40 జరిగినట్లు ప్రకటించారు. వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేసారు.

# దమ్మున్న నేత లోకేష్ - రాబోయే ప్రభుత్వంలో కీలకపాత్ర

## -టెక్కలి 'శంఖారావం'లో అచ్చెన్నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి రాబోయే సంవత్సరాలు నాయకత్వం వహించగల దమ్మున్న నేత నారా లోకేష్ అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి టెక్కలిలో నారా లోకేష్ శంఖారావం సభలో అచ్చెన్నాయుడు మాట్లాడారు.. ఒక్కఫోన్ కాల్‌తో వేలమంది కార్యకర్తలు శంఖారావంలో పాల్గొందుకు తరలివచ్చారన్నారు.. నా చివరి శ్వాస వరకు టెక్కలి ప్రజలకు, ప్రజాసేవకే అంకితమవుతానని తెలిపారు.. ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన టెక్కలికి, నేను ఎమ్మెల్యే కావటం, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడ్ని కావటం నా అదృష్టమన్నారు.. మీ అందరి సహకారంతో 5 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, అధికారమంటే ప్రజలకు సేవచేయటం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవటం అని భావించానని అన్నారు.. చీమకు కూడ హాని తలపెట్టకుండా సేవలందించానని అన్నారు.. ఎంతో మంది ముఖ్య మంత్రులను, మంత్రులను చూశానని, 2019లో ఎపి ప్రజలు దగా పడ్డారన్నారు. ఒక్క అవకాశం పేరుతో ఒక దుర్మార్గుడిని రాష్ట్ర ప్రజలుసిఎంను చేశారన్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలు చేసిన తప్పిదమే అన్నారు.. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షలకోట్లు దోచి, 16 నెలలు జైలులో ఉన్న దొంగకు ఓటేయటం ప్రజలు చేసిన తప్పే అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. మన పార్టీ లేకుండా చేయాలని తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేశారని, జైలులో పెడితే పారిపోతామనుకున్నారని అన్నారు. తెలుగుదేశం గాలికి పుట్టలేదని, పేదల ఆకలి కేకలనుంచి పుట్టిన పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో 175 స్థానాలను రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుస్తుందన్నారు. పులివెందులలో కూడ టిడిపి జెండా ఎగురవేస్తామన్నారు.. అయిదేళ్ల రాష్ట్రానికి అన్యాయం చేసిన వాడికి ఏ విధంగా ప్రజలు ఓట్లు వేస్తారని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సిఎం జగన్ బటన్ నొక్కి 2.5లక్షల కోట్లు పేదలకు ఇచ్చానంటున్నా రన్నారు.. అప్పుతెచ్చిన 12 లక్షల కోట్లను ఏంచేశారంటూ ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతానని భావించి, నేను పేదవాడినంటూ కొత్తరాగం అందుకున్నారన్నారు. రాజధాని అంటే ఉత్తరాంధ్ర ప్రజలు మరోమారు మోసపోయి ఓట్లు వేస్తారని జగన్ అనుకుంటున్నారన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌కు కర్రుకాల్చి వాతపెట్టారన్నారు.

# నిరుద్యోగులు జగన్ సర్కార్‌ను ఇంటికి సాగనంపుతారు : ఎఐవైఎఫ్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరుతూ ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది.

మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరుతూ ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. విజయవాడ సీపీ కార్యాలయం నుంచి సీఎం క్యాంపు కార్యాలయానికి బయలుదేరిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నేతలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ పోస్టుల సంఖ్య 23 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న కమిషనర్ అరుణ

# చిత్తూరులో పిచ్చికుక్క స్వైరవిహారం

## - తోటపాళ్యంలో 48 మందిని కరచిన శునకం

**చిత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** చిత్తూరు నగరం తోటపాళ్యంలో ఆదివారం ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ఈ ప్రాంతంలో వీధుల్లో వెళ్తున్న వారిని, స్థానికులను పిచ్చికుక్క భయభ్రాంతులను చేసింది. ఒక్కసారిగా దొరికిన వారిని దొరికినట్లు కరుస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలు ఆ పిచ్చికుక్కకు పూర్తిగా భయపడ్డారు. సుమారు 50 మంది వరకు కరవడంతో కుక్క కరచిన బాధితులు చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికిలో ఇంజెక్షన్లు వేయించుకోవడం కోసం క్యూ కట్టారు. విషయం తెలిసిన మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే తోటపాళ్యంలో ప్రజలపై స్వైర విహారం చేస్తున్న పిచ్చి కుక్కను సత్వరం పట్టుకోవాలని కమీషనర్ డాక్టర్ జె.అరుణ ఆదేశించడంతో రంగంలోకి దిగిన పబ్లిక్ హెల్త్ అధికారులు, సిబ్బంది ఆ పిచ్చికుక్కను పట్టుకొన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో వీధి కుక్కలను సైతం పట్టుకొని దూర ప్రాంతాల్లో వదలిపెట్టాలని హెల్త్ విభాగం అధికారులను ఆదేశించారు.

# అన్ని పార్టీలూ బిజెపికి దాసోహం
# ఆర్ ఎస్ ఎస్ కబంధ హస్తాల్లో బిజెపి

## దేశం ప్రమాదకర స్థితిలో ఉంది
## విశాఖ నుంచి పోటీకి రెడీ
## మీట్ ది ప్రెస్‌లో డాక్టర్ కె ఎ పాల్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** అన్నా రాజకీయ పార్టీలు కేంద్రాల్లో ఉన్న బిజెపికి దాసోహం అవుతున్నాయని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే ఏ పాల్ విమర్శించారు. ఆర్ఎస్ఎస్ దేశానికి అతిపెద్ద ప్రమాదకరిగా మారిందని, బిజెపి, ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల్లో దేశం ప్రమాదకరమైన స్థితిలో ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడ ఏపీయూడబ్ల్యూజే భవన్‌లో ఆదివారం డాక్టర్ కే ఏ పాల్ తో మీట్ ది ప్రెస్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైజరైన డాక్టర్ కే ఏ పాల్ మాట్లాడుతూ దేశం ప్రమాదకరమైన స్థితిలో ఉందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శాంతి దూతగా ఉన్న నేను దేశాలు వదిలి తెలుగు రాష్ట్రాల్లో ఎందుకు తిరుగుతున్నాను అనేదానిపై రకరకాల ఊహాగానాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాశాంతి పార్టీని స్థాపించటం దేశాన్ని ఆంధ్రప్రదేశ్ను శాంతియుతంగా అభివృద్ధి పథంలో పయనింపజేయటానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. డాక్టర్లు ఐఏఎస్, ఐపీఎస్ ఎంతోమంది సీనియర్లు ప్రజాశాంతి పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. 54శాతం ఓటు బ్యాంకు ఉన్న పార్టీగా ప్రజాశాంతి పార్టీ నిలిచిందని తెలిపారు. మోడీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఏ కులం వారైనా పేద బడుగు వర్గాల ప్రజల కోసం పోరాటం చేసినట్లు ఆయన కొనియాడారు. ఎనీఆర్కు ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. స్వర్గీయ బాలయోగిని కుట్రజేసి చంపేశారని పివి నరసింహారావు గారి అంత్య క్రియల్లో పాల్గొని ఆయనకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదించినట్లు ఆయన గుర్తు చేశారు. మోడీని ఢీ కొట్టి నాయకులు ఎవరూ లేదని, ఇతరులను నేను విమర్శించలేదని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఎందుకు వీటిపైన మాట్లాడటం లేదని, పవన్ కళ్యాణ్ చిరంజీవి కలిసి పెట్టిన పార్టీ ఏమైంది అని ఆయన ప్రశ్నించారు. ప్రజా రాజ్యం పార్టీని స్థాపించటం దాన్ని కాంగ్రెసుల విలీనం చేయటం వంటివి ఎందుకు చేశారు. ఇప్పటికీ ఎవరికీ తెలియదని ఆయన అన్నారు. 20 సీట్లకు ఎందుకు అమ్ముడుపోయారని ప్రశ్నించారు తాను అధికారంలోకి వస్తే 10 లక్షల కోట్లు ఒక్క సమ్మిట్ ద్వారా తీసుకొచ్చి దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పైన చేస్తానని డాక్టర్ కే ఏ పాల్ వెల్లడించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దగ్గరకు వచ్చి ఎకనామిక్ సమ్మిట్ పెట్టమని కోరితే తాను దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కేసీఆర్ స్వస్థత పరచాలని ఆయన్ని పరామర్శించి ప్రార్థించినట్లు తెలిపారు. అటు దేశం ఇటు రాష్ట్రాలు అప్పుల కుప్పలో కూరుకు పోతున్నాయని ప్రతి వ్యక్తిపైన కోటి రూపాయల అప్పు ఉందని వీటిని తీర్చే సత్తా తనకే ఉందని పేర్కొన్నారు.

వార్త

మనిషి ఎలా మరణించాడన్నది కాదు,
ఎలా జీవించాడన్నది ముఖ్యం.

-వాల్టర్‌స్కాట్

# రగులుతున్న 'ఐరోపా' ఖండం

ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టంగా ఉన్న దేశాల్లో భావప్రకటనా స్వేచ్ఛకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. అలాగే అభివృద్ధిచెందిన దేశాల్లో కూడా కొన్నింట మనకు ఈ స్ఫూర్తి దర్శనమిస్తుంది. ఎక్కువ శాతం యూరోపియన్ దేశాలు మాకు సమస్యలే లేవన్నట్లు వ్యవహరిస్తాయి. ప్రపంచంలోని ఇతర దేశాలకు అభివృద్ధిపరంగా దిశానిర్దేశం చేస్తాయి. అలాంటి 27 దేశాల కూటమిలో ఇప్పుడు నిరసనలు, ఆందోళనలు పెరుగుతున్నాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఉక్రెయిన్, రష్యాదాడి మినహాయిస్తే ఈదేశాల్లో కొంత శాంతి సామరస్య వాతావరణం ఉంటుంది. అలాంటిది ఇప్పుడు రైతాంగం మొత్తం వీధుల్లోకి వచ్చారు. యూరోపియన్ కూటమి అనుసరిస్తున్న పర్యావరణ, ఇతర విధానాలు తమకు ఆర్థికభారం పెంచుతున్నాయంటూ రైతులు ట్రాక్టర్లతో నిరసనప్రదర్శనలు చేపట్టారు. ఈయూ విధానాల వల్ల తాము పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రాకపోగా నిర్వహణ వ్యయం మరింత భారం అవుతున్నదని ఈ రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రత్యేకించి స్పెయిన్, పోలాండ్ దేశాల్లో ఎక్కడ చూసినా ఇప్పుడు ట్రాక్టర్లతో నిరసనప్రదర్శనలు పెరిగిపోయాయి. ఉత్పత్తి వ్యయం పెంచే విధానాలు మాకు వద్దని, లాభాలే లేకుండా ప్రస్తుత విధానాలున్నాయని, ఇక ఐరోపాయేతర దేశాలనుంచి అనవసర పోటీని ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ దేశాలు వాదిస్తున్నాయి. ఇటీవల కొన్ని వారాలనుంచే ఈయూలోని సభ్యదేశాలు పర్యావరణ పరంగాను, ఇతరత్రా వ్యవసాయరంగంలో పలు ఆంక్షలతో కూడిన విధానాలు అమలుకు తెచ్చారు. వీటివల్ల తమకు ఆర్థికభారం తప్ప ప్రయోజనం లేదని రైతులు, రైతుసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం ఐరోపా కూటమి అమలు చేసే విధానాల వల్ల ఇతర దేశాల దిగుమతుల కంటే కూడా స్వదేశీ ఉత్పత్తులు భారం అవుతాయని అందువల్ల ఈ విధానాలు ఐరోపాయేతర దేశాలకు మేలుచేస్తున్నట్లుగా ఉందని రైతు కమిటీలు ఆరోపిస్తున్నాయి. యుద్ధంతో రక్తమోడుతున్న ఉక్రెయిన్ నుంచి ఇప్పుడు కారుచౌకగా పాలు, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకుని గోదాముల్లో భద్రపరిచారని పోలాండ్ రైతులు ఆరోపిస్తున్నారు. ఉక్రెయిన్ ఆహార ఉత్పత్తులన్నీ స్పెయిన్,పోలాండ్ దేశాల గోదాముల్లో ఉంటే తమ దేశీయ ఉత్పత్తులకు ధరలు ఎలా పెరుగుతాయని అందువల్లనే ధరలు 40శాతానికి పైగా తగ్గిపోయాయని పోలాండ్ రైతులు ఆరోపిస్తున్నారు. పోలాండ్ చక్కెర, పాలు, మాంసం ఇతర ఉత్పత్తులకు ఇప్పుడు బహిరంగ మార్కెట్‌లో అత్యంత తక్కువ ధరలు పలుకుతున్నట్లు వారు వాపోతున్నారు. యూరోపియన్ యూనియన్ దేశాలు ఇటీవలి కాలంలోనే రసాయనాల వినియోగంపై ఆంక్షలు మరింత కఠినంచేసింది. కర్బన ఉద్గారాలను తక్కువ చేయాలని జారీ అయిన ఆదేశాలు ఉత్పత్తి, తద్వారా ఆదాయవనరులను కూడా తగ్గిస్తున్నట్లు రైతులు, రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ రెండుదేశాల్లోను గడచిన వారం రోజులుగా రైతులు ఈ విధానాలకు వెంటనే స్వస్తిచెప్పాలని లేనిపక్షంలో నిరవధిక ఆందోళనలు తప్పవని హెచ్చరికలు చేస్తున్నారు. అదే స్పెయిన్‌లో అయితే ఆందోళన నిర్వహిస్తున్న రైతు సంఘాలు ప్రధాని పెడ్రోశాంచెజ్ నివాసాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చాయి. మరో పదిరోజులవరకూ ఈ నిరసన ప్రదర్శనలను ఇలాగే కొనసాగిస్తామని అల్టిమేటమ్ ఇచ్చాయి. ఇప్పటికే యూరోపియన్ దేశాల్లో ద్రవ్యోల్బణం పెరుగుతూపోతోంది. రొమేనియా, చెక్‌రిపబ్లిక్, బ్రిటన్ జర్మనీ దేశాల్లో నిత్యావసరాల ధరల పెరుగుదలపట్ల తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. యూరోప్‌లోని అన్ని దేశాల్లోను ఇంచుమించుగా ద్రవ్యోల్బణం పెరిగిపోతోందన్న వాదన ఉంది. వీటివల్లనే ఒకప్పుడు బ్రిటన్‌లో ప్రధానిపదవికి లిజ్‌ట్రస్ రాజీనామా కూడాచేయాల్సి వచ్చింది. వీటన్నింటికీ మూలకారణం ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రేనని చెప్పకతప్పదు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వల్లనే తమకు విద్యుత్ బిల్లులు, ఇంధన బిల్లులు, ఆహార ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగిపోయాయని కొన్ని దేశాలు ఇప్పటికీ ధ్వజమెత్తుతున్నాయి. ఐరోపా కూటమి ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచి ఆయుధాలు సరఫరా చేయడంవల్లనే చౌకగా లభించే రష్యా చమురు, గ్యాస్‌లు అందకుండా పోయాయని కొన్నిదేశాల్లో పాలకులే నిరసన తెలుపుతున్నారు. 19 దేశాల్లో ద్రవ్యోల్బణం 9.9శాతానికి చేరింది. అగ్రరాజ్యం ఫ్రాన్స్‌లో అయితే6.2శాతంగాఉంది. రొమేనియాలో కూడా ఇంధనం, విద్యుత్, ఆహార ఉత్పత్తుల ధరలు పెరిగిపోవడంపై ఇప్పటికే నిరసనలు మొదలుపెట్టారు. దీనివల్ల లక్షలాది ప్రజలు మళ్లీ పేదరికంలోకే వెళ్లిపోతారన్నది వారి వాదనగా ఉంది. ప్రజలు తాము ఇష్టపడిన ఉత్పత్తులు కొనుగోలు చేసుకునే పరిస్థితులు ఐరోపా కూటమిలో ఎక్కడా లేవు. ప్రస్తుతం కూటమి అమలుచేసే పర్యావరణ కఠిన విధానాలు రైతాంగానికి ఎంతమాత్రం అమలుసాధ్యం కాదని అందువల్లనే వీటిని తక్షణమే ఉపసంహరించి వాటిస్థానంలో రైతుకు గిట్టుబాటుధరలు, ఆహార ఉత్పత్తులకు అనువైన మార్కెట్లను కల్పించాలన్న డిమాండ్లు తెరపైకి వచ్చాయి. ఆచరణ సాధ్యంకాని విధానాలతో వ్యవసాయాన్ని కుంటుపరుస్తున్నారన్న వాదనలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. కార్పొరేట్లు, పారిశ్రామిక రంగానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే యూరోపియన్ అగ్రరాజ్యాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యంచేస్తే ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఇప్పటికీ తెలుసుకోలేకపోతున్నాయి. నిత్యావసర వస్తువులను సైతం దిగుమతి చేసుకునేందుకే ఆసక్తి చూపిస్తే ఇక భవిష్యత్తులో ఆదేశాల్లో ఆహార ఉత్పత్తులపైనా మరో ఉద్యమం నడిచినా ఆశ్చర్యపోనవసరంలేదు.

ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మాగాంధీ

గత చరిత్రను స్మరించడం అంటే ప్రస్తుతపు చరిత్రను మరవకుండా ఉండటానికే.



అంబేద్కర్

# ప్రజావాక్కు



### భగవద్గీతపైనే ప్రమాణం చేయాలి

హిందువుల పవిత్ర గ్రంథం 'భగవద్గీతపై ప్రమాణం కేవలం కోర్టులలోనే ఉపయోగిస్తున్నారు. 'భగవద్గీత'పై ప్రమాణం చేసి అంతా నిజమే చెబుతా, అబద్ధం చెప్పను అని ప్రమాణం చేస్తారు. ప్రమాణం అయితేచేయిస్తారుకాని నేరస్తులు చెప్పే దానికి పొంతన ఉండదు. ఏదో ఉబుసుకోక చేయిస్తున్నారు అనే తలంపు ఉంది. అంటే భగవద్గీతపై ప్రమాణం ఒక ప్రామాణికమైంది. ఎంత కరుడు గట్టిన నేరస్తుడు అయినా భగవద్గీతను చూసి నిజమే చెబుతాడు అని తలంచి ప్రమాణం చేయిస్తుంటారు. నిజం నిక్కచ్చిగా చెప్పినప్పుడే భగవద్గీతకు విలువ. అవినీతి జాడ్యం పోవాలంటే నాయకులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, హిందువుల ప్రామాణిక గ్రంథం అత్యంత విలువైన భగవద్గీతపై ప్రమాణం చేయించాలి.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### మేడారంలో సౌకర్యాలు కల్పించాలి

ఆసియాలోనే పేరుపొందిన అతిపెద్ద గిరిజన సారలమ్మ జాతరకు దేశ నలుమూలల నుంచిభక్తులు దర్శించుకోవడానికి వస్తారు. వారికి తగిన ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాల్సి ఉంటుంది. అక్కడ నిత్యవసరమైన మంచినీరు, భక్తులువంటచేసుకొని తినడానికిగుడారాలు, పార్కింగ్, ప్రాథమిక వైద్యశిబిరాలు, వచ్చివెళ్లే వారికి అర్థమయ్యే విధంగా సూచిక బోర్డులువంటి ఏర్పాట్లుచేసి ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందితో పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తూ ప్రశాంతమైన వాతావరణంలో మేడారం పండుగ జరిగేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

### బోగస్ ఓట్లు తొలగించాలి

రాష్ట్రంలో బోగస్‌ఓట్లు ఎక్కువగా ఉంటున్నాయి. దీనివల్ల మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశంలేకుండా పోతుంది. మరణించినవారి ఓట్లను తొలగించాలి. ఒకే వ్యక్తికి రెండు చోట్ల అంటే స్వగ్రామంలో, వలస వెళ్లి పనిచేసే చోట ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. అలాగే మహిళలు పెళ్లి అయిన తరువాత ఇటు అత్తవారి ఊరిలో, అటు కన్నవారి ఊరిలో ఓటుహక్కు కలిగి ఉంటున్నారు. వీటిని తొలగించాలి. ప్రలోభాలకు ఆశపడి రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-టి.రమణారావు, విజయనగరం జిల్లా

### తొలి వెలుగు భారత రత్నం పివి

దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న 1954 నుంచి అందచేస్తున్నారు. ఈ యేదాది ఐదుగురికి కేంద్రం భారత రత్న ప్రకటించింది. తాజాగా మాజీ ప్రధానులు పివి నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్, భారత హరిత పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్‌లకు ఈ పురస్కారాలు ప్రకటించారు. వీరితో కలిసి మొత్తం 53మందిని భారతరత్న పురస్కారాలకు ఎంపిక చేశారు. దేశంలో ఆర్థికసంస్కరణల రూపశిల్పి, మన తెలుగు తేజం పివి భారతరత్నకు ఎంపికైన తొలి వెలుగు వారు కావడం విశేషం. క్లిష్టపరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి ఆర్థికరంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చారు. బహుముఖ ప్రజ్ఞాశాలిపివి నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించడం ప్రతి తెలుగు వారికి గర్వకారణం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వ్యవసాయ ప్రణాళిక అవసరం

దేశానికి వ్యవసాయ ప్రణాళిక అవసరం అనిపిస్తుంది. పంటల మార్పిడి కూడా అవసరం. ఎందుకంటే దక్షిణాది రాష్ట్రాలు ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు వరిని ఎక్కువగా పండిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో గోధుమ జొన్న లాంటి పంటలే ఎక్కువగా పండిస్తున్న ఈ తరుణంలో వ్యవసాయం నిపుణులతోను రైతు సంఘాల సభ్యులతో వ్యవసాయ ఆర్థికవేత్తలతో ఒక కమిటీ వేసి ఆ పంటల ప్రణాళిక అమలు చేయాలి. వందనశివ, దేవేందర్‌శర్మ లాంటి ప్రముఖులతో ఒక సలహా సంఘం ఏర్పాటు చేయాలి. జిల్లా మండల గ్రామాల స్థాయిలో వ్యవసాయ ప్రణాళిక వికేంద్రీకరణ చేపట్టి ఏ ప్రాంతంలో ఏపంటలు పండుతాయి. ఏపంటలు రైతులకు ఆర్థికంగా బలో పేతం చేయడంలో ఉన్నాయో తెలుసుకొని రైతులను కూడా భాగస్వామ్యం చేయాలి.

–భారత అవినాష్, జనగామ

### ఆహారోత్పత్తులను పెంచాలి

రెండేళ్ల క్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది. అయితే ఇటువంటివి వందేళ్లకోసారి అవకాశం ఉంటుంది. దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజురోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తి తక్కువ ఉన్న ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పిత్తి చేసి కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు.

-యం.శంకర్, తిరువూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం

*దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలలో ఒకటైన కాంగ్రెస్‌పార్టీ కులగణనపై స్పష్టమైన వైఖరిని వెల్లడి చేస్తూ మేము కేంద్రంలో అధికారంలోకివస్తే కులగణన చేపడతామనే హామీ ఇస్తున్న సందర్భంలో అధికార భారతీయ జనతాపార్టీ కూడా కులగణన పట్ల 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే తనవైఖరి స్పష్టంచేయాల్సిన అవసరంఉంది. మెజారిటీ ప్రజల ప్రయోజనాలు కాపాడకుండా వారి ఆర్థిక సామాజిక సమానత్వం కోసం కృషి చేయకుండా ప్రభుత్వ లక్ష్యమైన వికసిత్ భారత్ లక్ష్యాన్ని 2047నాటికి ప్రభుత్వం ఎలా చేరుకుంటుంది. కులగణన మెజార్టీ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్ష.ఆ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మెజార్టీప్రజల ప్రయోజనాలు నెరవేర్చకుండా ఆకాంక్షలను గుర్తించకుండా ప్రపంచంలో మూడవఅతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగినా ఉపయోగంఉండదు.భారత్ సంపన్న భారత్‌గానే కాకుండా సంక్షేమ భారత్‌గా ఎదగాలనేదే ప్రజల ఆకాంక్ష.*



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశం లాంటి అతిపెద్ద జనాభా గల ప్రజాస్వామిక దేశంలో ఆర్థిక సామాజిక న్యాయం కోసం జనగణలో భాగంగా కులగణన కూడా చేపట్టాలని దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. కానీ కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా కుల ఆధారిత జనగణన చేయడానికి ముందుకు రాకపోవడం వలన వెనుకబడిన తరగతులకు అన్యాయం జరిగిందనే భావన వ్యక్తం అవుతుంది. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుంచి 1931 వరకు ఆరు పర్యాయాలు జరిగిన జనాభా లెక్కల సేకరణలో కుల ఆధారిత జనగణన జరిగింది. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుండి 2011 వరకు 7 పర్యాయాలు జరిగిన జనాభా లెక్కలసేకరణలో మాత్రం కేంద్రంలోని ఏప్రభుత్వం కుల ఆధారిత జనగణన చేయడానికి ముందుకు రాలేదు. కుల ఆధారిత జనగణన ద్వారానే తమ దశాబ్దాల వెనుకబాటుతనం నుండి బయటపడతామని భావిస్తున్న వెనుకబడిన తరగతులు దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులఆధారిత జనగణన జరగాలనే డిమాండ్‌ని ముందుకు తెస్తున్నాయి. 1948 భారత జనాభా గణాంకాల చట్టం ప్రకారంగా జనగణన చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. 1953లో ఏర్పాటైన మొదటి జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ కాకా కలేల్కర్ 1961కి ముందే కుల ఆధారిత జనగణన చేయాలని తన నివేదికలో సూచించారు. 1978లో ఏర్పాటు అయిన మండల కమిషన్ రిపోర్టు కూడా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమం కోసం కులగణన చేయాలనే సూచన చేసింది. కానీ కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా జనగణనలో కుల ఆధారిత జనగణన జరగలేదనేది వాస్తవం. గత కొంతకాలంగా దేశంలో కులగణన జరగాలనే డిమాండ్ వెనుకబడిన తరగతుల నుండి వస్తున్న నేపథ్యంలో దేశంలో సోషలిస్ట్ భావజాలానికి సోషల్ జస్టిస్‌కి కేంద్రస్థానమైన బీహార్‌లో రాష్ట్ర ప్రభుత్వం బిహారి జాతి ఆధారిత జనగణన పేరుతో కుల గణన చేయడం వలన దేశంలో బీహార్ ఒక రోల్‌మోడల్‌గా నిలబడింది. బీహార్‌లో జరిగిన కులగణన స్ఫూర్తితో ఒడిశా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కుల గణన చేయాలనే నిర్ణయం తీసుకున్నాయి. బీహార్‌లో జరిగిన కులగణన అనేక ప్రశ్నలకు సమాధానం చెబుతుంది. అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందనడంలో సందేహంలేదు. బీహార్‌లో కులగణన జరగకుండా అనేక రూపాల్లో అడ్డుపడినా అన్ని అవాంతరాలను అడ్డంకులను అధిగమించి కులగణన చేయడం కులగణనికి వ్యతిరేకంగా ఉన్న వారికి చెంపపెట్టుగానే భావించాలి. భారతదేశ జనణనలో కొన్ని కులాల గణనచేసి మెజార్టీ కులాలైన వెనుకబడిన తరగతుల కులగణన చేయకపోవడం అన్యాయం అనే విషయాన్ని మరుగునపెట్టి కులగణన చేయడం వలన సమాజాన్ని దేశాన్ని కులాలవారీగా విడగొడతారా అనేవాదన తెరపైకి తెస్తూ కులగణనకి అడ్డుపడటం వాంఛనీయంకాదు. కులగణన ఆధారంగా వెనుకబాటుతనాన్ని గుర్తించవచ్చుఅని సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పుచెప్పిన నేపథ్యంలో కులగణన చేయకుండా వెనుకబాటుతనాన్ని ప్రభుత్వాలు ఎలా నిర్ధారించ



గలుగుతాయి. సామాజిక ఆర్థిక అసమానతలు విస్తృతంగా ఉన్న మనలాంటి దేశంలో సామాజిక ఆర్థిక న్యాయం కుల గణన ద్వారానే సాధ్యమవుతుందనే విషయాన్ని విస్మరించకూడదు. భారతదేశం లాంటి దేశాలలో కులాన్ని వేరు చేసి చూడటం సాధ్యంకానీ పరిస్థితుల్లో కులం ఆధారంగా వెనుకబాటుతనాన్ని గుర్తించటాన్ని అభ్యంతర పెట్టలేం. ఒకవేళ అలాంటి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటే మెజార్టీ కులాలకు అన్యాయం జరగక మానదు. 77సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇదే జరిగిందనే విషయాన్ని మర్చిపోకూడదు. మెరుగైన ప్రభుత్వ విధానాల రూపకల్పనకి రిజర్వేషన్లను మరింత హేతుబద్ధంగా అమలు చేయడానికి సంక్షేమ పథకాల రూపకల్పనకి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరటానికి పేదలను గుర్తించడానికి అసమానతల స్థాయిని తెలుసుకోవడానికి బడ్జెట్‌లో నిధులను కేటాయించడానికి వనరుల పంపిణీకి, వివిధవర్గాల సామాజిక ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి, కులగణన ఒక ఆధారంగా పనిచేస్తుందనటంలో సందేహంలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 77సంవత్సర కాలంలో లక్షలకోట్ల రూపాయల బడ్జెట్ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు, లబ్ధిదారులకు చేరకపోవడానికి ప్రభుత్వవిధానాలు లక్ష్యాలను చేరుకోకపోవడానికి కారణం ప్రభుత్వాలు కులగణనచేపట్టక పోవడమే అని గుర్తించాలి. బీహార్‌లో కులగణన తరువాత ప్రస్తుతం అమలులో ఉన్న 50 శాతం రిజర్వేషన్లను 65 శాతానికి ఒబిసిల రిజర్వేషన్లు 33శాతం నుండి 43 శాతానికి పెంచాలని తీసుకున్న నిర్ణయానికి కులగణనే ఆధారం. అలాగే బీహార్‌లో 34 శాతం జనాభా నెలసరి సంపాదన ఆరువేల రూపాయల కంటే తక్కువ. రోజుకి రెండువేలకంటే తక్కువ కాబట్టి ఈ కులగణన ఆధారంగా ప్రభుత్వం తన విధానాలను రూపొందించుకోవడానికి పేదల పక్షాన నిర్ణయాలు తీసుకోవడానికి ఏకులం ఆర్థికస్థాయి ఎంత అసమానతల తీవ్రత ఏస్థాయిలో ఉందో గుర్తించడానికి నిర్ణయాలు తీసుకోవడానికి బీహార్‌లో కులగణన సహాయపడుతుందిఅని నిరూపితమైంది. కేంద్ర ప్రభుత్వం 2017లో నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ రిపోర్టు ప్రకారంగా దేశంలో2633 ఒబిసి కులాలు ఉంటే 37శాతం కులాలకు ఏ విధమైన ప్రయోజనాలు దక్కలేదని 97శాతం ఉద్యోగాలు కేవలం 25 శాతం కులాలకు దక్కాయని చెప్పటం అసమానతల స్థాయిని తెలియచేస్తుంది. మండల్ కమిషన్ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వ విద్యా, ఉద్యోగాలలో ఒబిసిలకి అమలులోకి వచ్చిన27శాతం రిజర్వేషన్లు కూడా పూర్తిగా అమలు చేయకపోవడం వలన చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడం వలన దేశంలోని మెజార్టీప్రజలైన వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుంది. కాకా కలేల్కర్ కమిషన్ మండల్ కమిషన్ జస్టిస్ రోహిణి కమిషన్ సిఫారసులు అమలులోకి వచ్చినప్పుడు కులగణన జరిగినప్పుడు వెనుకబడినవర్గాలుఆర్థిక, సామాజిక న్యాయంవైపు అడుగులు వేసే అవకాశం ఉంది. విద్య, ఉద్యోగ అవకాశాలలో సంపదలో వెనుకబడిన వర్గాలు ఏస్థాయిలో ఉన్నారో తెలుసుకునే హక్కువారికి ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాల్సిన అవసరం ఉంది. దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలలో ఒకటైన కాంగ్రెస్‌పార్టీ కులగణనపై స్పష్టమైన వైఖరిని వెల్లడి చేస్తూ మేము కేంద్రంలో అధికారంలోకివస్తే కులగణన చేపడతామనే హామీ ఇస్తున్న సందర్భంలో అధికార భారతీయ జనతాపార్టీ కూడా కులగణన పట్ల 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే తనవైఖరి స్పష్టంచేయాల్సిన అవసరంఉంది. మెజారిటీ ప్రజల ప్రయోజనాలు కాపాడకుండా వారి ఆర్థిక సామాజిక సమానత్వం కోసం కృషి చేయకుండా ప్రభుత్వ లక్ష్యమైన వికసిత్ భారత్ లక్ష్యాన్ని 2047నాటికి ప్రభుత్వం ఎలా చేరుకుంటుంది. కులగణన మెజార్టీ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్ష.ఆ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మెజార్టీప్రజల ప్రయోజనాలు నెరవేర్చకుండా ఆకాంక్షలను గుర్తించకుండా ప్రపంచంలో మూడవఅతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగినా ఉపయోగంఉండదు.భారత్ సంపన్న భారత్‌గానే కాకుండా సంక్షేమ భారత్‌గా ఎదగాలనేదే ప్రజల ఆకాంక్ష. ●

# పద్మాలు, రత్నాల వెనుక సరికొత్త పద్మవ్యూహం?

ఐ.ప్రసాద రావు

భారతదేశంలో అత్యున్నత పురస్కారం భారతరత్న అని మన అందరికీ తెలిసిందే. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకే సంవత్సరంలో ఈ 2024లో అత్యధికంగా, కొన్ని రోజుల గడువులోనే వివిధ వ్యక్తులకు ఐదు భారత రత్న అవార్డులు ప్రకటించడం వెనుక రాజకీయ అంశాలు ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీఠాకూర్, బిజెపి అగ్రనేత అద్వానీ, మాజీ ప్రధానులు పివి నరసింహారావు, చరణ్‌సింగ్, ప్రముఖ శాస్త్రవేత్త యమ్.ఎస్. స్వామినాథన్‌కు యుద్ధ ప్రాతిపదికన ఈ అవార్డును ప్రకటించడం చూస్తుంటే, రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసమే అన్నట్టు కనపడుతుంది. ఇప్పటికే మోడీ రాబోయే ఎన్నికల్లో యన్.డి.ఏ కూటమికి 400 స్థానాలు, ఒక్క బిజెపికే 340 సీటు గెలుస్తాం అని ప్రకటించారు. దీనికి అనుగుణంగా బిజెపి వెనుకబడిన వివిధ రాష్ట్రాల్లో బిజెపి ఓట్లు సంపాదించే ఉద్దేశ్యంతో హడావుడిగా ఈ అవార్డులు ప్రకటించడం కనపడుతుంది అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇన్నాళ్లు లేని ప్రేమ, అనగా ఈ తొమ్మిది సంవత్సరాలుగా పాలిస్తున్న పాలకులకు ఒక్కసారిగా ఇటువంటి ప్రముఖ వ్యక్తులకు భారత రత్న ప్రకటించిన వైనం చూస్తుంటే రాజకీయ లబ్ధిగా కనపడుతుంది తప్ప వాస్తవం వారి సేవలు, ప్రతిభ గుర్తించి ఇచ్చినట్లు కనపడట లేదు. అలాగే పద్మ అవార్డులను ప్రకటించడంలో కూడా ఈ ద్వంద్వవైఖరి కనపడుతుంది. ముఖ్యంగా సెలబ్రిటీలను ఆకర్షించడానికి, వారు వేరే పార్టీలవైపు పయనించకుండా ఉండటానికి ఈ అవార్డులతో ముకుతాడు వేసినట్లు అయింది. ప్రస్తుత కేంద్ర పాలకులు చాలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే అయోధ్యలో రామాలయ నిర్మాణంతో ఉత్తర భారతదేశంలో తమవైపు ఓట్లు సీట్లు ఒడిసి



పట్టుకునే ప్రయత్నాల్లో సఫలీకృతం అయినట్లు కనిపిస్తోంది. వాస్తవానికి ఇటీవల భారతరత్న ప్రకటించిన వారు అందరూ వారి వారి రంగాల్లో విశేష ప్రతిభ కనపరిచేవారే. మామూలు సమయాల్లో వీరు చేసిన సేవలు అభినందిస్తూ సామర్థ్యాన్ని గుర్తిస్తూ భారతరత్న అవార్డును ప్రకటిస్తే మరెంతో ఉన్నతంగా ఉండేది. కానీ ఎన్నికలకు కేవలం కొన్ని రోజుల గడువు ముందు ప్రకటించడం ఎన్నికల ఎత్తుగడగా కనపడుతుంది. ముఖ్యంగా బిజెపి వెనుకబడిన రాష్ట్రాల్లో వారికే ఈ అత్యున్నత పురస్కారం ప్రకటించడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వ మూడోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతోనే దేశంలో పలువురి ప్రముఖులకు భారతరత్న, పద్మ, పురస్కారాలు ప్రకటించడం జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలా అన్ని వర్గాల వారిని, పలు రాష్ట్రాలను ఆకర్షించే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ భారతరత్న, పద్మ, పురస్కారాలు అందుకున్న, పొందిన వారు వారి సేవలకు, ప్రతిభకు ఈ అవార్డులు ద్వారా పట్టం కట్టడం సమంజసమే. కానీ భవిష్యత్తులో అధికారం కోసం అందరి మన్ననలు పొందాలని ఉద్దేశ్యంతో ఇప్పుడే ఈ పురస్కారాలు ప్రకటించడంపైనే చర్చ జరుగుతోంది. ఏదిఏమైనా ఓటరు మహాశయులు అందరూ మన రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్యసమర యోధులు ఆశించిన ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద ఫెడరల్ ఆశయాలు సాధనకై పాటుపడుతున్న పార్టీలకు, నాయకులకు వత్తాసు పలకాలి. తాత్కాలిక ప్రయోజనాలు, స్వార్థం కోసం పనిచేసే పార్టీలను దూరంగా ఉంచాలి. కుల, మత, వర్గ, లింగ, ప్రాంత, భాషా విభజనలు పెంచి పోషించే పార్టీలను, నాయకులను రాబోయే ఎన్నికల్లో దూరంగా ఉంచాలి. హేతువాద దృక్పథంతో ముందుకు సాగాలి. ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తు భారత్‌ను ఆశాజనకంగా నిర్మించుకోవాలి. రాజ్యాంగ స్ఫూర్తికి ప్రతిరూపంగా ప్రజలు తీర్పుఉండాలని అందరంఆశిద్దాం. ●

# పేదరిక నిర్మూలనలో పాలకుల వైఫల్యం!

రామకిష్టయ్య సంగన భట్ల

హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేదిమహాత్మా గాంధీ మాట. పేదరికం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైనపని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతికోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు. వారికి విద్య, వైద్యం రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలన ఒకటి. కానీ ఆ గడువు పూర్తయే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్యరేఖకు దిగువనే ఉంటారని 2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు 'పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడం లేదు' కొందరి గుప్పిట్లోనే సంపద. దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపు వారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారిసంఖ్య 190కోట్ల నుంచి 73.5కోట్లకు తగ్గింది. 1990లో మొత్తం జనాభాలో 36శాతం మంది పేదరికంలో ఉంటే 2015 నాటికిఅది 10 శాతానికితగ్గింది. వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యాలతో నిమిత్తం లేకుండా 2030నాటికి ప్రపంచంలోని ప్రతిఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగా



వేధిస్తోంది. క్రెడిట్ న్యూస్ నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరికానికి అడ్డుకట్ట వేయడంలో దారుణవైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షలమంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమికొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి, వెలివేతల నుంచి విముక్తి కలిగించి, అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే పేదరిక నిర్మూలన దినోత్సవం నినాదం. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలో అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి సారించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత రంగ కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతర దేశాల్లో 50శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారతదేశంలో వారి సంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకేరకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలు కనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశజనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరు వాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీస ఆదాయ పథకం ఎంతోకొంత ఆసరాఇస్తుంది. ఇదే సమయంలో పేదలకు సరైన ఉపాధికల్పించడం ఎంతో ముఖ్యం. ●

# పాక్‌లో మళ్లీ సంకీర్ణమే

## జైలులో ఉన్నా ఇమ్రాన్ పార్టీదే ఎన్నికల్లో హవా



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11:** పాకిస్థాన్‌లో ఎట్టకేలకు ఓట్ల లెక్కింపుప్రక్రియ పూర్తయింది. సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాలను ఎన్నికల సంఘం ప్రకటించింది. జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పిటిఐ బలపరిచిన అభ్యర్థులు అత్యధికంగా 101 స్థానాల్లో గెలిచారు. మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్‌కు చెందినపిఎంఎల్‌ఎన్‌పార్టీ 75 స్థానాలు సాధించింది. బిలావల్ జర్దారీ భుట్టోకు చెందిన పాకిస్తాన్‌పీపుల్స్ పార్టీకి 54 సీట్లు లభించగా ఎంక్యూఎంపి పార్టీకి 17 సీట్లు వచ్చాయి. మిగిలిన స్థానాలను ఇతర పార్టీలు గెలిచాయి. ఇక్కడి జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 స్థానాలున్నాయి. ఇందులో 266 స్థానాలకు నేరుగా ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 70 స్థానాలను మైనార్టీలు, మహిళలకు కేటాయిస్తారు. ఓ స్థానంలో అభ్యర్థి చనిపోవడంతో 265 సీట్లకే ఎన్నికలునిర్వహించారు. సుదీర్ఘంగా సాగినోట్లలెక్కింపు అనంతరం 264 స్థానాల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదలచేసింది. అవకతవకల ఫిర్యాదులనేపథ్యంలో పంజాబ్ ప్రావిన్స్‌లోని ఎన్ఎ-88 సీటు ఫలితాలను నిలిపివేసింది. పంజాబ్, సింధ్, ఖైఉబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్సుల అసెంబ్లీల ఫలితాలు వెల్లడయ్యాయి. బెలూచిస్తాన్‌లోని మూడు నియోజకవర్గాల ఫలితాలు కూడా పెండింగ్‌లో ఉంచారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 265 స్థానాల్లో 133 స్థానాలు రావాలి. ఈక్రమంలోనే పిపిపితోకలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు పిఎంఎల్ఎన్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందుకు కలిసిరావాలని పిటిఐమినహా ఇతర పక్షాలకు పిఎంఎల్ఎన్ అధినేత నవాజ్ షరీఫ్ పిలుపునిచ్చారు. వాటితో చర్చించే బాధ్యతను సోదరుడు షెహబాజ్ షరీఫ్‌కు అప్పగించారు. నవాజ్‌కు అనుకూలంగా ఏకంగా సైన్యాధ్యక్షుడు ఆసీమ్‌మునీర్‌కూడా రంగంలోకి దిగారు. దేశంలోప్రజాస్వామ్య శక్తులన్నీ కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, నియంతృత్వ పాలనకు మొగ్గుచూపించకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే పాకిస్థాన్‌లో దేశవ్యాప్తంగా 40 పోలింగ్‌కేంద్రాల్లో మళ్లీ రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. 15వ తేదీ ఈ కేంద్రాల్లోరీపోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దీనితో పార్టీల సంఖ్యాబలం కూడా మారే అవకాశాలున్నాయి. కాగా పాకిస్థాన్ ఎన్నికల్లో భారీ ఎత్తున రిగ్గింగ్ జరిగిందంటూ ఆందోళనలు మిన్నంటాయి. ప్రత్యేకించి ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పిటిఐ మద్దతుదారులు ఈ ఆరోపణలను ముమ్మరం చేసారు. 24.1 కోట్ల జనాభా ఉన్న పాక్ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం, తీవ్రవాదం, ఉగ్రవాదంతో పోరాటాలు చేస్తోంది. స్థిరమైన ప్రభుత్వాలు లేని పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ సంకీర్ణ ప్రభుత్వమే అధికారంలోకి రానున్నది. మరోవైపుబ్రిటన్, ఫ్రాన్స్, యూరోపియన్ యూనియన్, అమెరికా దేశాలు పాక్‌లో జరిగిన ఎన్నికలను గుర్తించడంలేదని, ఎన్నికల్లో వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర విచారణజరిపించాలి పట్టుబట్టాయి. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని ఒత్తిడిని పెంచాయి.

## 13,14 తేదీల్లో ప్రధాని ఎమిరేట్స్ పర్యటన



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11:** ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 13,14 తేదీల్లోయునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పర్యటనకు వెళుతున్నారు. తొలిరోజున యుఎఇ అధ్యక్షుడు షేక్ మహ్మద్‌బిన్‌జాయేద్ అల్ నహ్యాన్‌తో సమావేశం అయి విస్తృత చర్చలు జరుపుతారు. అలాగే రాజధాని నగరమైన అబూదాబిలో నిర్మించిన తొలి హిందూ ఆలయాన్ని మోడీ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఉంటున్న ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడతారు. 2015నుంచి యుఎఇకి ప్రధాని ఏడోసారి పర్యటనకు వెళుతున్నారు. మోడీ అల్‌నహ్యాన్ భేటీలో ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడం బలోపేతం చేయడంపై నేతలిద్దరూ చర్చిస్తారు. ఉభయులకూ ప్రయోజనకరమైన ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై కూడా వీరు మాట్లాడుకోనున్నారు. దుబాయ్‌కేంద్రంగాజరిగే ప్రపంచ గవర్నమెంట్స్ సమ్మిట్ 2024కు గౌరవఅతిథిగా కూడా ప్రధాని హాజరయి సదస్సులో ప్రసంగిస్తారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయాన్ని ఎమిరేట్స్‌లో నిర్మించిన సంగతి తెలిసిందే. సుమారు 700 కోట్ల వ్యయంతో స్వామినారా యణ్ ట్రస్టు ఈ దేవాలయాన్ని నిర్మించారు. ఈ మందిరంలో ఏడుప్రధానమందిరాలను ఏర్పాటు చేయడం ద్వారా హిందువులకు అత్యంత ప్రీతి పాత్రమైన దేవాలయంగా ఈ మందిరాన్ని తీర్చిదిద్దారు.

## హెలికాప్టర్‌ప్రమాదంలో బ్యాంక్ సిఇఒ దుర్మరణం



**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 11:** అమెరికాలోని కాలిఫోర్నియా నెవాడా సరిహద్దుల్లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో నైజీరియాకు చెందిన అతిపెద్ద బ్యాంకు సిఇఒ సహా ఆరు గురుప్రాణాలు కోల్పోయారు. యాక్సెస్ బ్యాంకు సిఇఓ హెర్బర్ట్‌విగ్వే తన భార్య, కుమారుడు మరికొందరితో కలిసి యూరోకాప్టర్ ఈసీ 130లో మోజువా ఎడారిపై ప్రయాణిస్తుండగా శాన్‌బ్రెనార్డినో కౌంటీవదనద శుక్రవారం రాత్రి ఈప్రమాదంజరిగింది. మూడువేల అడుగులెత్తునుంచి అది కుప్పకూలడంతో అందులో ఉన్నవారు ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు. సమీపంలోని ఐ-15 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వ్యక్తులు ఈప్రమాదాన్ని గమనించి 911కు కాల్ చేసారు. ప్రమాదంపై ఎఫ్ఎఎ దర్యాప్తు చేపట్టింది. మృతుల్లో నైజీరియాకు చెందిన ఎన్జీఎక్స్‌గ్రూప్ మాజీ ఛైర్మన్ అబింబోలా. ఇదనదరు పైలట్లుకూడా ఉన్నారు. ఆఫ్రికా బ్యాంకింగ్ రంగానికి ఇదొక పెద్దషాక్ అని వరల్డ్‌ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్‌జనరల్ ఎవాలా ఎక్స్‌లో పోస్టు చేసారు. హెర్బర్ట్ విగ్వే గతంలో ఆ్యరెంటీ ట్రస్ట్‌బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌గా పనిచేసారు. నైజీరియా యాక్సెస్‌బ్యాంకు ఆఫ్రికాలోని పలుదేశాల్లో సేవలందిస్తోంది. ఇటీవలే అమెరికాలోని శాన్‌డియాగో వద్ద ఓ సైనిక హెలికాప్టర్‌కూలి ఐదుగురు మెరైన్‌కోర్ సిబ్బంది చనిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన చోటుచేసుకుంది.

## ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత కుమారుడి మృతి?



**గాజా, ఫిబ్రవరి 11:** ఇజ్రాయెల్ తాజా వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే కుమారుడు హాజెం హనియే (22) మృతి చెందినట్లు సమాచారం. వైమానిక దాడుల్లో అతడు చనిపోయాడని స్థానిక మీడియాతో పాటు ఇజ్రాయెల్ సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం అతడు కాలేజీ విద్యనభ్యసిస్తున్నాడు. దక్షిణ గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు తీవ్రం చేసిన తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. రఫాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో కనీసం 44 మంది పాలస్తీనావాసులు చనిపోయారు. ఈ నగరంలో 14 లక్షల మంది జీవిస్తున్నారని అంచనా. ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు ఆదేశించిన కాసేపటికే దాడులు ప్రారంభమయ్యాయి. త్వరలో భూతల దాడులకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. గాజాలో దాడులు ప్రారంభమైన తర్వాత లక్షలాది మంది రఫాకు నిరాశ్రయులుగా వెళ్లి తలదాచుకుంటున్నారు. తాజాగా అక్కడ కూడా దాడులు ప్రారంభం కావడంతో సామాన్య పౌరులు కలవరపాటుకు గురవుతున్నారు. రఫాపై దాడులను పలు దేశాలు తప్పుబట్టాయి. పౌరుల విషయంలో ఒక నిర్ణయానికి రాకుండా రఫాను ఆక్రమించుకోవాలను కోవడం సరికాదని అమెరికా వాదిస్తోంది. గాజా జనాభాలో సగం మంది అక్కడే తలదాచుకుంటున్నారని యుకె విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ అన్నారు. వేలాది మంది సామాన్య పౌరులు మరణించే ప్రమాదం ఉందని నెదర్లాండ్స్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ ఈ విషయంలో వెనక్కి తగ్గకపోతే తీవ్ర పరిణామాలుంటాయని సౌదీ అరేబియా హెచ్చరించింది.

## రైతుల ఢిల్లీ ఛలో మార్చ్‌పై పోలీసుల ఉక్కుపాదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతులు చేపట్టిన నిరసనలు ఉధృతంగా మారాయి. 200 రైతు సంఘాలు ఈనెల 13న ఢిల్లీ ఛలో మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అప్రమత్తం అయిన హర్యానా పోలీసులు అత్యవసరమైతే తప్ప రహదారులపైకి ప్రజలు రాకూడదని హెచ్చరికలు చేసారు. శాంతిభద్రతలను



కాపాడటానికి పంచకులలో 144 సెక్షన్‌ను అమలుచేసారు. రైతుల పాదయాత్ర నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కూడా అప్రమత్తం అయ్యారు. అన్ని సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టంచేసారు. హరియాణా, పంజాబ్‌రైతులు ఢిల్లీ సరిహద్దుల్లోకి రాకుండా ఆయా ప్రాంతాల్లో క్రేన్లు, కంటైనర్లను మొహరించారు. పంటలకు కనీస మద్దతుధర కల్పించేచట్టం తీసుకురావడంతో పాటు రైతాంగాన్ని వేధిస్తున్న పలు సమస్యలను పరిష్కరించాలని కర్షకులు డిమాండ్‌చేస్తున్నారు. రైతులునుంచి వివిధ అభివృద్ధిపనులకోసం తీసుకున్న భూములను అభివృద్ధిచేయాలని కోరుతున్నారు. లోక్‌సభ ఎన్నికలలోపు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి హామీల అమలు జరిగేలా ప్రయత్నించాలని చూస్తున్నారు. ఇందులోభాగంగా సంయుక్త కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాతో సహా రైతు సంఘాలు మార్చ్‌కు పిలుపునిచానచయి. ఇదిలా ఉండగా ఒవైపు కేంద్ర ప్రభుత్వం తమను చర్చలకు ఆహ్వానిస్తుండగా మరోవైపు హర్యానాప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురిచేస్తోందని రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ ధల్లేవాల్ ఆరోపించారు. కాగా ఢిల్లీసరిహద్దుల్లో 50 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను సిద్ధం చేసారు.

## రాజ్యసభ రేసులో సాగరిక ఘోష్ ..

### నలుగురి పేర్లు ఖరారు చేసిన టిఎంసి

**కోల్‌కతా, ఫిబ్రవరి 11:** రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తృణమూల్ కాంగ్రెస్ తమ పార్టీ తరఫున అభ్యర్థులను ఖరారు చేసింది. జర్నలిస్టు సాగరిక ఘోష్, తృణమూల్ కాంగ్రెస్‌నేత సుస్మితాదేవ్, మరో ఇద్దరి పేర్లను ఎంపిక చేసింది. ఈ విషయాన్ని ఆ పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థులుగా సాగరిక ఘోష్, సుస్మితాదేవ్, మహ్మద్ నదిముల్ హక్, మమతా ఠాకూరులను ప్రకటిస్తున్నందుకు సంతోషిస్తున్నాం. వారందరికీ శుభాకాంక్షలు. తృణమూల్ కాంగ్రెస్ తరఫున ఎన్నికైన వీరంతా భారతీయుల హక్కుల కోసం వాదించే మా పార్టీ వారసత్వాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నాం అని పేర్కొంది. ఈ ట్వీట్‌ను సాగరిక ఘోష్ రిట్వీట్ చేశారు. సాగరిక ప్రముఖ పాత్రికేడు రాజ్‌దీప్ సర్దేశాయ్ సతీమణి కావడం గమనార్హం. ప్రఖ్యాత మీడియా సంస్థల్లో పనిచేసిన ఆమె జర్నలిజంలో అనేక అవార్డులు సాధించారు. పలు పుస్తకాలు కూడా రాసారు.



దేశవ్యాప్తంగా ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 స్థానాలకు కేంద్రఎన్నికల సంఘం జనవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. బెంగాల్‌లో మొత్తం 5స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8నుంచి రాజ్యసభ ఎన్నికలకు దరఖాస్తులు స్వీకరణ మొదలవగా ఆఖరు తేదీ ఫిబ్రవరి 15, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.

## నాటో సభ్యదేశాలు రక్షణ బడ్జెట్ పెంచకపోతే..

### నేనే రష్యాను ఉసిగొల్పుతా: ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** నాటో సభ్యదేశాలు నిబంధన ప్రకారం రక్షణ బడ్జెట్లను పెంచుకోకపోతే తానే వాటిపైకి రష్యాను ఉసిగొల్పుతానని రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ బరిలో ఉన్న ట్రంప్ అన్నారు. ఆయన దక్షిణ కరోలినా ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో జరిగిన నాటో సమావేశం



సందర్భంగా తాను సభ్య దేశాధినేతలకు ఈ విషయాన్ని తేల్చి చెప్పినట్లు వెల్లడించారు. గతంలో జరిగిన నాటో సమావేశంలో పెద్ద దేశాధినేత అప్పట్లో మాట్లాడుతూ కూటమి నిబంధనల మేరకు మేం రక్షణపై ఖర్చు చేయలేదనుకోండి. మాపై రష్యా దాడి చేస్తే అమెరికా కాపాడదా? అని ప్రశ్నించారు. అమెరికా వారిని రక్షించదని నేను నిర్మొహమాటంగా చెప్పాను. మాస్కో ఏం కావానుకుంటే అది చేయాలని ప్రోత్సహిస్తా అని వెల్లడించినట్లు ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. ట్రంప్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం ప్రతినిధి ఆండ్రూబెట్స్ స్పందిస్తూ హంతక పాలకులను మా మిత్రదేశాలపై ఉసిగొల్పుతాననడం భయంకరమైన విషయం. ఇలాంటివి అమెరికా, ప్రపంచశాంతి భద్రతలను ప్రమాదంలో పడేస్తాయి అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికాలోని రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టించాయి. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించిన తర్వాత నాటో సభ్య దేశాలు అప్రమత్తమయ్యాయి. కోల్డ్‌వార తర్వాత భారీగా తగ్గించిన రక్షణ ఖర్చును మళ్లీ పెంచాలని నిర్ణయించాయి. 2024 నాటికి ఆయా దేశాల జిడిపిలో ఇది కనీసం 2 శాతం ఉండేలా చూసుకోవాలనుకున్నాయి. ప్రస్తుతం నాటోలో ఉన్న 31 దేశాల్లో కేవలం ఏడు మాత్రమే ఈ నిబంధనను పూర్తి చేశాయి. మరోవైపు ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రారంభించటంతో కొన్ని నాటో దేశాల మీద ఆర్థిక ఒత్తిడి పెరిగిపోయింది.

## యుపిలో రాహుల్ న్యాయ్‌జోడో యాత్రలో మార్పులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ఉత్తరప్రదేశ్ షెడ్యూలులో మార్పులు చేసారు.చ యూపి బోర్డ్‌పరీక్షలు కారణంగా ఈ మార్పులుచేసారు. భారత్‌ఝోడో న్యాయ్‌యాత్రను ఈనెల 14వ తేదీకి బదులుగా ఇపుడు 16వ తేదీ ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. 27, 28 తేదీల్లో యూపీని విడిచిపెట్టాల్సి ఉండగా ముందుగానే 22,23 తేదీల్లో యుపి నుంచి బుందేల్‌ఖండ్‌కు వెళుతుంది. యూపీలో రాహుల్ యాత్ర చాందౌలినుంచి ప్రారంభం అయి వారణాసి వెళుతుంది. భదోహి, ప్రయాగ్ రాజ్‌ప్రతా పర్యటించి అమేథి చేరుకుంటుంది. ఆ తర్వాత రాయబరేలి, లక్నోలో పర్యటిస్తుంది. ఫిబ్రవరి 19న అమేథి, రాయబరేలిలో పర్యటన ఉంటుంది. లక్నోనుంచి సీతాపూర్‌కు వెళ్లేబదులు ఇపుడు కాన్పూర్, ఝాన్సీ వెళ్లి అక్కడినుంచి మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల్లో కార్యకర్తలు బస చేయాల్సి ఉందని, అయితే బోర్డు పరీక్షలు కారణంగా న్యాయ్‌యాత్ర షెడ్యూలులో మార్పులు చోటు చేసుకున్నాయని రాయ్ తెలిపారు. కాగా ఇండియా కూటమికి ఆర్ఎల్‌డి గుడ్‌బై చెప్పడం కూడా పశ్చిమ యూపిలో రాహుల్ పర్యటనకు గండిపడిందని, దీనితో యాత్రలో రీషెడ్యూలు చోటు చేసుకుందని కూడా చెపుతున్నారు.

## నేడే బీహార్ అసెంబ్లీలో నితీశ్ సర్కారుకు బలపరీక్ష

### మహాబోధి రిసార్ట్ నుంచి పాట్నాకు బిజెపి ఎమ్మెల్యేలు

**పాట్నా, ఫిబ్రవరి 11:** బీహార్ అసెంబ్లీలో సోమవారం జెడియు చీఫ్ నితీశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్డీఎ సర్కారు బలపరీక్ష ఎదుర్కోనుంది. గత కొన్ని రోజులుగా గయాలోని మహాబోధి రిసార్ట్‌లో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు ఇవాళ బయటికి వచ్చారు. ప్రత్యేక బస్సులో పాట్నాకు బయలుదేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీ చేసిన జెడియు కేవలం 43 స్థానాలనే గెలుచుకుంది. బిజెపి దాని ఇతర మిత్రపక్షాలు 82 స్థానాల్లో విజయం సాధించాయి. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో నితీశ్‌కుమార్ సిఎంగా ఎన్డీఎ సర్కారును ఏర్పాటు చేసింది. అయితే ఆ తర్వాత నితీశ్ బిజెపితో విభేదించి ఆర్జేడితో కలిసి మరోసారి సిఎంగా మహాకూటమి సర్కార్‌ను ఏర్పాటు చేశారు. తాజాగా ఆర్జేడీతో తెగదెంపులు చేసుకుని మళ్లీ బిజెపి పంచన చేరారు. మళ్లీ ఎన్డీఎ కూటమి సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన



నితీశ్ సోమవారం బలపరీక్ష ఎదుర్కోబోతున్నారు. మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో ప్రస్తుతం ఆర్జేడీ 75, కాంగ్రెస్ 19, సిపిఐ 12తో కలిపి మహాకూటమి బలం 110గా ఉన్నది. ప్రభుత్వ ఏర్పాటుకు 122 మంది సభ్యుల బలం అవసరం. ఎన్డీఎ కూటమికి బిజెపి 74, జెడియు 43తో కలిపి 125 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాబట్టి ఏదైనా తేడా జరిగితే తప్ప నితీష్ సర్కార్ బలపరీక్ష నెగ్గినట్లే.

## క్షమాభిక్ష పెట్టినందుకు హంగెరీ అధ్యక్షురాలు రాజీనామా



**బుడాపెస్ట్,ఫిబ్రవరి 11:** చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి హంగేరీ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడంపై దుమారం చెలరేగడంతో ఆదేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ పదవినుంచి దిగిపోయారు. రాజీనామాచేసిన ఆమె ప్రజలను నొప్పించాలన్నది తన ఉద్దేశ్యం కాదనిప్రకటించారు. హంగేరీలో అధికారంప్రజలతో ఎన్నుకున్న ప్రధానిచేతుల్లో ఉంటుంది. అధ్యక్షులకు నామమాత్రపు అధికారాలు మాత్రమే ఉంటాయి. కాగా రెండేళ్లకిందట మార్చి 2022లో కటాలిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. హంగేరీచరిత్రలో ఓ మహిళ అధ్యక్షురాలు కావడం ఇదే తొలిసారి. ప్రధాని విక్టర్ ఒర్బర్ ఆస్బార్న్‌కు కీలక మద్దతుదారుగా ఉన్న కటాలిన్ రాజీనామాచేయడం పరిస్థితులను మరింత తీవ్రంగా మారినచంది. కొద్ది రోజుల కిందట ఒక చిల్డ్రన్ హోమ్ డిప్యూటీ డైరెక్టర్ ఒక్కడి చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ దారుణాన్ని బయటకు పొక్కకుండా ఆ అధికారికి సహకరించిన మరో ఉద్యోగికి అధ్యక్షురాలు ప్రభుత్వ సూచన మేరకు క్షమాబిక్ష పెట్టింది. ఇటీవలే ఈ విషయాన్ని స్థానిక ఒకవెబ్‌పోర్టల్ బయటకు తెచ్చింది. ప్రధాని రాజీనామాకు ప్రతి పక్షాలు పట్టు బట్టాయి. ఆందోళనకారులు అధ్యక్షుడి నివాసం ముందుధర్నాకు దిగారు. ప్రధానితో పాటు అధికారపక్షం మొత్తం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. ఖతార్‌లో జరుగుతున్న వరల్డ్‌పోలో ఛాంపియనషిప్స్‌లో హంగేరి జట్టు మ్యాచ్‌ను చూసేందుకు అక్కడకువెళ్లిన అధ్యక్షురాలు నిరసనల విషయం తెలియగానే స్వదేశానికి చేరుకున్నారు. విమానం దిగనవెంటనే తాను రాజీనామా చేస్తున్నట్లు కటాలిన్ నోవాక్ ప్రకటించారు. ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశ్యం తనకులేదని పిల్లలు కుటుం బాల రక్షణకే తాను అనుకూలమని స్పష్టం చేసారు.

## వ్యవసాయ చట్టాల రద్దు మోడీ ఎత్తుగడ మాత్రమే

### పంజాబ్‌లో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** మూడు వ్యవసాయ చట్టాల నిలిపివేత మోడీ ఎత్తుగడ మాత్రమేనని, ఈ నల్లచట్టాల రద్దుకు సంబంధించి ఇప్పటివరకూ నోటిఫికేషన్‌కూడా వెలువడలేదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ధ్వజమెత్తారు. 2024లో కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఈచట్టాలనురద్దుచేస్తుందని



హామీ ఇచ్చారు. కనీస మద్దతుధరపై చట్టం సహా పలు డిమాండ్లసాధనకోసమే 13న రైతులు ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చిన క్రమంలో ఖర్గే విమర్శలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. గత పదేండ్లుగా మోడీ సర్కారు రైతులు, కార్మికులను దగాచేసిందని, పంజాబ్‌లోజరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సదస్సులో ఖర్గే ఆరోపించారు. ఇది మోడీ ఎత్తుగడ మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వం దేశానికి వెన్నెముకవంటిరైతాంగం యువత వెన్నువిరిచిందని, కాషాయ పాలకులపై విరుచుకుపడ్డారు. తమ హక్కుల సాధనకోసం మళ్లీ దేశ రాజధాని బాటపట్టిన పంజాబ్ రైతాంగాన్ని తాను అభినందిస్తున్నానని ఖర్గే అన్నారు. రైతుల భూములను బడా కార్పొరేట్లకు దోచిపెట్టే చట్టాలను బీజెపి తీసుకొచ్చిందని, ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా తాము పోరాటం చేసామని, భవిష్యత్‌లోనూ తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టంచేసారు.

## ముంబై విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత

**ముంబై, ఫిబ్రవరి 11:** ముంబై విమానాశ్రయంలో కమిషనరేట్ ఆఫ్ కస్టమ్స్ భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నది. పలువురు వ్యక్తుల నుంచి 1.76 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ బంగారం విలువ రూ. 97 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. చెక్‌ఇన్ సమయంలో లగేజీ లోపలి లైనింగ్‌లో బంగారం దాచి తరలించేందుకు ప్రయత్నించారు. పలువురు దుస్తులు, చెప్పుల్లో పెట్టి తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ముంబయి కస్టమ్స్ అధికారులు సోషల్ మీడియాలో బ్యాగ్‌ను తనిఖీ చేస్తున్న విడియోను పోస్టు చేశారు. ఇదిలా ఉండగా.. ముంబయి కస్టమ్స్ జోన్ 2 ఇటీవల రూ. 4.29 కోట్ల విలువైన 7.88 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నది. అలాగే, 16 ఐఫోన్లను సైతం స్వాధీనం చేసుకున్నది. ఫిబ్రవరి 6-7 తేదీల మధ్య కమిషనరేట్ ఐదు వేర్వేరు కేసుల్లో భారతీయుల నుంచి రూ. 3.49 కోట్ల విలువైన 6.33 కిలోల బంగారాన్ని



పట్టుకున్నది.ధరించిన బట్టలు, మొబైల్ ఛార్జర్, పర్సు, హెయిర్‌డ్రైయ్యర్, బ్యాగులు, పైపుల్లో బంగారాన్ని తరలిస్తున్న వారిని పట్టుకున్నట్లు కస్టమ్స్ అధికారులు వివరించారు.

## 16న కార్మిక, కర్షక సంఘాల గ్రామీణ్‌బంద్!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కేంద్రప్రభుత్వందేశ వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలు అమలుకు తెస్తోందని నిరసన తెలుపుతూ ఈనెల 16వ తేదీ దేశవ్యాప్తంగా గ్రామీణ్ బంద్‌కు ట్రేడ్‌యూనియన్లు, రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి. ఇప్పటికే సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో 16వ తేదీ ఢిల్లీలతోని ప్రధాని నివాసం ముట్టడికి పిలుపునిచ్చినసంగతి తెలిసిందే. 16వ తేదీనాటి బంద్‌కు ట్రేడ్‌యూనియన్ల సంయుక్త వేదికతోపాటు రైతు సంఘాల సంయుక్తవేదిక కూడా ఉమ్మడిపిలుపునిచ్చింది. పంటలకు కనీస గిటుబాటుధరలు కల్పించాలని, నెలకు 26వేల రూపాయలు చొప్పున కనీస వేతనం చెల్లించాలని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని, ఐపిసి, సిఆర్‌పిసిచట్టాలకు తెచ్చిన సవరణలనున రద్దుచేయాలని, ఉపాధి హామీని ప్రాథమిక హక్కుగా చట్టం అమలుచేయాలనికోరుతూ ఈసంఘాలు దేశవ్యాప్త గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నిపంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అజయ్‌మిశ్రాతేనిని డిస్మిస్ చేయాలని, సమగ్ర రుణమాఫీ చట్టం సన్న చిన్నకారురైతులకు అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నారు. నాలుగు కార్మిక నియమావళిలను రద్దుచేయాలనికూడా కోరారు. రైల్వే, రక్షణ రంగం, విద్యుత్, బొగ్గు, ఆయిల్, ఉక్కు, టెలికామ్, పోస్ట్స్, ట్రాన్స్‌పోర్ట్, ఎయిర్‌పోర్టులు, పోర్ట్ అండ్ డాక్ బ్యాంక్స్, బీమా శాఖల ప్రైవేటీకరణ నిలిపివేయాలని కోరారు. ఎంఎన్‌రేగా కింద 200 రోజులు పనిదినాలు కల్పించి 600 రూపాయలు దినసరి వేతనంగా చెల్లించాలని, పాత పింఛన్ పద్ధతిని పునరుద్ధరించాలని, సంఘటిత, అసంఘటిత రంగాల్లోని వారందరికీ సామాజికభద్రత కల్పించాలని కోరారు.

## అయోధ్యలో చెలరేగుతున్న గొలుసు దొంగలు

### 60 మంది మహిళల సూత్రాల గొలుసులు చోరీ



**అయోధ్య, ఫిబ్రవరి 11:** రామమందిరం ప్రారంభం జరిగినప్పటినుంచి అయోధ్య సందర్శనకు వస్తున్న పర్యాటకుల తాకిడి విపరీతంగా పెరిగింది. రోజురోజుకూ లక్షల్లోనే ఈ దివ్య రాముని దర్శనానికి తరలివస్తున్నారు. గతనెల 22వ తేదీనుంచి ఇప్పటివరకూ చూస్తే కనీసం రెండుకోట్లమంది అయినా భక్తులు వచ్చినట్లు ఆలయ ట్రస్టుకమిటీప్రతినిధులు చెపుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రూపొందించిన ఈ బాలక్‌రామ్ సందర్శనకోసం దేశవిదేశీ యాత్రీకులు, భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. పనిలో పనిగా పర్యాటకుల రద్దీని సాకుగా తీసుకుంటూ దొంగలు సైతం రెచ్చిపోతున్నారు. భక్తుల నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులు దోచుకుపోతున్నారు. రామ్‌లల్లాను దర్శించుకునేందుకు ఇటీవల వెళ్లిన వారిలన ఒక మహిళ బంగారం చోరీచేసారు. పోలీసులకు ఫిర్యాదుచేస్తే తమకు ఇప్పటివరకూ 60 మంది మహిళల మంగళసూత్రాలు చోరీకి గురయినట్లు ఫిర్యాదులు వచ్చాయని అక్కడి పోలీసులుచెపుతుండటంతో భక్తులు విస్తుపోతున్నారు. రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత భద్రతా ఏర్పాట్లనును కొంత సడలించడంతో దొంగలు తమ చేతివాటం చూపిస్తున్నారు. ప్రతిరోజూ యాత్రీకులనుంచి వస్తున్న ఫిర్యాదుల్లో అత్యధికశాతం నగదు, బంగారం ఫిర్యాదులేనని తేలింది. అయోధ్య ట్రస్టు అధికారులు వీటిపై దృష్టిసారించాలని, లేనిపక్షంలో వేలకోట్లతో నిర్మించిన అయోధ్య రామమందిరంతో పాటు అయోధ్య నగరానికి అప్రతిష్ట చేకూరే ప్రమాదం ఉందని వివిధ రామభక్త సంఘాలు ట్రస్టు దృష్టికి తీసుకెళ్లాయి.

# టెక్కలిలో మరో జెండా ఎగిరే అవకాశమే లేదు



- శ్రీకాకుళం తలరాత మార్చే శక్తి చంద్రబాబుకే ఉంది
- లోకేష్ 'శంఖారావం' సభలో ఎంపి రామ్మోహన్‌నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల ఊపు చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో మరో జెండా ఎగిరే అవకాశమే లేదని అన్పిస్తోందని ఎంపి కింజారపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'శంఖారావం' సభలో ఆయన మాట్లాడారు. అతిచిన్న వయసులోనే లోకేష్ 3,132 కీమీ పాదయాత్ర చేశారన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బాహుబలి ఎవరైనా ఉన్నారంటే టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడే అని అన్నారు..ప్రజానీకం స్పందన చూస్తుంటే టెక్కలి, శ్రీకాకుళంలో టిడిపి విజయం ఖాయం అంటూ ధీమా వ్యక్తంచేశారు.. కింజరాపు కుటుంబాన్ని శ్రీకాకుళం జిల్లా ప్రజలు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అన్నారు. కోట్లు ఖర్చుపెట్టినా రాని అభిమానం కింజరాపు కుటుంబంపై ప్రజలు చూపిస్తున్నారని తెలిపారు. 1982లో ఎర్రన్నాయుడు టిడిపి కండువా కప్పుకుని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు.. ఎర్రన్నాయుడు ఆఖరి శ్వాస వరకు ఇది ఉందన్నారు. ఎర్రన్నాయుడు అంటే ఏంటో దేశానికి తెలియజేశారన్నారు. దీనికి కారణం ఎన్టీఆర్ పెట్టిన తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. ఆయన మనల్ని విడిచి వెళ్లిన తర్వాత డబు ్బలు, కుర్చీలతో సంబంధం లేదన్నారు. ఎర్రన్నాయుడుపై చూపిన ప్రేమాభిమానాలు మాపై చూపితే చాలన్నారు.. టెక్కలి నియోజకవర్గానికి స్వర్ణయుగం తీసుకువచ్చే వ్యక్తి అచ్చెన్నాయుడు అని అన్నారు. ఆయన నేతృత్వంలో టెక్కలిలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారని తెలిపారు. కుప్పంతో పోటీపడి టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఐదేళ్లఓల రూ.2వేల కోట్లు టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చుపెట్టారని అన్నారు.ఈ సారి టిడిపి-జనసేన ప్రభుత్వంలో మళ్లీ మంత్రి అయితే టెక్కలికి ఇక తిరుగుండదని అన్నారు. అచ్చెన్నాయుడును రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని చేస్తే అహర్నిశలు చంద్రబాబు గెలుపుకోసం కృషిచేశారన్నారు. అలాంటి వ్యక్తి రేపు అధికారంలోకి వస్తే అందరికీ మంచి జరుగుతుందన్నారు. అబ్బాయిగా నేను చెప్పటం కాదు, కార్యకర్తగా చెబుతున్నా.. అచ్చెన్నాయుడుకు హోంమంత్రి పదవి ఇవ్వాలన్నారు. శ్రీకాకుళం తలరాత మార్చే శక్తి చంద్రబాబుకు ఉందన్నారు. శ్రీకాకుళం వలస జిల్లా కాదు ఇక్కడకే అందరూ వలస వచ్చేలా చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఉన్నంత కాలం కింజరాపు కుటుంబం ఉంటుందన్నారు. మాది ఎపుడూ పసుపు జెండానే అని అన్నారు. కింజరాపు కుటుంబం తరపున చంద్రబాబుకు, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వచ్చేది టిడిపి-జనసేన ప్రభుత్వమే అని, మనం ఢిల్లీలోచక్రం తిప్పుతామన్నారు.. ఎక్కడ పడ్డామో అక్కడే లేచి నిలబడ్డ వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. మంగళగిరిలో విజయకేతనం ఎగురవేస్తారన్నారు. పార్టీని భుజస్కంధాలపై వేసుకుని నడిపించారని, ఆయన కష్టం, నిబద్ధత వల్లే ఇది సాధ్యమైందన్నారు. మన ప్రాంతం తరపున లోకేష్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

## బిసి నాయకత్వాన్ని పెంపొందించే

# కర్మాగారం టిడిపినే

**కోవూరు,(నెల్లూరు) ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీ నాయకత్వాన్ని పెంపొందించే కర్మాగారం, విశ్వ విద్యాలయం తెలుగుదేశం పార్టీ నే అని పార్టీ సీనియర్ నేతలు పేర్కొన్నారు. కోవూరులోని నెల్లూరు గ్రాండ్ సమీపంలో ఆదివారం కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రు కోల్లు రవీంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని 24 శాతానికి తగ్గించి వేసిందన్నారు. ఈ కారణంగా ఈ ఐదేళ్లలో అనేకమంది బీసీలు ఉద్యోగాలు కూడా కోల్పోవల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బీసీల సంక్షేమానికి 75 వేల కోట్లు ఖర్చు పెడతామని గొప్పలు చెప్పుకున్నా చివరకు వారి సంక్షేమానికి ఏం చేసిందో ప్రభుత్వమే చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటివరకు బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన సందర్భంగా మహనీయుడు ఎన్టీఆర్ బీసీల సంక్షేమానికి విప్లవాత్మకమైన మార్పులకు అప్పట్లోనే శ్రీకారం చుట్టారన్నారు. ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం , జనసేన ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న బీసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ అమలు చేయనున్న సూపర్-6లో బీసీల సంక్షేమానికి ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.రాష్టంలో 54 బిసిఇ కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసిన వారికి నేటికి కార్యలయం కాని, అటెండర్ కాని ఏర్పాటు చేసినదాఖలా ఈ ప్రభుత్వంలో లేదన్నారు. కేవలం బిసిలకు పదవులు ఇచ్చామనే గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ 54 మంది కార్పోరేషన్ ఛైర్మన్‌లకు నేటికి తాడేపల్లిలో ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కూడా దొరకని పరిస్థితి వుందన్నారు. బిసి కార్పోరేషన్ ఛైర్మన్‌లు ఉత్సవ విగ్రహాలే తప్ప వారు సాధించినది ఏమి లేదన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న దినేష్ రెడ్డి విజయం సాధించం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గాన్ని వందల కోట్ల రూపాయిలతో నిజాయితీగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డికే దక్కిందన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర బీసీలంటే బలహీనులు కాదని, బలవంతులనేది తెలుగుదేశం పార్టీ నినాదం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారి స్వయం ఉపాధి అభివృద్ధి కొరకు ఆదరణ పథకాన్ని ప్రవేశపెడితే .. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పథకాన్ని పూర్తిగా రద్దు చేసిందన్నారు. అప్పటి తెలుగుదేశం పరిపాలనలో ఈ పథకం ద్వారా ఎంతో మంది వెనుకబడిన తరగతుల వారు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది స్వయం ఉపాధి రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించారన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలకు చేపట్టింది ఏమీ లేదని, దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ఈ ప్రభుత్వంలో ఒరిగిందేమీ లేదన్నారు. త్వరలో రానున్న ఎన్నికల్లో టీడీపీ , జనసేన విజయం సాధించడం ఖాయమని , అధికారంలోకి రాగానే బీసీ సంక్షేమంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారుజిల్లాలో బిసి వర్గానికి చెందిన మాజీ మంత్రి అనీల్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు బీదామస్తాన్‌రావు ఉన్నా ఈ 4 సంవత్సరాల పరిపాలనలో జిల్లాలో వున్న బిసి భవనం పూర్తి చేయలేక పోయారని అన్నారు. వారు సుద్ద దద్దమ్మలు అని ఒక్క బిసికి కూడా సహాయం చేసిన పాపాన పోలేదని అన్నారు.ఇటువంటి వ్యక్తులను దూరంగా తరిమికొట్టాల్సిన సమయం ఆసన్న మమైందని అన్నారు.బిసిల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసమే కాంగ్రెస్‌తో 'చేయి' కలిపా

## పిసిసి చీఫ్ షర్మిల



నగరిలో పర్యటిస్తున్న షర్మిల

**నగరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ఓటుకు డబ్బులిస్తే తీసుకోండి...ఇంకా ఎక్కువ కావాలి అడిగి తీసుకోండంటూ పీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఆదివారం రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ఆమె నగరికి విచ్చేశారు. ఓంశక్తి ఆలయం వద్ద నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు రోడ్‌షో నిర్వహించి బస్టాండ్ ప్రాంగణంలో బహిరంగ సభలో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసమే కాంగ్రెస్ పార్టీలో జత కట్టానన్నారు. బీజేపీ ఏ హామీని ఇప్పటి వరకు ఏ హామీని నెరవేర్చలేదన్నారు. పాలక, ప్రతిక్షాలు బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయడం లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు స్వప్రయోజనాల కోసం సాష్టాంగ నమస్కారం చేస్తుంటే జగనన్న ప్రధాన మంత్రిని కలసి పేపర్ ముక్క ఇచ్చేసి వచ్చేస్తున్నారన్నారు. రాష్ట్ర రాజధాని అంశం అయోమయంగా ఉందన్నారు. చంద్రబాబు రాజధానిని త్రీడీలో చూపి సింగపూర్‌ని చేస్తానన్నాడని అక్కడ ఏమీ జరగలేదన్నారు. నేడు మూడు రాజధానులంటున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిలో వైసీపీదే ప్రధాన పాత్రన్నారు. 54 ప్రాజెక్టులు ఆయనే ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా అంశంపై నిలబడింది కనుకే అపారమైన నమ్మకంతో ఆ పార్టీలో చేరానన్నారు. తెలంగాణలో నియంతా ఉన్న ప్రభుతఆ్వన్ని పాదయాత్ర చేసి తఆనే దించేశానన్నారు. స్థానిక సమస్యలంటూ పార్టీ నాయకులు ఇచ్చిన స్క్రిప్ట్‌ని ఒప్పించేశారు. చంద్రబాబు లాగే షర్మిల కూడా మద్యపాన నిషేధం ఎందుకు అమలు చేయలేదంటూనే పొరుగు రాష్ట్రం కన్నా మన రాష్ట్రంలో మద్యం ధరలు ఎక్కువైందని, మంచి మద్యం అమ్మడం లేదని, నగదుకు మాత్రమే మద్యం అమ్ముతున్నారని బాధపడడం చూసి మహిళలు విస్తుపోయారు. ఇదేం విడ్డూరం ప్రతిపక్షంలో ఉన్న నాయకులంతా మందుబాబుల పక్షమేనా అంటూ గుసు గుసలాడుకున్నారు. ఓటుకు డబ్బులిస్తే మరింత కావాలని అడిగి తీసుకోండి అంటూ తన ప్రసంగంలో షర్మిల చెప్పడంచూసి జనం అవాక్కయ్యారు. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఓటుకు డబ్బులివ్వడం నేరం. డబ్బులు తీసుకుని ఓటు వేయడం నేరమని చెబుతుంటూ ఇమేంటి ఇంకా ఎక్కువ అడిగి తీసుకోండంటోందని విస్మయంలో పడ్డారు. వైఎస్ఆర్ పెట్టిన రచ్చబండ ప్రజల వద్దకు వచ్చి వారికి ఏ సమస్యలున్నాయని తెలుసుకుని వాటిపై చర్చించేది కాదా. ఇమేంటి ఇంటి రచ్చను వీధిలో పెట్టడం కోసం రచ్చబండ పెట్టినట్లుంది. ఆద్యంతం అన్ననే తిట్టుపోసుకుంటోందని మహిళలు చర్చించుకున్నారు. సమావేశానికి హాజరైన వారిలో టీడీపీ నేతలే ఎక్కువగా కనిపించారు. షర్మిల ముఖ్యమంత్రిని, మంత్రి రోజమ్మను తిడుతుంది ప్రతిపక్ష పార్టీగా మనం విని ఆనందపడి వద్దాం అన్న ఆలోచనతోనే ఉత్సాహంగా వారు హాజరయ్యారు.

# దార్మనికత, నిబద్ధత ఉన్న నేతలు మాత్రమే ఆటుపోటులెదురైనా ముందుకు వెళతారు

## చంద్రబాబు జీవన నేపథ్యంగా పూల విక్రమ్ రచించిన 'మహా స్వాప్నికుడు' ఆవిష్కరణ సభలో వక్తలు

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** దార్మికనికత,నిబద్ధత ఉన్న నేతలు మాత్రమే ఎటువంటి అటుపోటులైన ఎదుర్కొని ముందుకు అడుగులు వేస్తారని పలువురు వక్తలు అన్నారు.విపక్షనేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వపు ముఖ్యమంత్రి చంద్రబాబు అదే కోవకు చెందిన ఆదర్శనీయ రాజకీయ, సామాజిక, ఆర్ధికవేత్త న్నారు. సీనియర్ పాత్రికేయుడు, సంపాదకుడు పూల విక్రమ్ రచించిన " మహా స్వాప్నికుడు" పుస్తకాన్ని ఆదివారం విజయవాడలోని ఒక సమావేశ ప్రాంగణంలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ ఆవిష్కరించారు.కువైట్‌లో స్దిరపడిన ప్రవాసాంధ్రుడు వెంకట్ కోడూరి ఈ పుస్తకాన్ని ప్రచురించారు. ఈ పుస్తకంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి,కృషి, పట్టుదల, నిరంతర శ్రమే ఆయుధాలుగా అంచెలంచెలుగా ఎదిగి,తన దార్మికనికతతో రాష్ట్రానికి దశ,దిశ నిర్దేశించిన చంద్రబాబు గురించి పుస్తకంలో వివరించారు .చంద్రబాబు, బాల్యం,విద్యాభ్యాసంతో ప్రారంభించి,,ఇటీవలి రాజకీయ పరిణామాలు,జగన్ ప్రభుత్వం చంద్రబాబు పూప ఆపాదించిన కేసులు, జ్యుడిషియల్ రిమాండ్,న్యాయపోరాటం చేసి బయటకకు రావడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి.53రోజుల పాటు అక్రమంగా జైల్లో పెట్టినా మొక్కవోని దీక్షతో ఆయన సాగిస్తున్న అలుపెరగని పోరాటం వరకు,అన్ని అంశాల్ని పుస్తకంలో పొందు పరిచారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక,ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు రాజకీయ ప్రత్యర్దులు చేసిన దుష్ప్రచారాన్ని వాస్తవాలపై ఒక అధ్యాయమే ఉందని ఈ పుస్తవావిష్కరణ సందర్భంగా వక్తలు అన్నారు.ఆయన కుటుంబానికి రెండు ఎకరాల ఆస్తి మాత్రమే ఉండేదని,అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన ఆస్తులు సంపాదించారన్నది ఎటువంటి దుష్ప్రచారామో వివరించారు.చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసమే పాటుపడ్డారన్నారు.ఆయన ఏమీ చేసినా అది ప్రజామనన్న పొందిందన్నారు.ఆయన తెరిచిన పుస్తకమన్నారు.నేటి రాజకీయాల్లో విలువలు కలిగిన నాయకుడు చంద్రబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ మంత్రినెట్టెం రఘురామ్,ఆప్కాబ్ మాజీ చైర్మన్ తొండెపు దశరధ జనార్ధన్, నన్నపనేని రాజకుమారి తదితరలు పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా రూ.1400 కోట్లతో ఆలయాల అభివృద్ధి

## రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ



కుంభాభిషేక వేడుకలో పాల్గొన్న మంత్రులు

**నగరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ప్రస్తుత ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ కలిగిందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ స్వామి అన్నారు. ఆదివారం నగరి పట్టణంలో వైభవంగా నిర్వహించిన నేత్ర ప్రధాయణి దేశమ్మ ఆలయ కుంభాభిషేక వేడుకల్లో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి సత్యనారాయణస్వామి, డిప్యూటీ సీఎం నారాయణస్వామిలు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశమ్మ దేవాలయ మహా కుంభా ్షేకంలో పాల్గొనే అవకాశం దక్కిందన్నారు. సీజీఎఫ్ నిధులతో మంత్రిరోజా ఆలయాన్ని నిర్మించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో శరవేగంగా ఆలయాల నిర్మాణాలు జరుగుతున్నా యన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1400 కోట్లతో ఆలయాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ. 600 కోట్లతో ప్రధాన దేవాలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరి స్వామి ఆలయాన్ని రూ.225 కోట్ల నిధులతోను, శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయాన్ని రూ.215 కోట్ల నిధులతోను, శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని రూ.85 కోట్ల నిధులతోను, కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయాన్ని రూ.45 నిధులతోను, ద్వారక తిరుమల ఆలయాన్ని రూ.60 కోట్ల నిధుల తోను అభివృద్ధి చేస్తున్నామన్నారు. భగవంతునిపై అంచెలంచెలమైన భక్తితో రాష్ట్రంలో అద్భుతమైన పాలన సాగుతోందన్నారు. సాధ్యం కాని పరిస్థితిలోను నవరత్నాలను పేద వర్గాలు ప్రజలకు అద్భుతంగా అందిస్తుండడం జగన్మోహన్‌రెడ్డికే చెల్లు తుందన్నారు. అమ్మవారి అనుగ్రహంతోనే ఆలయ నిర్మాణం జరిగిందని మంత్రి రోజా అన్నారు. నేత్ర ప్రధాయణికి నూతన ఆలయాన్ని నిర్మించాలన్నది తన కళ అన్నారు. ఆ మహత్కార్యాన్ని అమ్మవారు నాతో చేయించు కుంటుందంటే అది నాకు దక్కిన భాగ్యమన్నారు. రెండు సార్లు అమ్మవారి దీవెనలతోనే ఎమ్మెల్యేగా గెలు పొందానని నేడు మంత్రిగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నానన్నారు. ఆలయ చైర్మన్ వేణుబాబు, కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యభగవానునికి మాఘమాస పూజలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 11, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో మాఘవాసం సందర్భంగా ప్రత్యేక సూర్యారాధానను అర్చకస్వాములు నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణపారాయణ, సూర్యనమస్కారాలు చేస్తూ ఆదిత్యునికి పూజలు నిర్వహించారు. పూజాదికాలు పూర్తయిన పిదప ధూప, దీప నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు పట్టారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**- దుర్గమ్మ సేవలో వైవి సుబ్బారెడ్డి:** ఆదివారం దుర్గమ్మను టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన తదుపరి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. చైర్మన్ కర్నాటి రాంబాబు ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.



వైవి సుబ్బారెడ్డికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- నిత్యాన్నదానానికి విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం దాతలు విరాళాలు అందజేశారు. విశాకపట్నానికి చెందిన సంపంగి శ్రీనివాసరావు ఆయన కుటుంబ సభ్యులు రు.1లక్ష 116లను విరాళంగా అందించారు. అలాగే శ్రీ పంచమి పర్వదినాన నిర్వహించే పూజల అనంతరం విద్యార్థులకు పంపిణీ చేయడానికి గాను 6వేల పెన్నులను గుంటూరుకు చెందిన పద్మనాభిని జయరాం ఆయన కుటుంబ సభ్యులు విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున భక్తులు వచ్చారు.

# ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్మోహనరెడ్డి

## -జగ్గయ్యపేట పురవీధుల్లో కదం తొక్కిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం జరిగిందని, చంద్రబాబునాయుడు అధికారంలోకి రావటం ద్వారానే ముస్లిం మైనార్టీలతోపాటు సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నేతలు ఉద్ఘాటించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆదివారం ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలతో తెలుగుదేశం, జనసేన నాయకులు చిల్లకల్లు మార్గంలోని శుభమస్తు వేడుకల మందిరంలో ఆత్మీయ సదస్సు నిర్వహించారు. తొలుత పార్టీ జెండాలు, జేజే ధ్వానాలతో పట్టణ ప్రధాన వీధుల్లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయ కూడలిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ నేతృత్వంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మాజీ స్పీకర్ మొహ్మద్ షరీఫ్, టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. సమావేశంలో నేతలు ప్రసంగిస్తూ అమరావతి నేడు ఇంకా అలా ఉన్నదంటే అందుకు కారణం షరీఫ్ ధైర్యం వల్లనే అన్నారు. వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టినా, వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసినా రాజధానికి కోసం ధైర్యంగా నిలబడిన ధీశాలి షరీఫ్ అంటూ నేతలు కొనియాడారు. రంజాన్ తోఫా, ఇమామ్ మౌజాలకు గౌరవ వేతనం ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. అలాగే మసీదులు, షాదీఖానాల ఆధునీకరణకు నిధులు వెచ్చించింది కూడా టిడిపి ప్రభుత్వమేనని గుర్తుచేశారు. జగన్మోహనరెడ్డి పరిపాలనలో ముస్లిం మైనార్టీల నిధులన్నీ పక్కదోవ మళ్ళించి సోదరులకు తీవ్ర అన్యాయం చేశారని నిందించారు. అంతే కాకుండా ముస్లిం మైనార్టీ నాయకులపై దాడులకు తెగబడ్డారని, మైనార్టీలకు అండగా నిలిచేది కేవలం తెలుగుదేశం పార్టీ మా త్రమేనన్నారు. కాగా కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులు మహ్మద్ పతావుల్లా, ఎంఎస్ బేగ్, శ్రీరాం చినబాబు, షేక్ సత్తార్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు. కేశినేని చిన్న, శ్రీరాం తాతయ్య సమక్షంలో జగ్గయ్యపేట మండలంలోని వైఎస్‌ఆర్‌సిపి మైనార్టీ నాయకులు షేక్ సైదాతోపాటు 30 మైనార్టీ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.


# రాష్ట్రంలో నిరుపేద కుటుంబాల సొంతింటి కలకు సాకారం

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో నిరుపేద కుటుంబాల సొంతింటి కలsసాకారం అవుతుందని, దేశంలో తొలిసారిగా 31 లక్షలకు పైగా పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు అందజేసి గృహ నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను, విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలో పలుగ్రామాల్లో ఆదివారం ఏర్పాటుచేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఉదయభాను, కేశినేని నాని పాల్గొన్నారు. గండ్రాయి గ్రామంలో పలు జగనన్న కాలనీ ఇండ్ల లబి ్ధదారుల గృహప్రవేశ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు జగన్మోహనరెడ్డి అద్భుతమైన పరిపాలన అందిస్తున్నారన్నారుఏ. మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం దిశగా రాష్ట్రంలో అడుగులు పడుతున్నాయన్నారు. పేద వర్గాలకు ఏమైనా మంచి జరిగింది అంటే అది జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. కాగా గండ్రాయి గ్రామంలో కోటి రూపాయలతో నిర్మించిన రెండు గ్రామ సచివాలయాలను వారు ప్రారంభించారు. ఎస్‌సి కాలనీలో రూ.40 లక్షలతో కమ్యూనిటీ భవనం ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు.

ముదిరాజుల కోరిక మేరకు టిటిడి నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటుచేసి పెద్దమ్మతల్లి గుడి నిర్మాణ పనులకు నేతలు శంకుస్థాపన చేశారు. గ్రామ సచివాలయ పరిధిలో ఇటీవల జరిగిన ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన యువతను అభినందించారు.

# మంచి కవితలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయి : లక్ష్మీపార్వతి



లక్ష్మీపార్వతిని సత్కరిస్తున్న నిర్వాహకులు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మంచి కవితలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని తెలుగు, సంస్కృత అకాడమి అధ్యక్షులు డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. పుణ్యభూమి నాదేశం నమోనమామి పేరిట భారతీయ జీవిత భీమాసంస్థ, నవభారత నిర్మాణసంఘం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ, గాంధీదేశం సోషల్‌వెల్‌ఫేర్‌ట్రస్ట్, రాష్ట్ర ఫోటోజర్నలిస్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని ఠాగూర్ గ్రంధాలయంలో ఆదివారం శతాధిక కవిసమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన లక్ష్మీపార్వతి ప్రసంగిస్తూ కవితలు సమాజానికి మేలు చేసేలా ఉండాలన్నారు. ప్రస్తుతకాలంలోసమాజాన్ని ప్రభావితం చేసే రచనలు అవసరం అన్నారు. కవులు, కళాకారులు తమ వృత్తిద్వారా ప్రజల్లో అలోచనలు రేకిత్తిస్తారని చెప్పారు. తాను ఎన్‌టిఆర్‌పై రాసిన కవితను, ఎన్‌టిఆర్ తనపై రాసిన కవితలను లక్ష్మీపార్వతి గుర్తు చేసుకున్నారు. సాహిత్యసేవను నిరంతరాయంగా కొనసాగిస్తున్న మల్లెతీగ సేవాసంస్థ నిర్వాహకులు కమిలిశ్రీని అభినందించారు. నిర్వాహకులు లక్ష్మీపార్వతిని శాలువాతో సత్కరించి మోమెంటో బహుకరించారు. కప్పగంతు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో గాంధీదేశం వెల్ఫేర్‌ట్రస్ట్ గాంధీ నాగరాజు, ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.సుధాకర్‌బాబు, ఓఎస్‌డిటు గవర్నమెంట్ ఛీఫ్‌విప్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ డాక్టర్ యం.ప్రభాకరరావు, ఎస్.రవికుమార్, తమ్మిన శ్రీనివాసరావు, సాగర్‌శ్రీరామ కవచం, ఆర్.శ్రీనివాసరావు, ఫోటోజర్నలిస్ట్ అసోసియేషన్ ఆనంద్, సత్యవీణ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కొత్తగా టెంపుల్ టూరిజం అభివృద్ధి

## పర్యాటక స్థలాలుగా అటవీప్రాంతాలు

## అధిక ఆదాయం లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేయనుంది. ఇప్పటి వరకూ దేవాలయాలు, పర్యాటక రంగం వేర్వేరుగా ఉండేవి. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా రాష్ట్రంలో టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేయనున్నట్లు శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేర్కొంది. దీంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధికి సైతం నూతన విధానాన్ని రూపొందించనుంది.

మరోవైపు, రాష్ట్రంలోని ప్రముఖ అటవీ ప్రాంతాలను సైతం పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దనుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలైన యాదాద్రి, భద్రాచలం, కాళేశ్వరం, కొండగట్టు, ఐనవోలు, బాసర, వేములవాడకు ప్రతీ ఏటా భక్తులు, యాత్రికులు వేల సంఖ్యలో తరలి వస్తుంటారు. ఈ పుణ్యక్షేత్రాలలో సౌకర్యాలను పెంచడం ద్వారా అధిక సంఖ్యలో పర్యాటకులను ఆకర్శించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పుణ్యక్షేత్రాల పరిసర ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం ద్వారా ఆదాయం సైతం భారీ మొత్తంలో వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే, ప్రస్తుతం రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్శిస్తున్న నాగార్జునసాగర్, కొలనుపాక దేవాలయం, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం వంటి ప్రదేశాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించనుంది. అలాగే, ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని అభివృద్ధి చేసి ఆలయ విశిష్టతను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ ఆలయం పరిసరాల్లో ఉన్న శిథిల ఆలయాలను పునరుద్ధరించేందుకు త్వరలోనే కార్యాచరణ రూపొందించనుంది. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటక శాఖకు చెందిన విలువైన ఆస్తులు వృధాగా పడి ఉన్నాయి. వీటిని సైతం ఆదాయమార్గంగా మలచుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈమేరకు రాష్ట్రంలోని అనువైన అటవీ ప్రాంతాలతో పాటు పర్యావరణహిత పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతారు. వాటిని ఐటీ పరిశ్రమతో సైతం అనుసంధానించనున్నారు.

# రైతుల ఆందోళనను అడ్డుకొంటున్న కేంద్రం

## మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రైతులు న్యాయమైన కోర్కెలపై మాట్లాడే హక్కు కూడా లేకుండా ఢిల్లీలోని నరేంద్రమోడి ప్రభుత్వం అణిచివేతకు గురి చేస్తున్నదని ఈనెల 13న రైతుల ఆందోళన జరగకుండా అడ్డుకుంటున్నదని మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 14న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. దామోదర సంజీవయ్య ట్రస్ట్ చైర్మన్‌గా పలు కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు. రైతులకు కనీసం మాట్లాడే హక్కులేకుండా చేయవద్దని రైతులు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం ఖాయమని ఆయన అన్నారు.

# యాదాద్రిపైకి ఆటోలకు అనుమతి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి కొండపైకి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జెండా ఊపి ఆటోలను అనుమతించారు. నియమించిన కండిషన్స్‌తో ఆటోలను సజావుగా నడుపుకోవాలని ఆటో కార్మికులకు సూచన చేశారు. ఆటోలను కొండపైకి అనుమతించే కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, డిసిసి దేవస్థాన అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆటోలో జిల్లా అధికారులకు ఎక్కించుకొని ఆటో నడిపారు. గత రెండు సంవత్సరాల తర్వాత ఆటోల అనుమతితో ఆటో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కామారెడ్డి జిల్లా ఆస్పత్రి ఘటనలపై విచారణ

## అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

## మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా ఆసు పత్రిలోని ఐసీయూలో రోగిని కరచిన ఎలుక పేరుతో వివిధ పత్రికల్లో వచ్చిన వార్త కథనాల నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు.

ఈ ఘటనపై రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్‌ను విచారణ జరిపి నివేదికను అందించాలని మంత్రి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికా రులను మంత్రి ఆదేశించారు. ప్రగతినగర్‌లో కొత్తగా 150 పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ప్రసాద్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య, వైద్య, ఆరోగ్య భద్రతను ప్రజలకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో డిజిటల్ హెల్త్‌కార్డులను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.

# అధికారంలోకి రాగానే హామీలను మరిచిన సర్కారు

## 2 నెలల నుంచి అందని ఆసరా పెన్షన్లు

## తులం బంగారంపై బడ్జెట్‌లో నిధులు కేటాయింపు నిల్

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ పథకం కింద లబ్దిదారులకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మాట మార్చిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పెద్దింటి ఆడపిల్లకు అండగా ఉండేందుకు షాదిముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాన్ని మాజీ సీఎం కెసిఆర్ ప్రారంభించారని తెలిపారు.

**మైనార్టీలకు మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం**

ఎన్నికల్లో మైనార్టీలకు పెద్ద పీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లోనే మొండి చెయ్యి చూపిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హజ్ హౌస్‌లో ఉమ్రా యాత్రకు వెళ్ళు 10 మంది ముస్లిం యువకులకు అభినందనలు తెలిపి మాట్లాడారు. అల్లా దయతో ఉమ్రా యాత్రను సంతోషంగా ముగించుకొని రావాలన్నారు. హైదారాబాద్ తర్వాత సిద్దిపేటలోనే హజ్ హౌస్ నిర్మాణం చేశామన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ. 4 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి రూ.2.200 కోట్లు కేటాయించి మోసం చేసిందన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# మిర్చికి ముడత తెగులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణలో మిర్చి పంటపై తెగుళ్ల విజృంభిస్తుండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా మిర్చి తోటలకు ముడత తెగులు వ్యాపిస్తోంది. మొక్కలు నాటిన నెల రోజుల వరకూ పంట బాగానే ఉన్నా తెగులు సోకడంతో చెట్టు పెరుగుదల నిలిచిపోయినట్లు పలువురు చెబుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చేతికి రావాల్సిన మిర్చి పంటకు ముడత తెగులు సోకడంతో ఇప్పటికీ పూత కూడా రాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు పెరుగుదల లేక పూత, పిందె, కాయ రావడం లేదని అంటున్నారు. కొన్ని చోట్ల ఒక్కో చెట్టుకు 5 కాయలకు మించి దిగుబడి రావడం లేదని వాపోతున్నారు. దీంతో జగిత్యాల, మెదక్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ తదితర జిల్లాలో తెగుళ్లతో చివరకు మిర్చి తోటలను పశువులకు మేతగా వదలివేస్తున్నారు. గడ్డి దొరక్క అల్లాడుతున్న జీవాలకు కనీసం ఆకులైనా ఉండాలని వదలివేస్తున్నారు. ఒక్కో మొక్క 2 రూపాయల చొప్పున ఒక్క ఎకరానికి గాను నారు కొనుగోలుకు 16 వేల రూపాయలకు పైగా ఖర్చవుతోంది, అంతేకాకుండా పాటు పొలాన్ని సాగుకు సిద్ధం చేసుకునేందుకు ఖర్చులు, ఎరువులు, కూలీల తదతర వాటికి ఎకరానికి 50 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే దాదాపు 900 ఎకరాలకు పైగా తెగుళ్లతో పంట పూర్తిగా నష్టపోగా, మరో వెయ్యి ఎకరాల్లో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయిందని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.



నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

# మహిళా కుటుంబాలకు చేదోడుగా ఆర్థిక కార్యక్రమాలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రభాతవార్త, నల్లగొండ:** మహిళలు కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఆర్థిక కార్యక్రమాలు ఉండేందుకు ఉపాధి నిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వివిధ వ్యర్థాలతో రూపొందించిన చేతి ఉత్పత్తుల శిక్షణ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పురుషుల సంపాదన ఒక్కటే కుటుంబానికి సరిపోదని, అందువల్ల మహిళలు ఆదాయం ఇచ్చే ఉపాధి కార్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదలకు చేదోడుగా నిలిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వివిధ వ్యర్థాలతో ఉత్పత్తుల తయారీలో వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ వ్యర్థాలతో టీ కప్పులు తయారుచేసి మిషన్‌కు అవసరమైన రూ.15లక్షలను తన సొంత నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. టిటిడిసిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో వివిధ వ్యర్థాలతో మహిళలు తయారుచేసిన సుమారు 20 రకాల వస్తువులు ప్రదర్శనలో ఉంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటివరకు 17 కోట్ల మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. రెండు నెలల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలులోకి రానుందన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీలకు కొత్త కోర్సులను నేర్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కలెక్టర్ దాసరి హరిచందన మాట్లా డుతూ.. మహిళలందరూ స్వయంగా ఆర్థిక కార్యక్రమాలు చేసుకున్నప్పుడే స్వయం సమృద్ధి సాధిస్తారని అన్నారు. మహిళలు చేపట్టే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతోపాటు, బైబ్యాక్ విధానంలో అమ్మకం చేసేందుకు అనేక కార్యక్రమాలు ఉన్నాయన్నారు.

# కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయండి

## కాంగ్రెస్ కిసాన్ సెల్ పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి అధినేత కృష్ణా జలాలపై పెట్టిన నల్లగొండ బహిరంగసభను నిరసిస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కె.చంద్రశేఖర్‌రావు దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ చైర్మన్ సుంకెట అన్వేషన్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టులపై వివక్ష చూపిన కెసిఆర్‌కు ఇపుడు మాట్లాడే అర్హత లేదని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 2015 జూన్11న శంకుస్థాపన చేస్తే కేవలం 40శాతం పనులు పూర్తిచేశారని ఇది పూర్తి అయితే నల్లగొండ, రంగారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో 3లక్షల 30వేల ఎకరాలకు సాగు నీరు అందేదని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డి కొడంగలన నారాయణ పూర్ లిఫ్ట్ ఇరిగేసన్ కోసం రూ 245 కోట్లు విడుదల చేశారని మూడు లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

# బిసిల బడ్జెట్ రూ.20 వేల కోట్లకు పెంచాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీల బడ్జెట్ రూ. 8వేల కోట్లు సరిపోదని దానిని రూ. 20వేల కోట్లకు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ.ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కాచిగూడలోని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ రూ.2లక్షల 75 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు రూ.8వేల కోట్లు కేటాయిస్తే ఏ మూలకు సరిపోదని ప్రశ్నించారు. బడ్జెట్‌లో కొత్త స్కీములు ఏమిలేవన్నారు. స్కాలర్ షిప్‌లు, మెస్ చార్జీలను పెంచే ప్రస్తావనే లేదన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ చేస్తామని సీఎం ఇచ్చిన హామి బడ్జెట్‌లో కేటాయించలేదన్నారు. కొత్తగా 119 బీసీ రెసిడెన్సియల్ స్కూల్స్ ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో నిదులు కెటాయించలేదన్నారు. బిసి, ఇబిసి విద్యార్థులకు కూడా ఫీజులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, గవ్వల భరత్ కుమార్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మంచిర్యాల జిల్లా పోలీసులు ఆదివారం నోటీసులు అందించారు. గత వారం రోజుల క్రితం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బాల్కసుమన్ సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్థానిక కాంగ్రెస్ నాయకుల ఫిఇర్యాదు మేరకు మంచిర్యాల పోలీసులు 294బి,504,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో

## డిగ్రీ, పిజి ప్రవేశాలకు

## గడువు 29కి పెంపు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో నేరుగా ప్రవేశాలు తీసుకునే వారికి గడువును పెంచారు. ఈ నెలాఖరు(ఫిబ్రవరి 29) వరకు అవకాశం కల్పించినట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులతోపాటు పీజీలో ఎంఏ, ఎంకా, ఎంఎస్సీ కోర్సుల్లో, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐసీ, పీజీ డిప్లమాతోపాటు పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరం ప్రవేశానికి అడ్మిషనన నోటిఫికేషన్ విడుదల అయినట్టు అధికారులు ప్రకటించారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు కోర్సులు తదితర వివరాలను యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైటోలన పొందుపరచినట్టు అధికారులు తెలిపారు. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూసుకోవాలని అధికారులు సూచించారు. ఫిబ్రవరి 29 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించగా అపరాధ రుసుం రూ. 200తో మార్చి 31 వరకు అవకాశం

## ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో

# అన్ని కులాలు, మతాలకు సమప్రాధాన్యం



గజమాలతో మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్ధరామేశ్వరస్వామిజీ, వేముల వెంకటేష్, దైవజ్ఞశర్మ, శివరాజ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

## శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

## విద్యతోనే వడ్డెరలు అన్ని రంగాల్లో ఎదుగుతారు : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నవయువ నాయకుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని కులాలు, మతాలను సమానం దృక్పథంతో ముందుకు తీసుకువెళుతున్నారని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. వడ్డెరలు వడ్డెరలను ఎస్టీ జాబితా చేర్చాలన్న మీ ప్రధాన డిమాండ్‌తోపాటు సమర్పించి మిగతా వాటిని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. ముఖ్యంగా వడ్డెర్లకు రాష్ట్ర రాజ కీయంలో ప్రమేయముండాలి, ఎదగాలని కోరుకుంటున్నాని అన్నారు. జాతీయ వడ్డెర సంఘం, తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో సంఘం జాతీయాధ్యక్షుడు వేముల వెంకటేష్ సభాధ్యక్షతన వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి అన్న డిమాండ్‌తో ఏర్పాటు చేసిన వడ్డెర ఆత్మగౌరవ సభకు ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, విశిష్ట అతిథి మంత్రి పొన్నం ప్రభాకర్, గౌరవ అతిథులు కర్ణాటక బిసి సంక్షేమశాఖ మంత్రి శివరాజ్ సంగిడె, సిద్ధరామేశ్వరస్వామిజీ తదితరులతో జ్యోతి వెలిగించి ప్రసంగించారు. వేముల వెంకటేష్ అధ్యక్షోపన్యాసంలో వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేరాలన్న ప్రధాన డిమాండ్‌తోపాటు ఏడు డిమాండ్లను సభాపతి, మంత్రి ద్వారా ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అందజేస్తున్నామన్నారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వడ్డెరలు సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో ఎదగాలంటే తల్లిదండ్రులు పిల్లలను అత్యున్నత విద్యావంతుల్ని చేయాలన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్, శ్రీసిద్ధరామేశ్వరస్వామిజీ, దైవజ్ఞశర్మ, వేముల వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ ప్రకటించండి

## ప్రభుత్వానికి ఆర్టీసి కార్మిక సంఘాల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్‌ను ప్రకటించాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. దీనికి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాయి. ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన 2013కు సంబంధించిన వేతన సవరణ బకాయిలు 50 శాతం బాండు డబ్బులు రూ.280 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, గత ప్రభుత్వం పది సవంత్సరాలుగా ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ చేయలేదనీ, ఈ కారణంగా వేతన సవరణ గురించి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరతున్నారు. అలాగే, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేతన సవరణ కోరుతూ ఆర్టీసీ కార్మికులు దాదాపు 43 రోజుల పాటు సమ్మె నిర్వహించారు. దీంతో అప్పటి ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక సంఘాలను ఏకపక్షంగా రద్దు చేసి వాటి స్థానంలో వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఆ తరువాత వెల్ఫేర్ కమిటీలు కూడా నామమాత్రంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో గత ఎన్నికల సమయంలో టీఎస్ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి అసెంబ్లీలో బిల్లును కూడా ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపింది. అయితే, గవర్నర్ అనూహ్యంగా బిల్లుపై న్యాయ సలహాలు కోరుతూ ఫైలును పంపడంతో విలీనం ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. తదనంతరం ఆర్టీసీ కార్మికులు సంఘాలకు అతీతంగా గవర్నర్ కార్యాలయమైన రాజ్‌భవన్ ఎదుట ధర్నా చేయడం తదితర పరిణామాల నేపథ్యంలో బిల్లుకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. ఆ తరువాత అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశం మరోమారు తెరపైకి వచ్చింది. తాజాగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్త టీఎస్ఆర్టీసీ బస్సుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన వేతన సవరణ బకాయిలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.

# తెలంగాణలో 55 లక్షల ఎకరాల్లో యాసంగి

## ఇందులో వరి 40.50 లక్షల ఎకరాల్లో..

## రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో తెలం గాణలో ఇప్పటి వరకూ 101 శాతం మేర సాగైంది. మొత్తంగా అన్ని పంటలూ కలిపి 55 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ తాజాగా నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఇందులో వరి సాధా రణ సాగు 40.50 లక్షల ఎకరాలు కాగా, గత ఏడాదే సమయానికి 48.05 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి.

అయితే ఈ యాసంగిలో గత ఏడాది కంటే తక్కువగా 42 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. అలాగే మొక్కజొన్న 5.64 లక్షల ఎకరాల్లో, జొన్నలు 1.89 లక్షల ఎకరాలు, పప్పుశనగ 2.53 లక్షల ఎకరాలు, వేరుశెనగ 2.04 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ లెక్కన తేల్చింది. ఇక రాష్ట్రంలోనే యాసంగి లో సాగులో అత్యధికంగా నిజామాబాద్ జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఈ జిల్లాలో 4.83 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. తర్వాత నల్లగొండ జిల్లాలో 4.33 లలక్షల ఎకరాలు, కామారెడ్డిలో 2.06 లక్షల ఎకరాలు.

# 'మిస్టర్ బచ్చన్'తో హ్యాట్రిక్ కొడుతున్నాం: రవితేజ




రవితేజ 'ఈగల్' మూవీ ఈనెల 9న విడుదలై అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది. ఈనేపత్యంలో యూనిట్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. ఈసందర్భంగా రవితేజ మాట్లాడుతూ, ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చాలా సంతోషంగా ఉందన్నారు. నా పాత్ర మేకోవర్‌కి చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయని తెలిపారు. కార్తీక్ ఈ కథ చెప్పినపుడే ఆ క్యారెక్టర్‌కు చాలా ఎక్స్ యిట్ అయ్యానని అన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి అభినందనలు అని తెలిపారు. హరీశ్‌శంకర్‌తో వచ్చే మిస్టర్ బచ్చన్‌తో హ్యాట్రిక్ కొడుతున్నామని అన్నారు. ఈసినిమాకు పని చేసినవారందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత టీజీ విశ్వప్రసాద , దర్శకుడు హరీశ్‌శంకర్, హీరోయిన్ కావ్యా థాపర్ తదితరులు తమ అనుభవాలను వివరించారు.

# 'మస్తు షేడ్స్ ఉన్నాయిరా' ట్రైలర్

'ఈనగరానికి ఏమైంది?', మీకు మాత్రమే చెబుతా, సేవ్ టైగర్ చిత్రాల్లో కమెడియన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం.. తాజాగా 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' టైటిల్‌తో ఆయన హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది.. వైశాలి రాజ్ హీరోయిన్. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్‌రెడ్డి, ప్రశాంత్.వి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఫిబ్రవరి 23న



ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ట్రైలర్‌ను హీరో నిఖిల్ చేతులమీదుగా విడుదల చేశారు.. హీరో నిఖిల్ మాట్లాడుతూ, అభినవ్ సెట్‌లో అందరినీ నవ్విస్తూ ఉంటారన్నారు. ఆయనలో చాలా షేడ్స్ ఉన్నాయని తెలిపార. స్నేహితుడిగా అతనంటే చాలా ఇష్టం అన్నారు. విడుదలకు ముందే ఈసినిమాను కొంత మందికి చూపించారని, వాళ్లు చాలా పాజిటివ్‌గా స్పందించారని తెలిసిందన్నారు. తప్పకుండా ఈచిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రాబట్టుకుంటుందన్నారు. అభివన్‌కు ఈచిత్రం హీరోగా మంచి బిగినింగ్‌ను అందించాలని, పెద్దహిట్ కావాలని కోరకుంటున్నానని తెలిపారు. అభినవ్ మాట్లాడుతూ, నా లైఫ్‌లో ఇది స్పెషల్ మూమెంట్ అన్నారు. ఈచిత్ర దర్శకుడు తిరుపతిరావు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు థాంక్స్ అన్నారు. ఈచిత్రంలో పాత్రలు చాలాసహజంగా ఉంటాయన్నారు. నాకు తగ్గ కథ కోసం ఎదురుచూసి ఈసినిమాను ఎంచుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు తిరుపతిరావు, నిర్మాత కాసుల భవానీ తదితరులు మాట్లాడారు.. అందరూ తప్పకుండా ఫ్యామిలీతో చూడదగ్గ చిత్రమన్నారు.. అన్నివర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉందన్నారు..

# 'షరతులు వర్తిస్తాయి' నుంచి సాంగ్


చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించిన ఈచిత్రానిన స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది.. తాజాగా ఈమూవీ నుంచి 'పాల పిట్టల్లె ప్రేమే వాలె' అనే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ దర్శ కుడు దేవా కట్టా రిలీజ్ చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈసాంగ్‌ను రిలీజ్ చేయటం హ్యాపీగా ఉందన్నారు. చైతన్య నాకు ఇష్టమైన యాక్టర్ అని అన్నారు. ఈసినిమా నంచి




ఇప్పటి దాకా రిలీజ్ చేసిన టీజర్, మ్యారేజీ సాంగ్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కంటెంట్ చూస్తుంటే ఇదొక మంచి రూటెడ్ మూవీగా అర్ధమవుతోందని అన్నారు. ఈచిత్రం సైలెంట్‌గా రిలీజ్‌కు వచ్చి పెద్ద సక్సెస్ అయ్యే సినిమాగా అన్పిస్తోందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ విషెస్ అని తెలిపారు. హీరో చైతన్యరావు మాట్లాడుతూ, నాకు బాగా ఇష్టమైన మూవీ అన్నారు. సైలెంట్‌గా థియేటర్లలో కి వచ్చి సక్సెస్‌ను అందుకోబోతున్నామని చెప్పారు. పాలపిట్టల్లె సాంగ్ చాలా గమ్మత్తుగా ఉంటుందని తెలిపారు. వింటూ ఉంటే ఈ పాట అందరికీ నచ్చుతుందన్నారు.దర్శకుడు కుమారస్వామి, లిరిసిస్ట్ మల్లెగోడ గంగా ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# 'ఊరు పేరు భైరవకోన' ఫాంటసీ అడ్వెంచర్

సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ 'ఊరు పేరు భైరవకోన'.. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. కావ్యథాపర్, వర్ష బొల్లమ్మ హీరోయిన్లు.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మించారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుప్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఈచిత్రం ఫిబ్రవరి 16న విడుదల కానుంది.



ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, ఇలాంటి అద్భుతమైన చిత్రాన్ని నాకు ఇచ్చిన దర్శకుడు విఐఆనంద్‌గారికి థాంక్స్ అన్నారు. దాదాపు రెండున్నరేళ్ల పాటు ఈసినిమా కోసం కష్టపడ్డారన్నారు. ఆయన మొదటి సినిమాకూడ నాతోనే చేయటం గర్వంగా భావిస్తానని అన్నారు. ఇది చాలా స్పెషల్ మూవీ అని, ఫాంటసీ, సూపర్ నాచురల్ ఎలిమెంట్స్ ఉన్న మంచి కమర్షియల్ తెలుగు సినిమా అన్నారు. ఈసినిమాపై చాలా నమ్మకంతో ఉన్నామన్నారు.. కార్యక్రమంలో నిర్మాత అనిల్ సుంకర, దర్శకుడు విఐ ఆనంద్, సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో షూట్ పూజాహెగ్డే



# రావు బాల సరస్వతికి ఘంటసాల పురస్కారం

మా శోభనాచల స్టూడి యోస్ బ్యానర్ లో తీసిన లక్ష్మయ్య, కీలుగుర్రం సినిమాలకు ఘంటసాలను సంగీత దర్శకుడిగా తొలి పరిచయం చేయటం మా అదృష్టమని ప్రముఖ సినీ నిర్మాత ఎస ఆర్ అనూరాధ దేవి (సీనియర్ నటి కృష్ణవేణి కూతురు) అన్నారు. ఆదివార ఉదయం ఘంటసాల స్వర్ణో త్సవ వర్ధంతి సందర్భంగా ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఘంటసాల సంస్మరణలో భాగంగా ఆయన సమకాలీన, తొలి తెలుగు సినీ నేపథ్యగాయని రావు బాల సరస్వతిదేవిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు.. 95 సంవత్సరాల వయస్సు రీత్యా మణికొండలోని ఆమె నివాసంలో సన్మాన కార్యక్రమం జరిపారు.. ముఖ్యఅతిథిగా అనూరాధా దేవి మాట్లాడుతూ, అమ్మ, రావు బాల సరస్వతి ఎంతో అన్యోన్యమైన స్నేహితులు అన్నారు. ఇద్దరూ గాయకులే కాబట్టి ఎపుడు కలిసినా సంగీత చర్చలే జరిగేవని ఇద్దరూ పోటాపోటీగా పాడుతూ అందరినీ అలరించేవారని అనానరు. గాయకుడుగా రాణిస్తున్న ఘంటసాలలో గొప్ప సంగీత దర్శకుడిని గుర్తించి సహకారం అందించామన్నారు. వరుసగా మా చిత్రాలకు ఆయనే బాణీలు అందించారని అన్నారు. ఆ తర్వాత ఆయన ఎన్నో గొప్ప చిత్రాలకు సంగీత దర్శకుడిగా పనిచేశారన్నారు.. గొప్పఖ్యాతి నార్జించారన్నారు.. ఘంటసాల స్వర్ణమయం అని ప్రస్తుతించారు.. కార్యక్రమంలో దర్శకుడు చంద్రమహేష్ మాట్లాడుతూ, గొప్పగాయనీమణిని సత్కరించే అవకాశం రావటం పూర్వజన్మసుకృతమన్నారు. సినీ చరిత్రకారిణి లక్ష్మీప్రియ మాట్లాడారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు, ఎన్‌విఎస్ సూరా ్యరావు, సూర్య బుచ్చిబాబు, సంగీతాభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా మురళీమోహన్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్

డాక్టర్ మురళీమోహన్ 50 ఇయర్స్ ఆఫ్ ఫిల్మ్ ఎక్స్‌లెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రఖ్యాత నటుడు, నిర్మాత మురళీమోహన్ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శిల్పకళా వేదికలో గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కృష్ణంరాజు సతీమణి, గురవారెడ్డి, నర్సాపురం పార్లమెంట్ సభ్యుడు రఘురామ కృష్ణరాజు, సుజనా చౌదరి, కోటా శ్రీనివాసరావు, కీరవాణి, అశ్వనీ దత్, రాజమౌళి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.. ఈసం దర్భంగా 50 మురళిలతో కూడిన దండతో మురళీమోహన్‌ను సత్కరించారు. 50 ఏళ్ల క్రితం తనకు తొలి అవకాశం ఇచ్చిన అట్లూరి పూర్ణచంద్రరావుకు మురళీమోహన్ ఈసందర్భంగా కారును బహుమతిగా అందించారు..



అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, తనకు ఆరోగ్యం సహకరించకపోయిన మురళీమోహన్‌గారిపై ఉన్న ప్రేమ నన్ను ఇక్కడకు వచ్చేలా చేసిందన్నారు. 80 ఏళ్ల వయస్సుల కూడ ఆయన చాలా ఉత్సాహంగా నటిస్తున్నారని అన్నారు.. ఆయనలో నాకు నచ్చింది క్రమశిక్షణ,నిజాయితీ, జయాపజయాలను ఒక్కటిగా తీసుకోవటం ఆయనకున్న గొప్ప వరాలు అని అన్నారు. ఆయన్ని ఉన్నత శిఖరాలకు చేర్చింది కూడ ఈ నిజాయితీనే అన్నారు. యువత ఆయన్నుంచి ఇవన్నీ నేర్చుకోఆవలన్నారు. సహజమైన నటుడు అని అన్నారు. మన పక్కింటి వ్యక్తిలా అందరి గుండెల్లో నిలిచి పోతారన్నారు. సకుటుంబం, సపరివారసమేతంగా చూసే లా సినిమాలు రాయండి అని, తీయండి అని కోరారు. కుటుంబాలను, సంస్కృతి, సంప్రదాయాలను దృష్టిలోపెట్టుకుని సినిమాలు తీయాలన్నారు. పివి నరసింహారావుగారి ముందు చూపువల్లనే నేడు దేశం ఇంత ముందుకు సాగిందన్నారు. ఆయనకు భారతరత్న రావటం చాలా ఆనందకరమైన విషయమని తెలిపారు. చంద్రబాబు నాయుడు సంస్కరణవల్ల నేడు హైదరాబాద్ టెక్నాలజీ, ఫైనాన్షియల్, ఇండస్ట్రీ హబ్‌గా మారిందనానరు. ప్రతిభను ప్రోత్సహించటం సమాజ కర్తవ్యం అని అన్నారు. సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, మురళీమోహన్ ఇప్పటికే 40 ఏళ్ల కుర్రాడిలా ఉంటారన్నారు. ఇక్కడ చూస్తుంటే పాతరోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. మురళీమోహన్‌గారి 50ఏళ్ల వేడుకలో తాను పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన చాలా అరుదైన వ్యక్తి అని అన్నారు. తెలుగు ప్రజలందరి తరపున ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు చెప్పారు. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరిపించటం సంతోషంగా అన్పిస్తోందన్నారు. నేను ఇవాళ ఈస్థాయిలో మీ ముందు ఉన్నానంటే అట్లూరి పూర్ణచంద్రరావు గారు పెట్టిన భిక్ష అన్నారు. 1973లో ఆయన నాకు హీరోగా అవకాశం ఇచ్చారని గుర్తుచేసుకున్నారు.. ఇండస్ట్రీలో నన్ను నిలబెట్టింది దాసరి నారాయణరావుగారే అని అన్నారు. వీరిద్దరినీ నా జీవితంలో మర్చిపోలేనని చెప్పారు.. ప్రదీప్ కుటుంబం ఈకార్యక్రమం కోసం కష్టపడ్డాం న్నారు. ప్రభ, జయచిత్ర, కవిత, మువ్వా వెంకటేశ్వర చౌదరి, అట్లూరి పూర్ణచంద్రరావు, కృష్ణప్రసాద , మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, సీనియర్ నటుడు ప్రదీప్, శివకుమార్, నిహారిక, ఆదిత్యరవి, జర్నలిస్టు ప్రభు, పొట్లూరి శ్రీనివాస్, కొల్లి రాము, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# 'మిస్టర్ బచ్చన్' కీలక షెడ్యూల్ కంప్లీట్

మాస్ మహారాజా రవితేజ, స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్, టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మ్యాజికల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్టు 'మిస్టర్ బచ్చన్'.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా టీం ఒక కీలక షెడ్యూల్‌ను కంప్లీట్ చేసింది.. రవితేజతో పాటు ఇతర తారాగణంతో ఈసినిమాలోని చాలా ముఖ్యమైన సన్ని వేశాలను



ఈ షెడ్యూల్‌లో అద్భు తంగా చిత్రీకరిం చారు. అనంతరం టీం మాస్ మహారాజ రవితేజ తో కలిసి పబ్లిక్ బ్లాక్ బస్టర్ ఈగిల్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. రవితేజ పూర్తిగా డిఫరెంట్ లుక్‌లో కన్పించనున్న ఈసినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయినగా నటిస్తోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. పనోరమా స్టూడియోస్, టి–సిరీస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని సమరి ్పస్తున్నాయి.. మిక్కీజె.మేయర్ సంగీతం అందిస్తున్నారు..

# 'స్వయంభూ' కోసం హార్స్‌రైడింగ్ స్టార్ట్ చేశా: సంయుక్త

హీరో నిఖిల్ తన 20వ చిత్రం స్వయంభూలో లెజండరీ యోధుడి పాత్రను పోషించటానికి ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపుస్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు.. అతనితో పాటు నటి సంయుక్త కూడ కొన్ని స్టంట్స్ చేయనుంది.. అందుకోసం గుర్రపు స్వారీ నేర్చుకునే ప్రయాణాన్ని ప్రారంభించారు.. నా తదుపరి చిత్రం స్వయంభూ కోసం నేను గుర్రపు స్వారీ నేర్చుకుంటున్నాను.. ఇది అద్భుతమైన ప్రయాణం.. మేమంతా ఒక టీంగా కలిసి పనిచేస్తున్నా మంటూ ఆమె పేర్కొంది.. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. స్వయంభూ అత్యుత్తమ సాంకేతిక, ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందుతోంది.. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌ల షూటింగ్ జరుపుకుంటోంది.. నిఖిల్‌తోపాటు ఇతర తారాగణం షూటింగ్‌లో పాల్గొంటున్నారు.



# 'ప్రవీణ్ ఐపిఎస్' ట్రైలర్ రిలీజ్

ప్రవీణ్ ఐపిఎస్ (ఇక ప్రజాసేవలో) మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను రామానాయుడు స్టూడియోస్‌లో జరిపారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రవీణ్ ఐపిఎస్ ట్రైలర్‌ను సీనియర్ దర్శకుడు సి.ఉమామహేశ్వరరావు , ప్రొడ్యూసర్ వివేక్ కూచిభొట్ల విడుదల చేశారు. సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పలువురు వక్తలు పేర్కొనా ్నరు.. కాగా ఐరా ఇన్ఫోఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై మామిడాల నీల ప్రొడ్యూసర్‌గా నిర్మితమైన ఈచిత్రం ఈనెల 16న రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా ఉమామహేశ ్వరరావు మాట్లాడుతూ, ఈచిత్రం హృదయాలను కదిలిస్తుందన్నారు.. చాలా మంది ఆదర్శాల కోసం సినిమాలు తీస్తే వాటిని జనం ఆదరించరని ఒక తప్పుడు అభిప్రాయం ఉందని మాలపిల్ల ,రైతుబిడ్డ వంటి సినిమాల్లో ఆదర్శమే చూపించారని అన్నారు. ఆదర్శం అనేది జన హృదయాలను తాకుతుందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత వివేక్ కూచిభొట్ల, డాక్టర్ అరుణ, హీరో నంది కిశోర్, దర్శకుడు దుర్గాదేవ్ నాయుడు, హీరోయిన్ రోజా, ఎఎస్‌కెఐఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ కొల్లూరి సత్తెయ ్య తదితరులు ఈ సినిమా మంచి హిట్ కావాలని కోరుకున్నారు.






వ్యాపారం యువతరం జపిస్తోన్న మంత్రం ఈమెదీ అదే కల. దాన్ని నెరవేర్చుకోవడానికి 'కేఫ్'ని ఎంచుకుంది. స్థానిక, విదేశీ సంస్థలతో పోటీపడుతూ నెలకు లక్షల్లో ఆర్జించే స్థాయికి ఎదిగింది. కస్తాల దివ్య! ఈ 21 ఏళ్లమ్మాయి ప్రయాణమిది!

అమ్మానాన్నలది వ్యాపార నేపథ్యం. వాళ్లని చూసే దివ్యకీ వ్యాపారంపై ఆసక్తి కలిగింది. వీళ్లది హైదరాబాద్. చదువుతున్నప్పుడే ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించేది. ఐబిఎస్‌లో బిబిఎ చేసిన తను మాస్టర్స్ కోసం యూకె వెళ్లింది. అప్పటికే 'కేఫ్' ప్రారంభించాలనుకుంటున్న తనకు అది ఎలా ఉండాలన్న స్పష్టత అక్కడే వచ్చింది.

# కమ్మని కాఫీ కలల వ్యాపారం

'కాఫీ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం. తాగామని అనిపించడం వేరు. ఆస్వాదించడం వేరు. నేను రెండో అనుభూతి కలినపంచాలనుకున్నా. అందుకే 'టేక్ అవే' విధానానికి ప్రాధాన్యమిచ్చా. పేరు దగ్గర్నుంచి.. ఏమేం అందించాలన్న దానిపై సొంతంగా పరిశోధన చేశా. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టాలని అనుకోలేదు. అందుకే ఎక్కడ పెట్టాలన్న దానిపై చాలా వెదికా. చివరికి ఐబిఎస్ క్యాంపస్‌లో 9 నెలల క్రితం 'హికే కేఫ్' తొలి అవుట్‌లెట్ ప్రారంభించా. అందుబాటు ధర, మార్కెట్‌లో దొరికే బ్రాండ్ తరహా రుచి ఈ రెంటికి ప్రాధాన్యమిచ్చా. నేను చదివిన కాలేజీనే కాబట్టి, జూనియర్లు, స్నేహితుల సాయం తీసుకోవడం.. కాలేజ్ క్లబ్స్‌లో పోస్టర్లు పెట్టడం ద్వారా మార్కెటింగ్ చేయించుకున్నా అంటోన్న దివ్య మరో మూడు నెలల్లోనే నగరంలో మరో అవుట్‌లెట్ ప్రారంభించింది.



### చెలి చిట్కా

ఒక చెమ్చా బైకార్బొనేట్ పొడిపి మరోచెమ్చా సర్ఫ్ పొడిని పావు లీటరు నీటిలో కరిగించుకొని ఆ ద్రవంలో వజ్రాల్ని ముంచి మెత్తని బ్రిజిల్స్‌వున్న పాత బ్రష్‌లతో శుభ్రం చేసుకోవచ్చు. అలా శుభ్రపరచిని ఆభరణాల్ని ఎండలో వుంచకుండా కాటన్ క్లాత్‌లో తుడవాలి.

# అరుదైన స్టాంపుల సేకరణ చేస్తూ..



రామాయణమంతా రామయ్య గొప్పతనం చెబితే.. సుందరకాండ మాత్రం హనుమ సాహసాల్ని వివరిస్తుంది. సంకల్పం ఉంటే సాగరాలనే జయించ వచ్చని చెబుతుంది. సుందర కాండపై ఇష్టంతో రామాయణాన్ని ప్రేమించి అరుదైన స్టాంపుల సేకరణ మొదలుపెట్టారు కర్ణాటకకు చెందిన శ్రీదేవి. వీటిని ప్రస్తుతం బెంగళూరులో ప్రదర్శిస్తున్న సందర్భంగా ఆ విశేషాలని పంచుకున్నారిలా..

రామాయణాన్ని అమ్మ నోట వినడం అంటే మహా ఇష్టం. అందులోనూ సుందరకాండ చెబుతుంటే మైమరిచి వినేదాన్ని. తను చనిపోయినా.. ఆ లోటు లేకుండా చేశాయీ స్టాంపులు. అందుకే 20 ఏళ్లుగా వాటినీ ప్రేమించడం మొదలుపెట్టా. చాలామంది రామాయణాన్ని భారతీయ ఇతిహాసాలకే పరిమితం చేస్తారు. కానీ కెనడా, ఇండోనేషియా, మలేసియా, ఫిలిప్పీన్ దేశాల సంస్కృతిలోనూ రామాయణ పాత్రలని పూజిస్తారు. గౌరవిస్తారు. 2004లో మా మేనకోడల్ని పలకరించడానికని కెనడా వెళ్లా. అక్కడ లంకలో బందీ అయిన సీతను హనుమ కలిసిన సందర్భానినన ఓ స్టాంపుగా ముద్రించారు. ఆశ్చర్యపోయాను! చెడుపై మంచి విజయానికి గుర్తుగా కెనడా ప్రభుత్వం ఆ స్టాంపులను ముద్రించిందట. అది కూడా అచ్చంగా భారతీయశైలిలో ఉండటం చూసి ముచ్చటేసింది. వెంటనే అక్కడి పోస్టాఫీసులో రూ.5 నుంచి రూ. 20 వేల విలువైన స్టాంపులను కొన్నా. అలా నా 45వ ఏట నుంచీ స్టాంపుల సేకరణ మొదలు పెట్టా.

**రామాకిన్ వారి పాఠ్యాంశం...** ఇండోనేసియా సంప్రదాయ నృత్యాలు, నాటకాల్లో.. రామాయణానినన కథాంశంగా ప్రదర్శిస్తుంటారు. థాయ్‌లాండ్ జాతీయ పురాణ పుస్తకంగా రామాకిన్ (రామాయణం)ను నేటికీ పాఠ్యపుస్తకాల్లో బోధిస్తుంటారు. ఇలాంటి పుస్తకాలను ఆన్‌లైన్‌లో సేకరించి, వాటిల్లోని చిత్రాలనూ స్టాంపుల సేకరణలో ఉంచా. మరికాస్త వెనక్కి వెళ్లి.. స్వాతంత్ర్యానికి పూర్వ రాచరిక పాలనలోని స్టాంపులూ సేకరించా. రాజస్థాన్‌లోని హనుమగఢ్‌లో గ్రామాలన్నీ తిరిగి హనుమాన్ ఉన్న స్టాంపులను సేకరించా ఇప్పటివరకూ నా వద్ద రూ.5ల నుంచి వేల రూపాయల విలువైన స్టాంపులున్నాయి. ఏ దేశంలో వీటిని వేలం వేసినా కొంటూ ఉంటా. వీటికోసం ప్రతినెల రూ.10వేల వరకూ ఖర్చు చేస్తుంటా. మరో పక్క నాణేలూ సేకరిసునతన్నా. తాజాగా మలేసియా ప్రభుత్వం ముద్రించిన రూ.10 నాణేన్ని రూ12 వేలకు కొన్నా.

**అమ్మ గుర్తుగా...** మా అమ్మ చనిపోయినప్పుడు ఏడుపురాలేదు. ఎందుకంటే ఆమె ఇచ్చిన స్ఫూర్తి నాకు స్టాంపుల రూపంలో కనిపిస్తూనే ఉంది. అశోకవనంలో ఉన్న సీత స్టాంప్‌ని చూస్తే.. ఎంతటి కష్టంలోనైనా విశ్వాసాన్ని కోల్పోని అమ్మే గుర్తుకు వస్తుంది. నేటికీ సంస్కృతులు, సంప్రదాయాలు పాటించే ఏ దేశమైనా రామాయణాన్ని ఓ జీవన సారంగా అనుసరిసూనతనే ఉంది. అలాంటి రామాయణాన్ని స్టాంపుల ద్వారా ప్రచారం చేయటమే నా ఆశయం. ఇప్పటివరకూ దాదాపు 12 వేలకు పైగా స్టాంపులు ప్రదర్శనకు ఉంచా. కేంద్ర తపాలా కార్యాలయం ఇస్కాన్ వంటి సంస్థలూ గౌరవ సభ్యురాలిగా నన్ను గుర్తించడం సంతోషంగా అనిపిస్తోంది.




# ఒత్తిడికి రెండు నిమిషాల వ్యాయామం



ఒత్తిడి మనకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. నిద్రలేమి, నెలసరి సమస్యలు.. ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటు మాయం.

కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ పక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మదింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ చిన్న చిన్న వార్మప్‌లు.. నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. ◆. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి. కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది. ◆. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతుక్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడుతుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి. లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి, ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని తగ్గిస్తాయి.





# సిరిమువ్వల సందడితో..

వర్ణభరితమైన వస్త్రంతో తయారు చేసిన కల్హాపూరి పాదరక్షలకు అదనపు హంగులద్దుతున్నారు డిజైనర్లు. వెండి లాకెట్లకు చివర్లలో మువ్వలద్ది మరీ.. కొత్త సోగసులిస్తున్నారు. వీటిని ధరించిన పాదాల అందం రెట్టింపు అవుతుంటే వేసే ప్రతి అడుగూ.. ఉత్సాహం మోసుకొస్తుంది. ఈ సిరిమువ్వల చప్పుడు మీ మనసునూ, దోచేయడం ఖాయం.










# ఇంటి పనులు చేసి పెట్టే సంస్థలు

పండుగలకు, వేడుకలకు ఇల్లు శుభ్రం చేయటం, పిండి వంటలు.. ఇలా ఎన్నో పనులుంటాయి. అన్ని పనులూ మనమే చేసుకునేంత సమయం, ఓపిక ఉండకపోవచ్చు. ఇక ఉద్యోగినుల గురించి చెప్పక్కరలేదు. కానీ ఇప్పుడు ఆ పనులన్నింటినీ సులువుగా చేసిపెట్టే ఆన్‌లైన్ సేవా సంస్థలూ బోలెడు వచ్చేశాయి.



✸ ఇంటి మొత్తాన్ని డీప్‌క్లీన్ చేయాలంటే కొంచెం కష్టమే. కొందరిని డస్ట్ అలర్జీ వంటి సమస్యలూ వేధిస్తాయి. ఈ ఇబ్బంది లేకుండా 'నో బ్రోకర్', 'అర్బన్ కంపెనీ, 'సఫాయివాలే', క్వాలిటీ వంటి ఆన్‌లైన్ సర్వీసులని బుక్ చేసుకుంటే వారే వచ్చి వంటగది, బాత్‌రూమ్‌లు, బాల్కనీలు లేదా ఇల్లంతా అయినా సరే శుభ్రం చేసేస్తారు. శ్రమ తగ్గుతుంది. పండగ సమయాన్ని పిల్లలతో కలిసి ఆనందించొచ్చు.

✸ పండగంటే బంధువుల రాక తప్పనసరి.. వాళ్లు వచ్చే సమయానికి ఇంట్లో ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, సోఫాలు, ఎసిలు రిపేర్ అయి ఉంటే బాగుంటుందా? ఆ సమయానికి ఇబ్బంది పడకూడదంటే.. 'హెల్పర్, మిస్టర్ రైట్ వంటి ఆన్‌లైన్ యాప్స్‌లో సర్వీస్ బుక్ చేసుకోవచ్చు. పండగకి ఇంటికి కొత్త పెయింటింగ్ వేయించాలంటే 'పెయింట్ మై వాల్స్', 'నిపాన్ పెయింట్స్', 'డెక్కన్ క్లాప్' వంటి సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ఇంట్లో చెదలవల్ల ఇబ్బంది పడుతుంటే హాయ్‌కేర్, రెంటోకిల్, జిమ్‌బర్ వంటి పెస్ట్ కంట్రోల్ సర్వీసులని ఆశ్రయించవచ్చు.

✸. ఈ సమయంలో ప్రత్యేకంగా కనిపించాలనుకుంటే, పెడిక్యూర్, మానిక్యూర్, ఫేషియల్, స్పా, హెయిర్ కట్ వంటి సేవలను అందించే 'యస్ మేడమ్', మేక్ ఓ, గ్లామెరా వంటి యాప్‌లు ఎన్నో అదుబాటులో ఉన్నాయి. అలానే బాల్కనీని అందంగా తయారుచేసే ఆన్‌లైన్ సంస్థలూ అనేకం ఉన్నాయి. కావాలనుకుంటే ఆన్‌లైన్లో వెతికేయండి.

# మూడు పదులు దాటాయా !



మూడు పదుల్లోకి అడుగుపెడితే చాలు.. చాలామంది మహిళలకు జీవితంపై బోలెడు సందేహాలూ, భయాలూ మొదలవుతుంటాయి. అయితే, తమని తాము తెలుసుకోవడానికీ, భవిష్యత్తు ప్రయాణాన్ని మరింత ఆనందంగా గడపడానికీ ఇదే మంచి సమయం అంటారు మానసిక నిపుణులు.

**మిమ్మల్ని మీరు ప్రేమించుకోండి:** 30లోకి వచ్చారో లేదో జీవితమంతా చూసేశామన్నంత నిరాశ కొందరిలో కనిపిస్తుంది. బరువు పెరగడం, వయసుతో పాటు వచ్చే హార్మోన్ల సమస్యలు, ఇతరత్రా ఆసక్తులను కోల్పోవడం వంటివెన్నో దీనికి కారణం. అలాగని ఇతరులూ అదే దృష్టితో చూస్తున్నారని అనుకోవద్దు. భవిష్యత్తు సంతోషంగా సాగిపోవాలంటే..మిమ్మల్ని మీరు ప్రేమించుకోవాలి. అందుకు ఇదే మంచి సమయం మరి.

**అభిరుచులు అలవరుచుకోండి :** యవ్వనంలో ఏదో సాధించాలన్న తపన. కారణాలేవైనా.. అప్పుడది చేయలేకపోయి ఉండొచ్చు. మూడు పదులు దాటేసరికి వ్యక్తిగతంగానే కాదు, వృత్తినైపుణ్యంలోనూ మంచి స్థాయిలోనే ఉంటాం. కాబట్టి.. తీరిక చేసుకుని మరీ మీదైన అభిరుచిని పెంచుకోవడానికి ప్రయత్నించండి. సంగీతం వినడం, నేర్చుకోవడం, పుస్తకం చదవడం, రాయడం.. ఏదైనా కావొచ్చు. లేదంటే ఒకప్పుడెప్పుడో మిమ్మల్ని ఆకట్టుకుననన అంశాలేవైనా ఉంటే వాటిపై పట్టు చేజిక్కించుకుంటే మానసిక సంతృప్తి మిగులుతుంది.

**ఆరోగ్యమూ ముఖ్యమే:** భవిష్యత్తులో ఎముకలు గుల్లబారకుండా కాల్షియంతో గట్టిపడేలా చేయా ల్సిందీ ఇప్పుడే కాబట్టి ఆరునెలలు లేదా ఏడాదికో వైద్య పరీక్షలు చేయించుకోండి. ఏ మాత్రం అనుమానం వచ్చినా నిర్ధరించుకోండి. బరువు మీద ఓ కన్నేసి ఉంచండి. వ్యాయామం మీద దృష్టిపెట్టండి.

# చేతులు కాలవిక !



కూర, చారు లాంటివి ఏం చేస్తున్నా.. మధ్యమధ్యలో కలియతిప్పడం తప్పనిసరి. లేదంటే.. అడుగంటుతుంది. అలా కలియబెట్టడానికి మూత తీసినప్పుడు.. దాన్ని మరో పాత్ర మీద పెడితే జిడ్డు అంటుతుంది. మరో చేత్తో పట్టుకుందామంటే సౌఖ్యంగా ఉండదు. ఈ ఇబ్బందిని తొలగించడానికి వచ్చిందే మల్టీ ఫంక్షనల్ లిడ్ హోల్డర్. ఈ స్టాండ్‌లో మూత, గరిటె రెండూ పెట్టేయొచ్చు. బాగుంది కదూ.. నచ్చితే మీరూ

# ఉల్లిపొట్టుతోఆరోగ్యం..

ఇంట్లోవంటచేసేటప్పుడుకచ్చితంగా ఉల్లిపాయ వేయాల్సిందే. తర్వాత వాటి పొట్టుని పారేస్తాం. కానీ దాంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోనాలూ ఉన్నాయి. అవేంటో చూసేద్దాం.

◆ కొన్ని సార్లు అలర్జీల కారణంగా పాదాలు దురద పెడుతుంటాయి. అలాంటప్పుడు ఉల్లి, వెల్లుల్లి పొట్టును గోరువెచ్చని నీటిలో వేసి పాదాలను ఆ నీటిలో ఉంచితే చాలు. దీనిలోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి.

◆. చాలామందిలో నిద్రలేమి సమస్య ఉంటుంది. దాన్ని తగ్గంచడానికి ఉల్లిపొట్టు ఉపయోగపడుతుంది. దీనిలోనూ పోషకాలూ, ఖనిజాలూ నిండుగా ఉంటాయి. ఒక కప్పు నీటిని వేడి చేసి అందులో ఉల్లిపొట్టు వేసి మూడు నిమిషాలు మరగనివ్వాలి. అందులో కాస్త నిమ్మకాయరసం, తేనె జోడించి ఆరోగ్యకరమైన టీని ఆస్వాదించవచ్చు. ఇది ఇంద్రియాలను శాంతపరిచి, కమ్మని నిద్రని అందిస్తుంది.

ఆ. పొట్టు మరిగించిన నీళ్ల క్రిమిసంహారకంగా పనిచేస్తాయి. గొంతులో నొప్పి, మంటను తొలగిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. గొంతు ఇన్‌ఫెక్షన్లు రావు.

# ప్రకృతి

భూమిరాపోనలో
వాయుః ఖం
మనోబుద్ధిరేవచ !
అహంకార ఇతీయం మే భిన్నా
ప్రకృతిరష్టధా !!

ఇది భగవద్గీత ఏడవ అధ్యాయములోని నాలుగవ శ్లోకం. దీని అర్థం భూమి నీరు, అగ్ని, వాయువు ఆకాశము, మనస్సు బుద్ధి, అహంకారము అని నా ప్రకృతి ఎనిమిది విధములుగా కలదు దీన్ని అపరా ప్రకృతి అని లేక జడ ప్రకృతి అని అంటారు. ఇది కాక ఈ సంపూర్ణ జగత్తును ధరించునట్టి మరొక ప్రకృతి కలదు అదేయేనా జీవరూప 'పరాప్రకృతి' లే చేతన ప్రకృతి అని తెలిసికో అని శ్రీకృష్ణుడు తదుపరి శ్లోకంలో అర్జుననకు చెబుతాడు. అంటే దేవడిని ఒక నాణెంగా భావిస్తే దాని ఒక వైపు అపరా ప్రకృతి, మరొక్కవైపు పరా ప్రకృతి అపరాప్రకృతిలో భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు బుద్ధి, అహంకారము ఉన్నాయి. అవి ఉన్నట్లు అందరూ అంగీకరిస్తారు. అంటే దైవం ఉన్నట్టు అందరూ అంగీకరిసూనతన్నట్లే కదా? ఇక రెండవ వైపు అంటే దైవం కున్న పరాప్రకృతిని కొందరు అంగీకరింపకపోవచ్చు. అంత మాత్రాన వారు నాసికులవుతారా? తమకు తాము నాసికులుగా వారు పేర్కొనవచ్చు, కానీ దైవానికి ఉండే రెండు వైపులనూ చూసినవారు వారిని నాస్తికులుగా పేర్కొని వారిని అవహేళన చేయవచ్చా? దైవానికున్న మరోవైపుని కూడా వారు గ్రహించే విధంగా కృషి చేయాలి. భగవద్గీతా సారాన్ని గ్రోలినవారంతా ప్రతి దాన్ని గుడ్డిగా నమ్మటం కన్నా నాస్తికులుగా ఉండటమే మంచిదంటాడు. ప్రపంచ ప్రఖ్యాత హిందూ ప్రబోధకుడు స్వామి వివేకానంత. నాస్తికులపట్ల ఎంతో ఉదారంగా వనయవహరించి ప్రేమను పంచాడు భగవాన్ సత్యసాయి. దేవుడున్నాడని నమ్మే వారిలో ఎంతరో మోసగాళ్ళున్నారు. దేవడు లేడనే నాస్తికుల్లో ఎందరో పరోపకార పరాయణులున్నారు. హేతువాదులు, నాస్తికులు, ఆస్తికులు ఎవరైతే నేమి? అందరూ భగవంతుని పిల్లలే మేము ఆసికులం అంటూ ఇతరులను మోసగిస్తున్న వారిని ఆయన ప్రేమించాడు. మేము నాస్తికులం అంటూ పరోపకారం చేస్తున్న వారిని ఆయన శిక్షించడు. ఎవరి కర్మకు తగిన ఫలం వారికిస్తాడు.



- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# మేలు చేసే మునగాకు !



మునగాకు తింటే ఎముకలు బలంగా మారతాయి. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. ఇలా ఈ ఆకు వల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయంటూన్నరు నిపుణులు.

◆ మునగాకులో బీటా కెరొటిన్ దండిగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యాన్ని కపాడుతుంది.

◆. ఈ ఆకుల నుంచి ఇనుము పుష్కలంగా లభిస్తుంది. కూర, పప్పు, వేపుడు, పొడి.. ఇలా వివిధ రకాలుగా మునగాకును ఆహారంలో చేర్చుకుంటే రక్తహీనత సమస్య ఎదురుకాదు.

◆. పాలతో పోలిస్తే మూడొంతుల క్యాల్షియం ఇందులో అధికంగా ఉంటుంది. 100 గ్రాముల మునగాకు నుంచి దాదాపు నాలుగు వందల మైక్రోగ్రాముల క్యాల్షియం అందుతుంది. దీనినన పొడిలా, కూరల్లో వేసుకుని తీసుకుంటే ఎముక సంబంధ సమస్యలు తలెత్తవు.

◆. మునగాకులోని కొన్ని రసాయనాలు రక్తనాళాలు గట్టిగా మారకుండా చూస్తాయి. వీటిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించే ఔషదగుణాలుంటాయి.

◆. దీనిలోని పీచు ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు తోడ్పడుతుంది. అంతేకాదు బయటకు పంపేస్తుంది. కాబట్టి ఊబకాయులు తమ ఆహారంలో దీన్ని చేర్చుకోవచ్చు.

◆ ఈ ఆకుల్లో విటమిన్-సి కూడా రక్తపోటును తగ్గిస్తుంది. పీచు రక్తస్థాయులను క్రమబద్ధీకరిస్తుంది. మధుమేహులు ఎక్కువగా తీసుకుంటే మంచిది. మలబద్ధకంతో బాధపడేవారు ఈ ఆకులను తరచూ తీసుకుంటే సమస్య తగ్గుతుంది.

◆. మునగలోని ఫైటోకెమికల్స్, పాలీఫినాల్స్ శరీరంలోని మలినాలను బయటకు పంపించి రక్తంలోని ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి.



## అథ్లెట్ నిర్మలా షోరాన్‌పై ఎనిమిదేళ్ల నిషేధం

**న్యూఢిల్లీ:** భారత అథ్లెట్ నిర్మలా షోరాన్‌కు షాక్ తగిలింది. గత ఏడాది డోప్ పరీక్షల్లో పట్టుబడినందుకు జాతీయ డ్రగ్‌నస నిరోధక సంస్థ ఆమెపై ఎనిమిదేళ్ల నిషేధం విధించింది. గత ఏడాది డోప్ పరీక్షలకు హాజరైన నిర్మల నిషేధిత డ్రగ్స్ తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఆమె రక్తనమూనాను పరీక్షించగా అనబాలిక్ ఆండ్రోజెనిక్ స్టిరాయిడ్స్‌తోపాటు టెస్టోస్టిరాన్ పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దాంతో నాడాకు చెందిన క్రమశిక్షణ కమిటీ అథ్లెట్‌పై కఠిన చర్యలకు ఉపక్రమించింది. అందువల్లనే ఎనిమిదేళ్ల నిషేధం విధించింది. 2023 ఆగస్టు ఏడవ తేదీనుంచి 2031వరకూ నిర్మలపై నిషేధం కొనసాగుతుందని నాడా తెలిపింది. 400 మీటర్లలో పోటీపడే నిర్మల సస్పెన్షన్‌కు గురికావడం మొదటిసారి కాదు. 2018లో కూడా ఆమె డోప్‌పరీక్షలో చిక్కింది. నిషేధం ముగిసాక ఆ ఏడాది భువనేశ్వర్‌లోనిర్వహించిన జాతీయ అంతర్‌రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంది. 2016లో హైదరాబాద్‌లోజరిగిన 56వ నేషనల్ ఇంటర్‌స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంది. 41.48 సెకన్ల టైమింగ్‌తోరేసును పూరినతచేసి 2016లో రియో ఒలింపిక్స్ బెర్త్‌ను సాధించింది.

# ఎస్ఎ టి20లో సన్‌రైజర్స్ టీమ్ ఛాంపియన్



## కావ్య మారన్‌కు అంతులేని ఆనందం

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్‌కేప్ ఛాంపియన్‌గా నిలతవడంపై ఆజట్టు ఓనర్ కావ్య మారన్ హర్షం వ్యక్తంచేసింది. వరుసగా రెండు టైటిళ్లు గెలవడం అసాధారణమని తమ ఆటగాళ్లపైన ప్రశంసలు కురిపించింది. ఏకపక్షంగాజరిగిన ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సన్‌రైజర్‌నసఈస్టర్న్ కేప్ 89 పరుగులతో దర్బన్ సూపర్‌జెయింట్స్‌ను చిత్తుచేసి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఈ మ్యాచ్‌కు హాజరైన కావ్యమారన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మ్యాచ్ ఆసాంతం తన జట్టుకు మద్దతు తెలుపుతూ గానయలరీలో సందడిచేసింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు బౌండరీలు బాదినపుడు బౌలర్లు వికెట్లు తీసినపుడు ఎగిరి గంతేసింది. చిరునవ్వులతో అభిమానుల మనసులు గెలుచుకుంది. ఇది మాకు రెండో టైటిల్ అని వరుసగా రెండుట్రోఫీలు గెలవడం చాలా ఆనందంగా ఉందని, బ్యాట్, బంతితో మా జట్టు మంచి ప్రదర్శన కనబరిచిందని తెలిపింది. సమిష్టిప్రదర్శనలతో ఈసీజన్ మొత్తం ఆధిపత్యం చెలాయించింది. అదే తీరుతో టైటిల్‌ను సాధించిందని, వరుసగా రెండు టైటిళ్లు అందుకోవడం అసాధారణమని, ఈ విజయం పట్ల కుర్రాళ్లుకూడా ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పింది. బలమైన జట్టుతోనే తలపడ్డామని, చ ఇవరకు విజయాన్ని అందుకుని ఛాంపియన్‌గా నిలవడం సంతోషంగా ఉందని కావ్య చెప్పింది. మ్యాచ్‌లోముందు బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ ఈస్టర్న్‌కేప్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 204 పరుగులు స్కోరుచేసింది. ట్రిస్టన్ స్టబ్స్ 30 బంతుల్లో నాలుగుఫోరులన మూడు సిక్స్‌లతో 56, టామ్ అబెల్ 34 బంతుల్లో ఎనిమిదిఫోర్లు, రెండు సిక్‌నసలతో 55, అర్ధసెంచరీలతో సత్తాచటారు. కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ 26 బంతుల్లో మూడు ఫోర్లు, రెండుసిక్స్‌లతో 42 పరుగులుచేస్తేజోర్డాన్ హెర్మెన్ 26 బంతుల్లో నాలుగుఫోర్లు సిక్స్‌తో 42పరుగులు చేసాడు. దర్బన్ సూపర్‌జెయింట్స్ బౌలర్లలో కేశవ్‌మహరాజ్ రెండు వికెట్లు, రీస్ టోప్లీ ఒక వికెట్‌తీసాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన దర్బన్ సూపర్‌జెయింట్స్ మార్కో జాన్సెన్ 5/30 పరుగులుచేసాడు. ఆ తర్వాత 115పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయం చవిచూసింది. జాన్సెన్‌తోపాటు డేనియల్ వోర్రల్, బార్ట్‌మన్ రెండేసి వికెట్లు తీయగా సిమన్ హార్మర్ ఒక వికెట్ తీసాడు.



## మ్యాక్స్‌వెల్ విధ్వంసం
### విండీస్‌తో సిరీస్ గెలిచిన ఆసీస్

**సిడ్నీ:** ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ చరిత్ర సృష్టించాడు. విధ్వంసకర శతకంతో టి20ల్లో అత్యధిక శతకాలు బాదిన బ్యాటర్‌గా టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ సరసన నిఇచాడు. వెస్టిండీస్‌తో రెండో టి20లో మ్యాక్స్‌వెల్ 50 బంతుల్లోనే తొమ్మిది ఫోర్లు ఏడు సిక్స్‌ల సాయంతో మెరుపుశతకం అందుకున్నాడు. మ్యాక్స్‌వెల్‌కు కెరీర్‌లో ఐదో అంతర్జాతీయ టి20 సెంచరీ. దాంతో అత్యధిక సెంచరీలతో టాప్‌లో ఉన్న రోహిత్‌శర్మ సరసన చేరాడు. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా మ్యాక్సీ చరిత్రకెక్కాడు. 143 ఇన్నింగ్స్‌లో రోహిత్‌శర్మ ఐదు సెంచరీలు నమోదుచేస్తే గ్లెన్‌మ్యాక్స్‌వెల్ 94 ఇన్నింగ్స్‌లోనే ఈ ఘనత అందుకున్నాడు. టీమిండియా స్టార్ బానయటర్ సూర్యకుమార్ యాదవ్ 47 ఇన్నింగ్స్‌లో నాలుగుసెంచరీలు బాది ఈ జాబితాలోమూడోస్థానంలోకొనసాగుతున్నాడు. ఈ మ్యాచ్‌లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ 109 మీటర్ల భారీ సిక్సర్ బాదాడు. ఈ విడియో నెట్టింట వైరల్ అయింది. మ్యాక్స్‌వెల్ 55 బంతుల్లో 12 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లతో 120 నాటౌట్‌గా నిలిచాడు. ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లతకు 241 పరుగుల భారీ స్కోరుచేసింది. టిమ్ డేవిడ్ 14 బంతుల్లో రెండుఫోర్లు, రెండబు సిక్స్‌లతో 31 పరుగులచేసి నాటౌట్‌గానే కొనసాగాడు. మిచెల్‌మార్ష్ 12 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 29 మెరుపులు మెరిపించాడు. విండీస్ బౌలర్లలో జాసన్ హోల్డర్ 42 పరుగులిచ్చి రెండు వికెట్లు తీస్తే అల్జారీ జోసెఫ్, రొమారియో షెపర్డ్‌లు తలో వికెట్‌తీసారు. లక్ష్యఛేదనకుద ఇగిన వెస్టిండీస్ 110 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోపడింది. కెప్టెన్ రోవ్‌మన్ పోవెల్ 31 బంతుల్లో ఐదు ఫోర్లు మూడు సిక్స్‌లతో 53 పరుగులుచేసి ఒంటరిపోరాటంచేసాడు. రెండో మ్యాచ్‌లోకూడా విండీస్ లక్ష్యనికి దగ్గరగా వచ్చినా కీలక సమయంలో వికెట్లు నష్టపోయి సిరీస్‌ను కోల్పోయింది. రెండో టి20లో ఆసీస్ నిర్దేశించిన 242 పరుగుల ఛేదనలో విండీస్ 20ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 207 పరుగులుచేసింది. ఫలితంగా ఆసీస్ 34 పరుగుల తేడాతో విజయం సాధించింది.

## రంజీట్రోఫీని రద్దు చేయాలి
### -బెంగాల్ మంత్రి మనోజ్‌తివారి

**కోల్‌కతా:** దేశీ క్రికెట్‌లో అత్యంత పురాతనమైన ప్రాముఖ్యత కలిగిన రంజీట్రోఫీని రద్దుచేయాలని బెంగాల్‌క్రీడాశాఖ మంత్రి మనోజ్‌తివారి డిమాండ్‌చేస్తున్నారు. ప్రస్తుతం బెంగాల్‌రంజీజట్టు కెప్టెన్‌గా ఉన్న తివారి కేరళతో రంజీమ్యాచ్ ఆడుతున్న క్రమంలోనే ఎక్స్‌వేదికగా ఆసక్తికర కామెంట్స్‌చేసాడు. వచ్చే సీజన్‌నుంచి రంజీ సీజన్‌ను తొలగించాలని ఈటోర్నీలో అనేక తప్పులు జరుగుతున్నాయని అన్నాడు. ఘనచరిత్రకలిగిన రంజీట్రోఫీలో లోపాలున్నాయని, ఈటోర్నీ ప్రాముఖ్యతను క్రమంగా కోల్పోతున్నదని ఆవేదన వ్యక్తంచేసాడు. వచ్చే కేలండర్ ఇయర్‌నుంచి రంజీట్రోఫీని రద్దుచేయాలి. రంజీట్రోఫీ నిర్వహణ తీరునుచూస్తే అసహనం పెరుగుతోందని అన్నాడు. ఇదే విషయమై తివారి తన ఫేస్‌బుక్‌లైవ్‌లోకూడా ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. బెంగాల్ కేరళతో మానయచ్‌ను ఔట్‌డోర్‌లో ఆడుతోంది. ఈ స్టేడియంలో రెండుజట్ల డ్రెస్సింగ్‌రూమ్‌లు పక్కపక్కనే ఉన్నాయి. దీనితో రెండు జట్లు తమ వ్యూహాలుచర్చించుకోడానికికూడా వీలులేదు. ప్రత్యర్థి టీమ్ ఏం మాట్లాడుతున్నారో ఆవలివైపు ఉన్న డ్రెస్సింగ్‌రూమ్‌లో వినిపడుతోంది. అసలిక్కడ గోప్యత అనేదే లేదన్నాడు. రంజీలు ఆడుతున్న తివారి దేశవాళీతోపాటు అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించినా వారంరోజుల్లోపే యూటర్న్ తీసుకున్నాడు. తివారికి ఇదే ఆఖరి రంజీసీజన్.

## ప్రేయసిని పెళ్లాడిన కివీస్ ఫెర్గుసన్

**ఆక్లాండ్:** న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ లాకీ ఫెర్గుసన్ పెళ్లి చేసున్నాడు. తన గర్ల్‌ఫ్రెండ్ ఎమ్మా కొమోకితో మూడుముళ్ల బంధంలోకి ప్రవేవించాడు. కుటుంబసభునయలు అత్యంత సన్నిహితుల సమక్షంలో ఫెర్గుసన్ కొమోకిల వివాహం ఈనెల రెండోతేదీనే జరిగింది. తన వివాహ ఫోటోలను ఈ కివీస్‌క్రికెటర్ తాజాగా సోషల్‌మీడియాలో పోస్ట్ చేసాడు. మిసెస్ ఫెర్గుసన్‌ను పరిచయం చేస్తున్నా అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. దాంతో న్యూజిలాండ్‌క్రికెటర్లతోపాటు పలువురు మాజీ ఆటగాళ్లు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు హోరెత్తించారు. సైకోథెరపిస్ట్ అయిన కొమోకి ఫెర్గుసన్‌లు కొంతకాలంనుంచి డేటింగ్‌చేస్తున్నాడు. ఈ ఇద్దరూ ఎట్టకేలకు కొత్త ఏడాదిలో పెళ్లిచేసుకున్నారు. ఇప్పటివరకూ ఫెర్గుసన్ కివీస్ తరపున ఒకే ఒక టెస్టు 65 వన్డేలు, 36 టి20లు ఆడాడు.

## మెస్సీ ఆడకపోవడంతో చైనాలో అర్జెంటీనా మ్యాచ్ రద్దు!



బ్యూనస్ ఏరీస్: ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ నేతృత్వంలోని అర్జెంటీనాకు భారీ షాక్ తగిలింది. హాంకాంగ్‌తో ఎగ్జిబిషన్ మానయచ్‌లో మెస్సీ ఆడకపోవడంతో ఇపుడు ఆజట్టు పెద్దమూల్యమే చెల్లించుకుంది. మెస్సీ గైర్హాజరీని సీరియస్‌గా తీసుకున్న చైనా మార్చిలో జరగాల్సిన అర్జంటీనా పర్యటనను రద్దుచేసింది. ఆదివారం బీజింగ్‌లోని ఫుట్‌బాల్ అసోసియేషన్ ఒక ప్రకటన కూడా విడుదలచేసింది. మార్చిలో ఐవరీ కోస్ట్‌తో జరగాల్సిన అర్జెంటీనా ఫ్రెండ్లీ మ్యాచ్‌లనుమేంనిర్వహించడంలేదని, ఆమ్యాచ్‌లకోసం మేం ప్లాన్‌చేయలేదని మెస్సీ ఆడాల్సిన మ్యాచ్ నిర్వహణకు మేం సిద్ధంగా లేమని బీజింగ్‌ఫుట్‌బాల్ అసోసియేషన్ తెలిపింది. చైనా క్రీడాశాఖ అధికారులు అర్జెంటీనా, నైజీరియా ఫ్రెండ్లీ మ్యాచ్‌ను రద్దుచేసిన మరుసటిరోజే బీజింగ్ ఫుట్‌బాల్ ఈనిర్ణయం తీసుకుంది. షెడ్యూలులో మార్చి 18నుంచి 26 మధ్య అర్జెంటీనా జట్టు చైనాలోఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. హాంకాంగ్‌తో జరిగిన ఎగ్జిబిషన్ మానయచ్‌లో ఇంటర్ మియామి కెప్టెన్ మెస్సీ బరిలోకి రాలేదు. ఆతడినిచూసేందుకు వచ్చిన అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. మెస్సీ ఆడకపోవడంతో టికెట్ డబ్బులు వాపస్ ఇవ్వాలని డిమాండ్‌చేసారు. దాంతోమెస్సీ నొప్పికారణంగా రాలేదని మేనేజ్‌మెంట్ వివరణ ఇచ్చినా ఫ్యాన్స్‌మాత్రం సంతృప్తిచెందలేదు. మెస్సీ వెస్సెల్ కోబె క్లబ్‌తో ఆడినాకూడా బీజింగ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అర్జంటీనా పర్యటనను రద్దుచేసేందుకు మొగ్గుచూపింది.

# కెవైసి ఛీటింగ్ కట్టడికి ఆర్‌బిఐ కొత్త గైడ్‌లైన్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఇటీవలి కాలంలో పెరిగిపోతున్న బ్యాంకింగ్‌మోసాలపై ఆర్‌బిఐ స్పందించింది. కెవైసి అప్‌డేట్ చేయాలనే పేరుతో జరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బ్యాంకు ఖాతాదారులను అప్రమత్తం చేసేందుకు పలు సూచనలు చేసింది. సైబర్ నేరస్థుల బారినపడకుండా ఉండేందుకు ఏం చేయాలి,



ఏం చేయకూడదంటూ గైడ్‌లైన్స్ విడుదల చేసింది. బ్యాంకు ఖాతాదారుడు తన వ్యక్తిగత వివరాలు, గుర్తింపును బ్యాంకుతో పంచుకోవడమే 'నో యువర్ కస్టమర్ (కెవైసి)'. ఖాతా తెరిచినప్పుడు వ్యక్తిగత గుర్తింపు కార్డు, చిరునామా తదితర వివరాలు బ్యాంకుకు సమర్పించాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు మారే రూల్స్ కారణంగా మరోసారి ఈ వివరాలు సమర్పించాలంటూ బ్యాంకులు కోరే అవకాశం ఉంటుంది. కెవైసి వివరాలు సమర్పించడంలో ఆలస్యం చేస్తే ఖాతాను తాత్కాలికంగా సీజ్ చేయొచ్చు. ఈ నిబంధనను అడ్డుపెట్టుకుని సైబర్ నేరస్థులు రెచ్చిపోతున్నారు. వివిధ మార్గాలలో ఖాతాదారుల వివరాలు తెలుసుకుని వల విసురుతున్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి కెవైసి వివరాలు సమర్పించకపోవడంతో మీ ఖాతాను సీజ్ చేస్తున్నామని బెదిరిస్తారు. వెంటనే కెవైసి అప్‌డేట్ చేసుకోకుంటే ఖాతా నిలిచిపోతుందంటూ అత్యవసర పరిస్థితిని సృష్టిస్తారు. మీరు ఆలోచించుకునేందుకు సమయం ఇవ్వకుండా కన్ఫ్యూజ్ చేసి వ్యక్తిగత వివరాలు లాగేస్తారు. లేదా ఫలానా యాప్ డౌన్ లోడ్ చేసుకుని కెవైసి అప్ డేట్ చేయాలని తొందరపెడతారు. యాప్ డౌన్ లోడ్ చేశారంటే మీ ఖాతాలోని సొమ్మంతా మాయం అవుతుంది. ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ ద్వారా కూడా ఈ సందేశాలు పంపించి బోల్తా కొట్టిస్తున్నారు. కెవైసి అప్ డేట్ గురించి ఎటువంటి ఫోన్ కాల్ వచ్చినా వెంటనే రియాక్ట్ కాకుండా నేరుగా మీ బ్యాంకును సంప్రదించాలని ఆర్‌బిఐ సూచిస్తోంది. ఫోన్‌లోనే కెవైసి పూర్తి చేద్దామని అనుకోకుండా బ్యాంకు వరకూ వెళ్లి నిజమో కాదో తెలుసుకోవాలి. అవసరమైన గుర్తింపు పత్రాలతో బ్యాంకులోనే కెవైసి అప్ డేట్ చేసుకోవడం ఉత్తమమని చెబుతోంది. ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆర్‌బిఐ పేర్కొంది. ఎల్లప్పుడూ మీ బ్యాంకు అధికారిక వెబ్‌సైట్, యాప్‌లలోనే లాగిన్ కావాలని సూచించింది. కస్టమర్ కేర్ ప్రతినిధులతోమాట్లాడేందుకు గూగుల్‌లో కనిపించిన నంబర్లకు కాకుండా బ్యాంకు అధికారిక వెబ్‌సైట్‌లోని నంబర్లను కాంటాక్ట్ కావాలని చెప్పింది. ధ్రువీకరించని మొబైల్ యాప్, అనధికారిక వెబ్ సైట్‌లకు దూరంగా ఉండాలని ఆర్‌బిఐ పేర్కొంది. ఇలాంటి వాటితో మీ వ్యక్తిగత, ఆర్థిక వివరాలు చోరీ అయ్యే అవకాశం ఉందని తెలిపింది.

## పేటిఎం ఇ-కామర్స్ సేవలన్నీ ఇక కొత్త పేరుతోనే..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఆర్‌బిఐ పరిమితుల కారణంగా పేటిఎం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుపోయింది. వివిధ వ్యాపార సంస్థలు పేటిఎం పేమెంట్స్ బ్యాంకు అకౌంట్స్ వినియోగాన్ని హోల్డ్ చేశాయి. అయితే ఇదంతా జరిగే ముందు కంపెనీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పేటిఎం ఇ-కామర్స్ దాని పేరును పై ప్లాట్‌ఫామ్‌లుగా మార్చుకుంది. ఆన్‌లైన్ రిటైల్ వ్యాపారంలో వాటాను పొందుతున్న ఒఎన్‌డిసిలో విక్రేత ప్లాట్‌ఫారమ్ అయిన బిట్సిలాను కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో 3 నెలల క్రితమే కంపెనీ పేరు మార్పుకోసం దరఖాస్తు చేసింది. దీంతో కంపెనీల రిజిస్ట్రార్ నుంచి అనుమతి కూడాలభించింది. 'కంపెనీ పేరు పేటిఎం ఇ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి పై ప్లాట్‌ఫార్మ్స్ ప్రైవేట్‌లిమిటెడ్‌గా మార్చబడింది. కంపెనీ నిజానికి పేటిఎం ఇ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో విలీనం చేయబడింది' అని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. పేటిఎం ఇ-కామర్స్‌లో ఎలివేషన్ కేపిటల్ అతిపెద్ద వాటాదారు. కాగా దీనికి పేటిఎం వ్యవస్థాపకులు విజయ్ శేఖర్ శర్మ, సాఫ్ట్‌బ్యాంకు, ఈబే మద్దతు కూడా ఉంది. 2020లో ప్రారంభించబడిన ఇన్నోబిట్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ని కంపెనీ ఇప్పుడు కొనుగోలు చేసింది. హైపర్‌లోకల్ కామర్స్ సామర్థ్యంతో ఒఎన్‌డిసి విక్రేత ప్లాట్‌ఫారమ్‌గా అది పనిచేస్తుంది. ఒఎన్‌డిసిలో మొదటి 3 విక్రయదారుల ప్లాట్‌ఫారమ్‌లలో బిట్సిలా ఒకటి. ఇది ఒఎన్‌డిసిలో మెక్‌డొనాల్డ్స్, బిగ్‌బాస్కెట్ వంటి మార్క్యూ బ్రాండ్‌లకు మద్దతు ఇస్తుంది. 30 కంటే ఎక్కువ నగరాల్లోని 10 వేల స్టోర్‌లలో 600 మిలియన్లకుపైగా ఉత్పత్తులను నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. కిరాణా, ఆహారం, పానీయాలు, ఫ్యాషన్, అందం, వ్యక్తిగత సరంక్షణ, గృహాలంకరణతో సహా వివిధ రంగాల సేవలను ప్లాట్‌ఫారమ్ అందిస్తుంది.



## వాణిజ్యం


## పేటిఎంకు ఇపిఎఫ్ఓ ఝలక్..ఆర్‌బిఐ ఆంక్షల అమలు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కరోనా విజృంభణ వేళ డిజిటల్ పేమెంట్స్ పేరిట పేటిఎం సునామీలా దూసుకొచ్చింది. తక్కువ సమయంలోనే అత్యంత ప్రజాదరణ పొందింది. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షల వల్ల అంతే వేగంగా దాని ప్రతిష్ఠ మసకబారుతోంది. పేటిఎంపేమెంట్స్ బ్యాంకు ద్వారా లావాదేవీలను వివిధ సంస్థల అంగీకరించని పరిస్థితి ఏర్పడింది. పేటిఎం పేమెంట్ బ్యాంకు లిమిటెడ్ ఖాతాలు ఉపయోగించి చేసే డిపాజిట్లు, క్రెడిట్ లావాదేవీలను ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 23 నుంచి ఆ బ్యాంకు ఖాతాలతో అనుసంధానించబడిన క్లెయిమ్‌లు ఆమోదించడాన్ని ఆపివేయాలని అన్ని ఫీల్డ్ ఆఫీస్‌లకు ఆదేశాలు జారీచేసింది. ఆర్‌బిఐ నిబంధనల మేరకు ఆంక్షలను అమలు చేయడానికి ఇపిఎఫ్ఓ సిద్ధమైంది. ఈ మేరకు ఓ సర్క్యులర్ జారీ చేసి తన అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. సదరు మార్పు గురించి ఉద్యోగులకు అవగాహన పెంచడానికి ప్రచారం ప్రారంభించాలని సూచించింది. ఫిబ్రవరి 29 తర్వాత పేటిఎం పేమెంట్స్ బ్యాంకు కస్టమర్ ఖాతాలలో డిపాజిట్స్, క్రెడిట్ లావాదేవీలపై ఆర్‌బిఐ పరిమితులు విధించింది. ఈ నేపథ్యంలో పిపిబిఎల్ ద్వారా జరిగే లావాదేవీలను తన నెట్‌వర్క్‌కు దూరంగా ఉంచాలని చూస్తోంది. తన నిర్ణయానికి ఉద్యోగులు సహకరించాలని కోరింది.



## ఇన్సూరెన్స్ కంపెనీలకు సిబిడిటి షాక్..
### 25వేల కోట్ల ట్యాక్స్ డిమాండ్‌కు నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** నిబంధనలు కఠినతరం చేయడం సహా ట్యాక్స్ రిటర్నులను ఆదాయపు పన్ను శాఖ క్షుణ్ణంగా ఆడిట్ చేస్తోంది. ఏ చిన్న పొరపాటు చేసినా ఇట్టే పసిగట్టి నోటీసులు పంపిస్తోంది. ఇప్పటికే జిఎస్‌టి ఎగవేతకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీలకు డిజిజిఐ నుంచి నోటీసులు అందాయి. కాగా ఇప్పుడు ఐటి విభాగం వంతు వచ్చింది. ఏప్రిల్ 1, 2023కి ముందు ఏజెంట్లకు అధిక కమీషన్లు చెల్లించి, మినహాయింపులను క్లెయిమ్ చేసిన వివిధ బీమా కంపెనీలకు ఆదాయపు పన్ను విభాగం దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ఈ వ్యవహారానికి సంబంధించి మార్చి చివరి నాటికి మొత్తం 25వేల కోట్ల విలువైన ట్యాక్స్ డిమాండ్ నోటీసులను పంపే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. 'నిర్దిష్ట సంవత్సరాల్లో బీమా కంపెనీలు చెల్లించిన పన్నును సిబిడిటి తిరిగి మదింపు చేస్తోంది. అవకతవకలు కలిగి ఉన్నట్లు గుర్తించిన సంస్థలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులను పంపే ప్రక్రియలో ఉంది. మార్చి చివరి నాటికి అందచేయబడతాయి' అని ఆ అధికారి ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్దేశించిన పరిమితికి మించి ఏజెంట్లు, మధ్యవర్తులకు చెల్లించిన అదనపు కమీషన్‌పై ప్రస్తుతం వివాదం నెలకొంది. వీటికి తోడు కొన్ని ఇతర ఖర్చుల రూపంలో బీమా కంపెనీలు చెల్లించే అదనపు కమీషన్‌పైనా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (డిబిడిటి) విచారణ జరుపుతోంది. ఏప్రిల్ 1, 2023 నుంచి బీమా రంగంలో పారదర్శకతను నిర్ధారించడానికి ఏజెంట్లకు చెల్లించే కమీషన్‌లపై ఐఆర్‌డిఎఐ పరిమితులను ఎత్తివేసింది. అయితే ఇప్పుడు ఐటి విభాగం విచారణ జరిపేది అంతకుముందు యేడాదిల్లో చెల్లించిన వాటి గురించి కావడం విశేషం. ఇదే తరహా వివాదంలో జిఎస్‌టి ఎగవేతకు పాల్పడ్డారంటూ బజాజ్ అలయన్జ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్‌తో సహా 15 బీమా కంపెనీలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ 2,350 కోట్ల మేర నోటీసులు పంపింది.



## అంబానీ చేతికి మరో కంపెనీ

**ముంబై, ఫిబ్రవరి 11:** దాదాపు యేడాది కాలం నుంచి రిలయన్స్ గ్రూప్ చాలా వేగంగా తన వ్యాపార విస్తరణను అన్ని విభాగాల్లో ముందుకు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో అనేక పేరున్న కంపెనీలను విలీనం చేసుకుంటూ వేగంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో మరో డీల్ జరగడం విశేషం. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్ కంపెనీ తాజాగా మరో భారీ డీల్ ఫైనల్ చేసింది. వాస్తవానికి కంపెనీ 82 యేళ్ల రావల్‌గావ్ షుగర్ ఫామ్‌కు చెందిన కాఫీ బ్రేక్ అండ్ పాన్ పసంద్ వంటి మిఠాయి బ్రాండ్‌లను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. రావల్‌గావ్ షుగర్ ఫామ్స్ మాంగో మూడ్, కాఫీ బ్రేక్, టుట్టి ఫ్రూటీ, పాన్ పసంద్, చోకో క్రీమ్, సుప్రీమ్ వంటి బ్రాంచ్‌లను కలిగి ఉంది. అంబానీ తాజా డీల్ ద్వారా వీటికి సంబంధించిన ట్రేడ్‌మార్క్‌లు, తయారీ రెసిపీ, ఇతర హక్కులను డీల్ కింద రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సిపిఎల్) దక్కించుకుంది. ఆర్‌సిపిఎల్ అనేది రిలయన్స్ గ్రూప్ రిటైల్ యూనిట్ అయిన రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ. తాజా డీల్ విలువ దాదాపు రూ.27 కోట్లకు జరిగింది. దీంతో కంపెనీకి చెందిన బ్రాండ్‌ల ట్రేడ్‌మార్క్‌లు, మేధో సంపత్తి హక్కులను అంబానీ సంస్థకు బదిలీ చేసేందుకు డైరెక్టర్ల బోర్డు ఆమోదించిందని స్టాక్ మార్కెట్‌కు ఇచ్చిన సమాచారంలో రావల్‌గావ్ షుగర్ ఫామ్ తెలిపింది. అయితే రావల్‌గావ్ షుగర్ ప్రతిపాదిత ఒప్పందం తర్వాత కూడా ఆస్తి, భూమి, ప్లాంట్, భవనం, పరికరాలు, యంత్రాలు వంటి ఇతర ఆస్తులన్నీ తమ వద్దే ఉంటాయని తెలిపింది. ఇటీవలి సంవత్సరాల్లో మార్కెట్లో పెరిగిన పోటీ కారణంగా తమ మిఠాయి వ్యాపారాన్ని కొనసాగించడం కష్టతరంగా మారడంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడైంది. అలాగే మార్కెట్లో చాలా వాటాను కంపెనీ కోల్పోయిన విషయం విదితమే. స్టాక్ మార్కెట్లో లిస్టెడ్ కంపెనీ అయిన రావల్‌గావ్ షుగర్ షేర్లు రూ.785 స్థాయి వద్ద కొనసాగుతున్నాయి. అంబానీకి చెందిన రిలయన్స్ ఈ కంపెనీని కొనుగోలు చేస్తున్నట్లు తెలియడంతో షేర్లలో ఒక్కసారిగా బూమ్ కనిపించింది. నవంబర్ నెలలో ఈ షేరు ధర రూ.1,157.25కి పెరిగింది. ఇది స్టాక్‌లో యేడాది గరిష్ట ధరగా నిలిచింది. అలాగే మారినచ 2023లో కంపెనీ షేరు ధర యేడాది కనిష్టమైన రూ.596.20కి చేరుకుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.